ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 313, పేజీలు : 12 వెల : 6.50

## పాక్‌సైనిక స్థావరంపై ఆత్మాహుతి దాడి: 23 మంది మృతి
9లో

## సిఇసి, ఇసిల హోదాలు యధాతథం

# ఫైబర్‌నెట్ కేసు చంద్రబాబు బెయిల్ పిటిషన్ విచారణ జనవరి 17కు వాయిదా



**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఫైబర్‌నెట్ కేసులో నిందితునిగా ఉన్న ఏపీ విపక్షనేత ముందస్తు బెయిల్ పిటిషన్‌ను భారత అత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు) ధర్మాసనం మంగళవారం విచారించింది. అనంతర తదుపరి విచారణను జనవరి17కు వాయిదా వేసింది. ఈ కేసుకు సంబంధించి చంద్రబాబు ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని మరో పర్యాయం ఆదేశించింది. సుప్రీం కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా చంద్రబాబు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఐడీ తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్ళారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా ప్రెస్‌మీట్‌లు పెట్టి సీఐడీ అధికారులు చంద్రబాబుపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన తరపు న్యాయవాదులు ధర్మాసనానికి తెలిపారు. ఈ విషయంలో చంద్రబాబు,సిఐడీ సమన్వ యంతో వ్యవహరించాలన్నారు. సీఐడీకుడా పరిధులు నిర్దేశించుకోవాలన్నారు. చంద్రబాబు గతంలో ఇచ్చిన కోర్టు ఉత్తర్వులు పాటించాలని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఇరు పక్షాలు ఈకేసులో పూర్తి సమన్వయంతో ఉండటం మంచిదన్నారు. ≫2

## ఐఆర్‌ఆర్ కేసుపై నేడు విచారణ
2లో

# రాష్ట్రంలో మరో 5 వైద్య కళాశాలలు

### వైద్యవిద్య అభివృద్ధికి రూ.8,480 కోట్లు
### అందుబాటులోకి 2,550 ఎంబిబిఎస్ సీట్లు
### అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల ఆధునీకరణ: సిఎం జగన్



**విజయవాడ డిసెంబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైద్యవిద్యారంగ అభివృద్ధికి రూ. 8,480 కోట్లు వ్యయం చేస్తోందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. జిల్లాకు ఒక కొత్త వైద్యకళాశాల చొప్పున ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. వైద్య విద్యకు సంబందించి ఆయన ఉన్నత స్థాయి అధికార యంత్రాంగానికి పలు ప్రాధాన్య తంశాలపై వివరణాత్మక ఆదేశాలు ఇచ్చారు. నూతనంగా ఏర్పాటయ్యే కళాశాలల ద్వారా రాష్ట్రంలో వైద్యవిద్యలో 2,550 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వస్తాయి. నిర్దేశించుకున్న మొత్తం 17 వైద్యకళాశాలల్లో ఇప్పటికి అయిదు కళాశాలల నిర్మాణం పూర్తి చేసుకుని, ఈ విద్యా సంవత్సరం అంటే 2023-24 నుంచి అయిదు మెడికల్ కాలేజీల్లో బోధన ఆరంభమైంది. రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో 2024-25 విద్యాసంవత్సరం నుంచి మరో 850 వైద్యసీట్లను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో చర్యలు తీసుకోవాలి. నూతన వైద్యకళాశాల ద్వారా ఇప్పటికి 750 ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుబాటులోకి తీసుకుని రావడం మనకు కీలక లక్ష్యం. మన విద్యార్థులకు వైద్యవిద్యావకాశాలు పెంచేలా ఏకంగా 17 కళాశాలలను అందుబాటులోకి తీసుకుని రావడం సాహసమే అవుతుంది. అయినా ఈ విషయంలో మన అడుగులు ముందుకు పడతాయని సీఎం జగన్ అధికారులకు ఇచ్చిన ఆదేశాల్లో వివరించారు. ఈ విద్యాసంవత్సరం అయిదు చోట్ల వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రులను బోధనాస్పత్రులుగా మార్చడంతో పాటుగా పాడేరు. పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లె వైద్య కళాశాలలు అందుబాటులోకి వస్తాయి. ప్రతి వైద్యకళాశాలకు 222, బోధనాస్పత్రికి 484 చొప్పున 3530పోస్టులను మంజూరు చేసారు. ఈ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి కావొచ్చింది. వసతుల కల్పనను జరుగుతోంది. నూతనంగా రానున్న వైద్య కళాశాల ఒక్కింటిలో 150 చొప్పున 750 సీట్ల కోసం నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ)కు దరఖాస్తు చేసినట్లు సీఎం జగన్ తెలిపారు. మనం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించే ఐదు కొత్త కళాశాలలకు సంబంధించి అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నాం. ఇప్పటికే ఐదు చోట్ల అసిస్టెంట్, అసోషియేట్ ప్రొపెసర్, ప్రొపెసర్లు, ఇతర పోస్టులభర్తీ ప్రక్రియ చేపట్టామన్నారు. కళాశాలలు, బోధనాస్పత్రుల్లో ఎన్ఎంసీ నిబంధనల కనుగుణంగా ఏపీఎంఎస్ఐడీసీ వనరులు సమకురుస్తోతంది. ఇదే సమయంలో అనంతపురం వైద్యకళాశాలలో 50, నెల్లూరు, శ్రీకాకుళం వైద్య కళాశాలల్లో ఒక్కో చోట 25 చొప్పున ఎంబీబీఎస్ సీట్ల పెంపునకు దరఖాస్తుచేసినట్లు వివరించారు. ప్రస్తుతం అనంతపురంలో ≫2

# ప్రతి రైతును ఆదుకుంటాం

### ధాన్యం కొనుగోళ్లు సరళతరం
### బాధిత రైతులకు సంక్రాంతిలోగా పరిహారం
### సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇటీవల మిచౌంగ్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకుంటామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వారికి సకాలంలో పంటనష్ట పరిహారాన్ని అందిస్తామన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి ఇస్తామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో దెబ్బతిన్న పంటల ఎన్యూమరేషన్ జరుగుతుందన్నారు. ఈ నెల 18వరకు ఈ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ నెల19 నుంచి 22 వరకు సామాజిక తనిఖీ కోసం రైతు భరోసా కేంద్రాల్లో జాబితాలు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ నెల 23నుంచి 25 వరకు రైతులు జాబితాలను నరిశీలించి సవరణలను, అభ్యంతరాలను అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ నెల 26వ తేదీన అవి పరిశీలించి జిల్లా కలెక్టర్లు తుది జాబితా ప్రకటిస్తారని సీఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలు, రంగుమారిన ధాన్యం కొనుగోలుపై సీఎం జగన్ సమీక్షను నిర్వహించారు. మంత్రి జోగి రమేష్, కృష్ణా జిల్లా ఎంఎల్‌ఎలు కొడాలి వెంకటేశ్వరరర రావు(నాని), పేర్ని వెంకట్రామయ్య(నాని), వల్లభనేని వంశీ, సింహాద్రి రమేష్, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ సి, హరికిరణ్, పౌరసరఫరాలశాఖ ఎండీ వీరపాండియ్యన్, కమిషనర్ అరుణ్‌కుమార్, సంబంధిత శాఖల ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వారంతా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో తుఫాను వలన కలిగిన పంట నష్టం గురించి మాగాణి, మిర్చి, పత్తి వంటి వాణి జ్యపంటలకు కలిగిన నష్టాన్ని వివరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఈ విషయంలో రైతులెవ్వరు ఆందోళన పడాల్సిన పనిలేదన్నారు. ప్రభుత్వం వారిని అన్ని విధాలుగా ఆదుకుంటుందన్న భరోసాను ప్రజాప్రతినిధులు నేరుగా వారి వద్దకు వెళ్లి కల్పించాలన్నారు. ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ విషయాన్ని రైతులకు చెప్పండన్నారు. ధాన్యం కొనుగోటలు విషయంలో పూర్తి లిబరల్‌గా ఉండాలన్నారు. కొన్ని నిబంధనలను సడలించి రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపే బాధ్యతను ≫2



మంగళవారం కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల ఎంఎల్‌ఏలతో పంటనష్టంపై సమీక్షిస్తున్న సిఎం జగన్



## గుంటూరు మున్సిపల్ కమిషనర్ కీర్తికి జైలు
### కోర్టు ధిక్కార కేసు

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు మున్సిపల్ కమీషనర్ కీర్తికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జైలు శిక్ష విధించింది. కార్పోరేషన్ పరిధిలోని యడవల్లి వారి సత్రాన్ని అక్రమంగా ఆక్రమించుకొని ఎటువంటి లీజ్ చెల్లించకుండా స్కూల్‌ను నడుపుతున్నారంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు పిటిషనర్‌లకు రూ. 25లక్షలు చెల్లించాలని మున్సిపల్ కమిషనరేట్‌ను ఆదేశించింది. ఈ ఆదేశాలను అమలు చేయడంలో గుంటూరు నగరపాలక సంస్థ తగిన రీతిలో స్పందించలేదని పిటిషనర్ ≫2

# రాష్ట్ర ప్రజలు మార్పునకు సిద్ధంగా ఉన్నారు..
### శ్రీపెరంబదూర్‌లో చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మంగళవారం రాత్రి శ్రీపెరంబదూర్ లోనిశ్రీరామానుజార్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేకపూజలు చేశారు. సమానత్వంకోసం పాటు పడిన శ్రీరామానుజులవరి జన్మస్థలానికి రావటం తన అదృష్టం అని అన్నారు. అందరికీ మంచి జరగాలని తాను ప్రార్థించినట్టు తెలిపారు. తమిళనాడులో తనకు లభించిన ఘన స్వాగతంపై చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. తాను కష్టంలో ఉన్న సమయంలో ప్రజలు ఇచ్చిన మద్దతు మర్చిపోలేను అనిపేర్కొనానరు. ధర్మాన్ని రక్షించుకునేందుకు తెలుగుజాతి కోసం ముందుండి పనిచేస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. ఎపి ప్రజలు మార్పు తేవాలనే విషయంలో స్పష్టతతో ఉన్నారని, 5యేళ్ల ≫2



మంగళవారం రాత్రి శ్రీపెరంబదూర్ శ్రీరామానుజార్ ఆలయాన్ని సందర్శించిన చంద్రబాబుకు జ్ఞాపిక అందజేసిన చిత్రం



మంగళవారం అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర కరవు బృందం

# పంటనష్టం ఎంతెంతెంత?
### అనంతపురంలో కేంద్ర కరవు బృందం పర్యటన
### మూడు బృందాలుగా విడిపోయి క్షేత్రస్థాయిలో రైతులతో ముఖాముఖి
### పంకజ్ యాదవ్ నేతృత్వంలో పరిశీలన

**అనంతపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో :** కేంద్ర కరువు బృందం మంగళవారం ఉమ్మడి అనంతపురంజిల్లాలో పర్యటించింది. పంకజ్ యాదవ్ నేతృత్వంలో కేం ద్ర కరువు బృందం మంగళవారం ఉదయం అనంతపురంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమైంది. పలు రైతు సంఘాలు, రాజకీయ పార్టీల నేతలతో సూచనలు సలహాలు స్వీకరించింది. కేంద్ర కరువు బృంద కరువు పరిస్థితులపై జిల్లా కలెక్టర్ గౌతమి ఆధ్వర్యంలో అధికారులు బృందంతో వివరాలు తెలుసుకుంది. మధ్యాహ్నం తర్వాత ఒక బృందం గుత్తి, పామిడి మండలాల్లో పంట పొలాలు చూడడంతోపాటు రైతులతో మాట్లాడింది. మరో కేంద్ర బృందం అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గంలో పర్యటించింది. రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మఘట్ట 75 వీరాపురం గ్రామాల పొలాల్లో మంగళవారం సాయంత్రం కరువు పరిస్థితులను పరిశీలించేందుకు కేంద్ర బృందంసభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటిం ≫2

# 3 నెలలు ఆగండి..టిడిపి వస్తుంది

### మీకు అండగా ఉంటాం: యువగళం పాదయాత్రలో మహిళలతో లోకేష్ ముఖాముఖి



మంగళవారం చినదొడ్డిగల్లులో జరిగిన సభలో మహిళలతో ముఖాముఖి మాట్లాడుతున్న లోకేష్

**నక్కపల్లి,డిసెంబర్12,ప్రభాతవార్త:** మూడు నెలలు ఓపిక పడితే మహిళల కన్నీరు తుడిచే ప్రభుత్వం, ఆదుకునే ప్రభుత్వం, మనందరి ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని, అప్పటి వరకు ఓపిక పట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ మహిళలకు పిలుపునిచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మధ్యాహ్నం చినదొడ్డిగల్లు వద్ద టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా సమావేశంలో మాట్లాడుతూ, మహిళలను గౌరవ వించే ఏకైక ప్రభుత్వం చంద్రబాబు పని చేసినప్పుడని, వారికోసం ఎన్నో సంక్షేమ కార్యక్ర మాలను ప్రవేశపెట్టారని, వంట చేసుకునే టప్పుడు ఇబ్బంది పడుతున్నారనే ఉద్దేశ్యంతో గ్యాస్ కనెక్షన్‌లు ఆనాడు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కిందని, ప్రస్తుత ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తుందని, సంపూర్ణ మద్యపాన నిషేదం అన్నారు. 45 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ అన్నారు. ఏదీ సాధ్యం కాలేదని, సైకో జగన్ చెప్పింది చేయడని, మద్యం షాపులు అడుగడుగుకి ఏర్పాటుచేశారని, ఆ కల్తీమద్యం తాగి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని విమర్శించారు. ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి అమ్మఒడి వర్తిస్తుందని చెప్పి అమలులోకి వచ్చేసరికి కట్ చేశారని, సుమారు 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసిన ఘనత జగన్‌కే దక్కిందని, కరెంటు ఛార్జీలు పెంచారు. నిత్యవసర ధరలు పెంచారు, ఈ పరిస్థితుల్లో మీరు ఎంత నలిగిపోతున్నారో గమనించామని, మీ కష్టాలను టీడీపీ, జనసేన చూసిందని, మీ కష్టాల తీర్చి కన్నీళ్లను తుడిచే బాధ్యత తీసుకుంటామని, నిత్యావసర వస్తువులు అదుపులోకి తీసు కువస్తామని, పెట్రోల్, డీజిల్ సబ్సిడీ వర్తించే విధంగా ప్రయ త్నిస్తామని అన్నారు. టీడీపీ -జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే 100 రోజుల్లో సంవత్సరానికి మహిళలకు 1800 అందజేస్తామని, ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు ఇస్తామని, ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తామని, అమ్మఒడి ద్వారా ఎంత మంది పిల్లలుంటే అంతమందికి వర్తించే విధంగా ప్రయత్నిస్తామని అన్నారు. మాయమాటలు చెప్పే వారిని నమ్మవద్దని, మనమే కాదు సైకో జగన్ తల్లిని, చెల్లినే నమ్మలేదని, అంటే ఎటువంటి వ్యక్తో అర్థంచేసుకోవాలని అన్నారు. రాజకీయాల్లోకి మా తల్లి ఏనాడు రాలేదని, ప్రమాణ స్వీకారాల్లోకి తప్ప, ఎక్కడా కనపించలేదని, అటువంటిది సైకోజగన్ శాసనసభ సాక్షిగా నా తల్లిని, నా భార్యను అవమానించారని, రానున్న కాలంలో ఇటువంటి వ్యక్తులకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజల కోసం పోరాడే వ్యక్తులను జైలుకు పంపడానికి కుట్రలు చేశా రని 53రోజులు జైలోపెట్టి ఆనందం పొందాడే తప్ప, ఏమీ పీకలేకపోయారన్నారు. మహిళల పట్ల గౌరవంలేని వైకాపా నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ ≫2

## 15న కేబినెట్ సమావేశం
2లో



## రాజస్థాన్ కొత్త సిఎంగా భజన్‌లాల్ శర్మ
### డిప్యూటీలుగా దియాకుమారి, ప్రేమ్‌చంద్ బైర్వా

**జైపూర్,డిసెంబరు 12:** హిందీ బెల్ట్‌లో భారతీయ జనతాపార్టీ కొత్తముఖాలను దించుతోంది. ఉన్నతస్థాయి పదవుల్లో బిజెపిలోని కొత్తముఖాలను దించడంద్వారా ప్రయోగాలు చేస్తోందనే చెప్పాలి. రాజస్థాన్‌లో కూడా అదే జరిగింది. కొత్తముఖ్యమంత్రిగా మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన భజన్ లాల్ శర్మను ఎంపిక చేసింది. సంగ్నేర్ నుంచి ఎన్నికయిన భజన్‌లాల్ శర్మకు భరత్‌పూర్ నియోజకవర్గ టికెట్ ఇవ్వడానికి తొలుత నిరాకరించింది. ఉన్నతస్థాయి వర్గాల నేతలకు ఈ నియోజకవర్గంలో ఎన్నికవడం కష్టంగా భావించిన బిజెపి హైకమాండ్ ఈసారి సంగ్నేర్ నుంచి నిలిపింది. ఛత్తీస్ఘర్ కొత్త ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ కూడా రాష్ట్ర బిజెపిచీఫ్ గాను, కేంద్ర సహాయమంత్రిగాను, బిజెపి జాతీయ కమిటీ సభ్యుడిగాను ఎన్నికయ్యారు. ఆయన్ను సీఎంగా ఎంపికచేసారు. అలాగే మధ్యప్రదేశ్‌లో సీఎంగా ఎంపికచేసిన వ్యక్తి శివరాజ్‌సింగ్ చౌహాన్ కేబినెట్‌లో ≫2



మంగళవారం పార్లమెంటు వద్ద సహచర ఎంపీలతో రాహుల్ గాంధీ

## పంటనష్టం ఎంతెంత?

>> చారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ పంకజ్ యాదవ్ నేతృత్వంలోని పది మందితో కూడిన ఈ బృందం జిల్లాలోని పలు ప్రాంతాలలో మూడు బృందాలుగా విడిపోయి నేరుగా రైతులతో మాట్లాడి ఆముదము, కంది, ఉలవ వేరుశనగ పంటల సాగు, దిగుబడి తదితర అంశాలపై ముఖాముఖిగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ పర్యటనలో రెండో బృందం ప్రతి నిధులు పి.దేవేంద్రరావు, డా.ప్రదీప్ కుమార్, అంజుబసేరా కళ్యాణదుర్గం అలాగే రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండల 75 వీరాపురం గ్రామ రైతులతో మాట్లాడుతూ.. వ్యవసాయ పంటలపై ఆరా తీశారు. అనంతరం ఆయా ప్రాంతాలలో అధికారుల ద్వారా కరువు పరిస్థితులకు సంబంధించిన సమగ్ర విషయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో భారీ వర్షాల కారణంగా ఈ ప్రాంతాలలో సంభవించిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందం పర్యటించింది. అలాగే పశు సంరక్షణ, ఉపాధి కూలీల పనులు పంట సాగు పరిస్థితులు తదితర విషయాలను స్థానిక అధికారులతోపాటు రైతులతో నేరుగా ఈ బృందం సభ్యులు మాట్లాడుతూ పంట నష్టానికి జరిగిన కారణాలను సంబంధిత రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇప్పటి వరకు వందల హెక్టార్లలో వర్షాభావ పరిస్థితుల ద్వారా పంట దిగుబడి తగ్గిందని రైతులు, వ్యవసాక శాఖ అధికారులు పరిశృలన బృందానికి తెలిపారు. కళ్యాణదుర్గం మండలంలోని లక్ష్మికాంతమ్మ అనే మహిళా, ఎర్రిస్వామి అనే రైతుల పొలం సర్వే నెంబర్ 476లో మూడు ఎకరాల్లో వేసిన కంది పంట వివరాలను కరువు బృందం సభ్యులు వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 3 ఏళ్లుగా కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు కరువు బృందం సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా సరైన వర్షాలు పడకపోవడంతో పంటసాగుకు చాలా నష్టం వచ్చిందని కుటుంబ పోషణ భారమైందని రైతులు కష్టాలను గురించి ప్రభుత్వాల ద్వారా తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అక్కడే మరో మూడు ఎకరాల్లో ఉన్న ఉలవపంటను క్షేత్రస్థాయి బృందం పరిశీలించి, అలాగే కరువుపై వివిధ అంశాల గురించి ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను పరిశీలన బృందం తిలకించింది. ఈ సందర్భంగా చాకలి గ్రామాన్ని చెందిన బసవరాజు, మహిళా రైతు వన్నూరమ్మ, మదిగల్లు గ్రామానికి చెందిన రైతు వన్నూరుస్వామి, రైతు యోగీష్ కుమార్ తదితరులు బృంద సభ్యులతో మాట్లాడుతూ వేలాది రూపాయలు పంట పెట్టుబడి పెట్టినప్పటికీ పంట చేతికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పు చేసి ఇంట్లో ఉన్న నగలు తదితర వాటిని పంట దిగుబడి కోసం అమ్మి పంట రాలేకపోయినందున అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలియజేశారు. అనంతరం బృందం ప్రతినిధి పి.దేవేంద్రరావు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పలు జిల్లాల్లో ఇటీవల జరిగిన వర్షా పల్ల కరువు మండలాలుగా ప్రకటించిన నేపథ్యంలో తమ బృందం క్షేత్రస్థాయి పర్యట నకు వచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా ఆయా మండలాల్లో రైతులకు సంబంధించిన నష్టాలను తెలుసుకొని వాస్తవ విషయాలను గుర్తించి రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వాలకు నివేదికను సమర్పించడం జరుగు తుందని తెలిపారు.

# రాష్ట్రంలో మరో 5 వైద్య కళాశాలలు

>> 150, శ్రీకాకుళంలో 175,నెల్లూరులో 175 సీట్లున్నాయి.ఒక్కో చోట 200 ఎంబీబీఎస్ సీట్లకు అనుగుణంగా బోధనాస్పత్రుల్లో పడ కలు,వైద్యులు,సిబ్బంది ఇతర వనరులున్నాయి. దీంతో 200సీట్లకు అనుగుణంగా బోధనాస్ప త్రుల్లో పడకలు,వైద్య ,ల్యలు,సిబ్బంది ఇతర వనరులున్నాయి.దీంతో 200 సీట్లను ఒక్కో కళాశాలల్లో ఉండే విధంగా ఎన్ఎంసీకి దరఖాస్తు చేసాం.నూతన వైద్య కళాశాలతో పాటు, అనంతపురం,శ్రీకాకుళం,నెల్లూరు,నెల్లూరు కళాశాలల్లో ఎన్ఎంసీ బృందం త్వరలో ఇన్స్పెక్షన్కు రానుంది.వైద్యసేవలు,వ్యాధుల నియంత్రణ విషయంలో వైద్యాధికారులు,సహాయక సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.తిరుపతి తరహాలోనే చిన్న పిల్లల కోసం అత్యాధునిక ఆస్పత్రిని విజయవాడ- గుంటూరు, విశాఖపట్టణంలోఏర్పాటు చేయాలన్నారు. ప్రకాశం జిల్లాలో కూడ కిడ్నీ రీసర్చ్ సెంటర్ను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగికి,వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225 చొప్పున,నెలకు రూ.అయిదు వేలు గరిష్టంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు.గతంలో ఎవ్వ రికైనా పేయ విరిగితే భయం ఉండేదన్నారు. ఇప్పుడా భయం లేదన్నారు.జగనన్న మాతో ఉన్నాడు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరాలో సాయం అందు తుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందన్నారు. తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. కుష్టు రోగులకు నెలకు రూ.మూడు వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. బోదకాలు, పక్షవాతం, గుండె ఆపరేషన్, కిడ్నీ మార్పిడి, తలసేమియా,డయాలసిస్ రోగులు, హీమోఫీలియా బాధితులకు నెలకు రూ.అయిదు వేలనుంచి రూ.10వేలు ఫించను వాలంటీర్ల ద్వారా పంపిస్తున్నామని తెలిపారు. ఇక రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసే వలు మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వ స్పత్రుల్లో మందులు తీసుకోవాలంటే భయంగా ఉండేదని సీఎం జగన్ అన్నారు.అవి నాసిరకంగా ఉండేవన్నారు,అప్పట్లో 230 రకాల మందులు నాసి రకానికి ఉండేవన్నారు.అయితే గుడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాక్టీస్ (ప్రపంచఆరోగ్యసంస్థ ప్రమాణాలకు అనుగుణంగా వాటిని అందుబాటులో ఉంచామన్నారు.నాకేకాదు,ప్రధాని స్థానంలో ఉన్నవారు సైతం ప్రభుత్వాస్పత్రికివస్తే మంచి మందులు దొరుకుతాయని గర్వంగా చెబుతానన్నారు.

# గుంటూరు మున్సిపల్ కమిషనర్ కీర్తికి జైలు

>> ఇటీవల ఆరోపించారు.ఈ క్రమంలో మున్సిపల్ కమీషనర్ న్యాయస్థానం ఆదేశాలను పాటించడం లేదంటూ పిటిషనర్ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా పిటిషనర్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ వ్యాజ్యంపై ఏపీ హైకోర్టు విచారణను చేపట్టింది. న్యాయస్థానం గతంలో ఇచ్చిన తీర్పును అమలు చేయకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేసింది. ఈ అంశంపై ఏపీ హైకోర్టు మంగళవారం విచారణ ముగించింది, మున్సిపల్ కమిషనర్ కీర్తి కోర్టును ధిక్కరించినట్లు అభిప్రాయపడింది.ఆమెకు ఒక నెల రోజుల జైలు శిక్ష, రూ.రెండు వేల జరిమానా విధించింది.ఆమె వచ్చే ఏడాది జనవరి2న ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ వద్ద లొంగిపోవాలని ఆదేశించింది. ఈ తీర్పుపై హైకోర్టును గుంటూరు మున్సిపల్ కమిషనర్ కీర్తి తరపున ప్రభుత్వ న్యాయవాదులు పునఃపరిశీలించనున్నట్లు సమాచారం.

# ప్రతి రైతును ఆదుకుంటాం

>> అధికారులు తీసుకుంటారన్నారు.రైతు భరోసా కేంద్రాల వారిగా ఈ కొనుగోళ్ళు జరుగుతాయన్నారు.ఏ రైతుకు నష్టం జరుగదన్నారు.వారికి సంతృప్త స్థాయిలో పంట సబ్సీడీతో పాటు,అవసరమైన అన్ని సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు, మొత్తం అన్ని జిల్లాల్లోను దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించే దిశలో అధికారులను ఆదేశించామన్నారు.వర్షాల్లో ఇతరత్రా దెబ్బతిన్న కుటుంబాలకు ఇప్పటికే అధికార యంత్రాంగం ప్రభుత్వపరమైన సహాయం అందించిందన్నారు. నిత్యావసర సరుకులను,బియ్యం అందించిందన్నారు.రైతులకు ప్రభుత్వం ఎటువంటి పరిస్థితుల్లోనైనా అండగా ఉంటుందన్నారు.మన ప్రభుత్వం మన ఆర్థిక వ్యవస్థకు అత్యంత ప్రధాన అదరవుగా వ్యవసాయాన్ని భావిస్తోందని సీఎం జగన్ వివరించారు.



మంగళవారం లక్నోలో ట్రిబుల్ ఐటి స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము, సిఎం ఆదిత్యనాథ్ తదితరులు

# 15న కేబినెట్ సమావేశం

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర మంత్రిమండలి సమావేశం ఈ నెల 15వ తేదిన జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర కెఎస్ జవహర్రెడ్డి ప్రకటించారు. మంత్రి మండలి సమావేశం వాస్తవానికి బుధవారం ఈ నెల 14న జరుగాలి ్స ఉంది.అయితే ఈ నెల15వ తేదికి వాయిదాపడింది.ఈ క్రమంలో అన్ని ప్రభుత్వశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు మంత్రివర్గ సమావేశంలో ఉంచే ప్రతిపాదనలను ఈ నెల 13వ తేది సాయంత్రం నాలుగు గంటల్లోపు సమర్పించాల్సి ఉంది.జరుగబోయే మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం కొత్తగా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి.ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారాంశంపై మరో కార్యక్రమాన్ని ఈ సమావేశంలో సీఎం జగన్ మ్రహనరెడ్డి అమలులోకి తీసుకుని వచ్చే అంశాన్ని ప్రస్తావించి తేది ఖరారు చేస్తారంటున్నారు.ఏపీ సచివాలయంలోని మంత్రివర్గం బేటీ జరిగే చాంబర్లోనే సీఎం జగన్ అధ్య క్షతన క్యాబినేట్ జరుగుతుంది

# జనవరి17కు వాయిదా

>> న్యాయస్థానాన్ని గౌరవించాల్సి న బాధ్యతను గుర్తించాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది.ఏ అంశాన్ని వివాదం చేయ వద్దని ఉభయపక్షాలకు సూచించింది.చంద్రబాబు ప్రభుత్వంపై ఆరోపణలు చేసి ఉంటే ఆ రికార్డులు న్యాయస్థానానికి సమర్పించాలని సీఐడీ తరపు న్యాయవాదిని ఆదేశించింది. చంద్రబాబు సు ప్రీంలో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్పై తీర్పు వెలువరించిన తరువాతనే బెయిల్ పిటిషన్పై విచారిస్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది.చంద్రబాబు క్వాష్ పిటిషన్పై తీరు ్పను సుప్రీం కోర్టు రిజర్వు చేసింది.

# ఐఆర్ఆర్ కేసుపై నేడు విచారణ

**విజయవాడ, డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్పై విచారణను ఈ నెల13కు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది,మంగళవారం విచారణ చేపట్టింది.ఈ విచారణ సందర్భంగా ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో పలు అక్రమాలు జరిగాయని సీఐడీ తరపున వ్యాధించిన అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ హైకోర్టుకు తెలిపారు.ఈ కేసులో క్విడ్ప్రోకో జరిగిందనటానికి స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు. భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారాయని ఏజీ శ్రీరామ్ తెలిపారు.సీఐడీ తరపున వాదనలు విన్న అనంతరం హైకోర్టు ధర్మాసనం తదుపరి విచారణ రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.ఐఆర్ఆర్ కేసులో స్వలాభం కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు,మాజీ పురపాలక శాఖా మంత్రి పి.నారాయణలతో సహా పలువురు నిందితులుగా ఉన్నారు.ఉండవల్లి కట్టపై లింగమనేని రమేష్ ఐఆర్ఆర్లో లబ్ది చేకూర్చినందున చంద్రబాబుకు తన అతిధి గృహాన్ని ఉచితంగా అందించారని సీఐడీ అభియోగం.ఈ ఇంట్లోచంద్రబాబు అద్దెకు ఉంటున్నట్లు నమ్మించేప్రయత్నాలు చేసారనే విమర్శలున్నాయి.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:12/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 354624
2nd Prize Rs.7000/- 12286
3rd Prize Rs.3500/-
17481 20066 28167 28893 34975
39590 45356 47334 55143 83615
4th Prize Rs.200/-
0600 0646 2725 3330 7176 7766 7769
8163 8657 9051
5th Prize Rs.100/-
0242 0408 1226 1317 4659 4706 5379
6137 7902 9840
6th Prize Rs.50/-
0003 1372 2915 4545 5876 7490 8530
0004 1444 2977 4640 6044 7663 8761
0005 1565 3231 4652 6143 7684 8823
0046 1569 3276 4654 6228 7930 8851
0279 1618 3484 4711 6269 8011 9002
0286 1672 3555 4783 6459 8062 9130
0492 1701 3753 4904 6772 8064 9133
0667 1964 4025 4937 6892 8156 9597
0811 2002 4073 5316 6902 8224 9891
0843 2073 4076 5317 7054 8335 9935
0874 2356 4251 5417 7104 8339
0937 2452 4275 5479 7120 8417
0956 2612 4327 5674 7142 8422
1116 2786 4411 5770 7275 8462
1155 2839 4445 5793 7365 8515

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 189769
2nd Prize Rs.7000/- 32798
3rd Prize Rs.3500/-
01983 12932 19341 33094 43758
50214 65158 83884 90180 97424
4th Prize Rs.200/-
1916 2163 2709 3459 4309 4688 4870
8318 8522 9632
5th Prize Rs.100/-
0265 1634 2827 3525 3596 4748 5567
7797 9529 9563
6th Prize Rs.50/-
0373 1959 3099 4756 6557 7713 9230
0443 1998 3168 4801 6645 7824 9279
0454 2125 3171 4814 6660 7954 9390
0558 2126 3252 4936 6717 8009 9449
0890 2177 3425 5219 6827 8018 9474
1011 2191 3458 5301 6928 8219 9475
1043 2222 3863 5579 7023 8222 9519
1394 2278 4026 5623 7094 8258 9646
1414 2433 4059 5754 7250 8287 9651
1505 2509 4087 5873 7321 8341 9874
1533 2697 4173 5996 7356 8470
1672 2726 4195 6106 7544 8682
1727 2775 4214 6252 7545 8941
1748 2995 4332 6452 7572 9076
1886 3043 4679 6523 7668 9092

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:12/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 735872
2nd Prize Rs.7000/- 24588
3rd Prize Rs.3500/-
05219 14067 15591 19666 20398
23579 33113 38446 46157 89573
4th Prize Rs.200/-
0674 3295 3915 4979 5381 6831 7281
7327 8145 9410
5th Prize Rs.100/-
0447 2155 2222 2581 2952 4318 5744
6971 9369 9697
6th Prize Rs.50/-
0068 1386 3030 4440 5866 6999 9027
0154 1411 3068 4481 5901 7073 9067
0427 2008 3090 4518 6066 7357 9219
0518 2072 3336 4797 6089 7812 9235
0521 2139 3389 4812 6145 7829 9382
0524 2175 3514 4848 6514 7892 9392
0540 2270 3942 4907 6519 8266 9646
0636 2319 3943 5148 6564 8344 9790
0709 2479 4042 5165 6678 8346 9819
0862 2531 4093 5168 6682 8502 9841
0932 2644 4102 5346 6741 8506
1090 2832 4246 5517 6810 8664
1231 2846 4294 5522 6921 8833
1311 2981 4319 5576 6965 8969
1375 2994 4413 5659 6982 9005

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 487449
2nd Prize Rs.7000/- 40634
3rd Prize Rs.3500/-
05505 32740 36395 42066 45288
45565 58465 71187 80175 98279
4th Prize Rs.200/-
2214 2449 3026 3573 4655 6244 7048
9688 9693 9962
5th Prize Rs.100/-
0194 2207 4153 4701 5631 6357 7804
7825 8350 9352
6th Prize Rs.50/-
0206 1659 3241 4611 6157 7840 9119
0224 1702 3273 4727 6295 7960 9172
0231 1848 3282 4750 6394 8150 9394
0498 1904 3319 4768 6591 8208 9395
0564 2035 3327 4853 6922 8299 9440
0649 2175 3371 4951 6929 8343 9516
0714 2345 3415 5098 7037 8471 9647
0889 2360 3763 5121 7218 8545 9764
0954 2363 3948 5293 7253 8674 9853
0994 2571 3985 5446 7447 8790 9884
1009 2631 4141 5457 7508 8989
1363 2781 4298 5460 7659 9026
1388 2912 4380 5491 7724 9099
1391 2996 4435 5538 7766 9104
1618 3076 4509 5722 7787 9109

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:12/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 836382
2nd Prize Rs.7000/- 17875
3rd Prize Rs.3500/-
07574 14119 18467 33401 44742
50909 66496 67041 69975 87558
4th Prize Rs.200/-
0255 0990 1239 2563 2876 2961 4457
5984 7550 9367
5th Prize Rs.100/-
1212 1800 2638 3636 7154 8434 8463
9012 9911 9943
6th Prize Rs.50/-
0034 2084 2750 4528 5742 6922 8433
0164 2087 2772 4588 5766 7004 8543
0224 2130 2831 4751 5772 7181 8689
0725 2155 2914 4752 5851 7366 8724
0861 2218 2969 4774 5901 7392 9044
0875 2361 3245 4832 6139 7415 9450
1100 2430 3533 4916 6177 7424 9495
1218 2439 3662 4996 6256 7432 9595
1242 2532 3666 5139 6272 7459 9657
1385 2551 3870 5187 6401 7477 9757
1517 2609 4124 5261 6479 7888
1639 2618 4195 5326 6556 7963
1683 2699 4394 5594 6680 8284
1910 2701 4420 5693 6767 8330
1962 2737 4485 5737 6896 8415

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 638380
2nd Prize Rs.7000/- 39617
3rd Prize Rs.3500/-
19944 46327 47400 49885 79609
85419 85913 89703 89964 91625
4th Prize Rs.200/-
2826 4828 5568 5579 5784 5786 6579
9227 9457 9631
5th Prize Rs.100/-
1608 1991 3799 3912 4025 4296 4981
5022 7791 9985
6th Prize Rs.50/-
0061 1273 2368 4424 6134 7466 9019
0281 1320 2485 4494 6154 7596 9197
0412 1370 2586 4558 6231 7628 9225
0482 1497 2595 4921 6283 7667 9291
0564 1710 2883 4945 6479 7697 9307
0665 1749 3087 5073 6523 7726 9456
0780 1875 3132 5210 6568 7776 9835
0864 1922 3135 5283 6719 7932 9858
1149 1977 3225 5298 6775 8059 9883
1155 2008 3409 5438 6876 8251 9957
1201 2150 3450 5543 6900 8263
1220 2151 3721 5662 6962 8354
1239 2212 3766 5898 7192 8421
1257 2327 4024 6051 7368 8746
1261 2349 4259 6129 7401 8818

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:12/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 225322
2nd Prize Rs.7000/- 84352
3rd Prize Rs.3500/-
12458 13272 21572 64773 65249
70400 72885 75632 81386 86492
4th Prize Rs.200/-
3712 5031 6062 7236 7586 7801 8480
8676 8836 9759
5th Prize Rs.100/-
0027 0154 4039 4144 4329 4981 7245
7544 7665 9224
6th Prize Rs.50/-
0065 1567 3188 4240 6044 7422 8785
0073 1807 3245 4587 6114 7435 8810
0084 1892 3313 4789 6141 7451 8833
0086 1925 3434 4837 6363 7556 9013
0221 2068 3632 4952 6400 7752 9364
0276 2095 3753 5080 6606 7910 9386
0421 2128 3777 5265 6676 7938 9444
0425 2138 3921 5268 6763 8081 9571
0599 2281 4007 5526 6815 8279 9582
0676 2848 4018 5671 6816 8403 9963
0916 2920 4023 5784 6828 8409
0994 3002 4050 5842 6917 8426
1207 3020 4071 5864 7161 8457
1450 3062 4138 5884 7255 8476
1458 3108 4196 5919 7342 8546

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 527623
2nd Prize Rs.7000/- 36454
3rd Prize Rs.3500/-
17194 47045 54462 63231 71427
74818 77555 84853 87290 92917
4th Prize Rs.200/-
0927 1816 2422 2837 3069 3227 5757
7541 9662 9826
5th Prize Rs.100/-
0213 0351 1151 2037 3763 4482 5022
5866 7116 9847
6th Prize Rs.50/-
0049 1263 2224 4152 5255 7301 9344
0092 1412 2322 4237 5478 7409 9364
0116 1631 2520 4290 5532 7429 9441
0146 1648 2804 4433 5998 7864 9573
0170 1695 2807 4498 6480 8062 9577
0396 1746 2842 4579 6532 8136 9774
0471 1867 2895 4647 6624 8232 9795
0505 1898 3013 4676 6830 8272 9838
0749 1921 3328 4686 6934 8478 9896
0912 1943 3470 4752 7028 8841 9952
0924 1946 3490 4790 7075 8966
0985 1978 3557 4813 7101 9015
1028 2097 3948 5027 7243 9160
1101 2108 3952 5029 7244 9314
1234 2175 4098 5050 7273 9330

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:12/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 963528
2nd Prize Rs.7000/- 42117
3rd Prize Rs.3500/-
11565 11872 28227 41771 56946
57875 61647 73679 80937 88517
4th Prize Rs.200/-
1456 1556 5814 8042 8068 8447 9140
9442 9609 9724
5th Prize Rs.100/-
0628 2235 3014 4391 4514 6562 7500
7587 8485 9373
6th Prize Rs.50/-
0132 1154 2382 3615 5540 7014 8703
0146 1171 2406 3636 5646 7152 8770
0218 1314 2416 3912 5990 7183 8785
0225 1324 2677 3928 6236 7208 9136
0234 1343 2787 4186 6336 7248 9317
0319 1552 2918 4276 6340 7380 9600
0370 1608 2935 4369 6481 7596 9644
0664 1627 3034 4510 6487 7737 9668
0753 1746 3071 4542 6504 7856 9721
0761 1869 3245 4594 6512 7865 9967
0771 1891 3252 4595 6576 7915
0984 1904 3305 4818 6875 8280
1015 2199 3369 5253 6953 8477
1048 2238 3401 5281 6994 8519
1073 2289 3476 5368 6999 8678

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 548260
2nd Prize Rs.7000/- 36659
3rd Prize Rs.3500/-
06960 15913 17446 19182 36400
69344 79374 79962 82018 90363
4th Prize Rs.200/-
1584 1668 2882 3556 4636 5370 5414
5715 5736 7255
5th Prize Rs.100/-
0956 1862 2578 2846 3382 4820 6110
6131 6288 9022
6th Prize Rs.50/-
0004 1850 3440 4618 5844 7886 9008
0166 1867 3526 4624 5883 8033 9103
0187 1911 3587 4648 6098 8087 9178
0335 1916 3738 4688 6117 8099 9327
0395 1968 3803 4695 6362 8121 9463
0502 1973 3863 4699 6492 8158 9479
0871 2244 4033 4700 6618 8161 9727
0882 2361 4091 4966 6665 8178 9791
0889 2511 4209 5061 6838 8292 9987
0927 2586 4342 5092 6850 8341 9995
0951 2598 4418 5134 7031 8379
1283 2899 4466 5323 7223 8473
1404 3064 4470 5503 7315 8578
1757 3117 4511 5598 7405 8612
1781 3175 4590 5651 7489 8927

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:12/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 728940
2nd Prize Rs.7000/- 41726
3rd Prize Rs.3500/-
17776 28474 39648 41200 52330
52767 63590 74374 85903 96704
4th Prize Rs.200/-
1208 3628 4736 5373 5630 6183 7951
9040 9699 9966
5th Prize Rs.100/-
0444 1391 1634 2054 2609 2780 4511
6203 7211 9790
6th Prize Rs.50/-
0141 0996 2492 3908 4948 7079 8423
0291 1030 2664 3961 5095 7149 8728
0293 1219 2721 4008 5179 7195 9035
0359 1221 2917 4132 5542 7203 9043
0540 1305 2927 4143 5566 7656 9171
0617 1306 2931 4160 5621 7731 9341
0694 1402 3292 4297 5629 7817 9584
0719 1439 3498 4307 5740 7861 9656
0722 1448 3513 4333 6008 7952 9799
0803 1653 3573 4379 6133 7976 9863
0837 1750 3649 4463 6638 8050
0906 1752 3689 4499 6697 8070
0926 1867 3820 4514 6904 8136
0933 2182 3837 4537 6969 8145
0982 2286 3895 4837 7002 8421

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 527349
2nd Prize Rs.7000/- 84218
3rd Prize Rs.3500/-
16473 27942 38546 49156 51128
62120 73204 84766 95181 95876
4th Prize Rs.200/-
2918 3016 3297 5183 5998 7253 7664
8651 8686 9885
5th Prize Rs.100/-
0810 1015 4271 4742 5054 6405 7226
7665 8387 8928
6th Prize Rs.50/-
0067 1552 3438 4788 6302 7746 9340
0103 1723 3694 4861 6344 7771 9376
0142 1736 3885 4991 6415 8078 9472
0154 1762 3895 5044 6468 8129 9532
0278 1992 3977 5378 6675 8187 9653
0373 2127 4187 5413 6707 8308 9837
0695 2183 4234 5522 6773 8337 9857
0740 2403 4332 5528 6954 8504 9874
0807 2474 4358 5637 7077 8529 9973
0912 2746 4373 5666 7095 8535 9994
0946 2911 4585 5701 7312 8631
1114 2928 4593 5851 7357 8767
1138 3032 4628 5928 7377 8774
1210 3352 4668 6076 7390 9055
1348 3364 4764 6212 7687 9304

# రాష్ట్ర ప్రజలు మార్పునకు సిద్ధంగా ఉన్నారు..

>> పాటు రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేసుకోవాలంటే సమర్థవంతమైన నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని కాపాడుకుంటామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంగళవారం రాత్రి చెన్నై విమానాశ్రయం వద్ద స్థానిక ప్రజలు అభిమానులు చంద్రబాబుకు పెద్దఎత్తున స్వాగతం పలికారు.

# 3 నెలలు ఆగండి.. టిడిపి వస్తుంది

>> మహిళలకు 45 సంవత్స రాలు దాటితే ఫించన్ ఇస్తామని చెప్పిన జగన్కు బుర్ర తిరిగేలా ఎందుకు ఇవ్వలేదో అడగండని అన్నారు. అనంతరం సభలో ఎస్.రాయవరం మండలానికి చెందిన మాలతి, గుండుపల్లి సూర్య కాంతం, హేమలత, రమణమ్మ, సత్యవేణి, తదితరులు మాట్లాడుతూ, స్వయం ఉపాధి లేకుండా ఈ ప్రభుత్వం చేసిందని, చదుకొని ఉద్యోగాలు లేక బతుకుతున్నామని, పెరిగిన నిత్యవసర ధరలతో ఇబ్బందులు పడుతున్నామని ఒకరు చెప్పగా, తన భర్త చనిపోయి మంజూరైన చంద్రన్న భీమాను లేకుండా చేశారని, ఎలా బ్రతుకుతానని అని చెప్పగా, టీడీపీ కార్యకర్తననే ఆలోచనతో డ్వాక్రా సంఘంలో ఉన్న ఉద్యోగాన్ని తొలగించారని, పిల్లలకు ఫీజురియింబర్స్ మెంట్ వర్తించకుండా చేశారని మరో మహిళ ఆవేదన వ్యక్తం చేయగా, రేషన్ బియ్యం సక్రమంగా ఇవ్వడం లేదని, ప్లాస్టిక్ బియ్యం వస్తున్నాయని, నిత్యవసర వస్తువులు పెరిగిపోయాయని చెప్పగా, త్రాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నామని మరోమహిళ చెప్పారు. నక్కపల్లి మండలం వెదుర్లపాలెనికి చెందిన ఆశ్వని మాట్లాడుతూ, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, దిశ యాప్ వల్ల ఉప యోగం లేదని చెప్పగా, పాయకరావుపేట మం డలం శ్రీరాంపురానికి చెందిన సరళ జాబ్ క్యాలెం డర్ అన్నారు, డిఎస్సీ అన్నారు, జాబులేదు - జాబు క్యాలెండర్ లేదు, ఉద్యోగాలకు అవకాశం లేకుండా ఈప్రభుత్వంచేసిందని మొరపెట్టారు. మరో మాకవరపాలెం తామరానికి చెందిన పెదపల్లి లక్ష్మి తన కుమారుడిని హత్యచేసి కేసు మాఫీచేయాలని చూస్తున్నారని, ఆ కుమారుడు పైనే నా కుటుంబం ఆధారపడి ఉండేదని కన్నీరు మున్నీరుగా విలపించింది. బంగారమ్మపేటకు చెందిన చవ్వాకుల వెంకటలక్ష్మి తనకు ఫించన్ చాలడం లేదని, వీల్చైర్ ్స ఇస్తానన్నారు ఈ ప్రభుత్వం ఇవ్వలేదని లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ, పెరిగిన నిత్యవసర ధరలు తగ్గాలన్నా, పెట్రోల్, డీజిల్ సబ్సిడీ వర్తించాలన్న, ఉద్యోగాలు రావాలన్న, పరిశ్రమలు రావాలన్న, మహిళలకు ఉన్నచట్టాలు అమలు కావాలన్న, ఫీజు రియంబర్స్మెంట్ వర్తించాలన్న, డ్వాక్రా సంఘాలు బలోపేతం కావాలన్న, చంద్రన్న భీమా 5 లక్షలు నుండి 10 లక్షలు రావాలన్న, పన్నుల భారం తగ్గాలన్న, గ్రామీణ ప్రాంతాలకు స్వచ్ఛమైన త్రాగునీరు రావాలన్న మూడు నెలలు ఆగితే మన ప్రభుత్వం వస్తుంది, 100 రోజుల్లో అన్నీ అమలు చేస్తామని, అందుకోసం ఒక్కో మహిళ ఒక్కో శక్తిగా తయారై, టీడీపీ - జనసేన కలయిక ప్రభుత్వం వచ్చేటట్లు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. హత్యకు గురైన కుమారుడు కుటుంబానికి న్యాయం జరిగేందుకు కృషిచేస్తానని, కేసు దర్యాప్తు జరిగేటట్లు మాట్లాడుతానని, హత్యకు పాల్పడిన వారిని జైలుకు పంపేంత వరకు నిద్రపోనని ఆతల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుమార్తె పెళ్లికి టీడీపీ అండగా ఉంటుందని, పార్టీనుంచి 2 లక్షల రూపాయలు అందజేస్తామని చెప్పారు. ఆయన తోపాటు ఈ మహిళా సదసు ్సలో మాజీ ఎమ్మెల్యే వజంగి కాంతమ్మ, ఆడారి మంజు, రమణమ్మ, రమాకుమారి, ఆకేటి శాంతి, ఎస్.రాయవరం మహిళా మండలి అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులు ఉన్నారు.

# భజన్లాల్ శర్మ

>> మంత్రిగా పనిచేసినవారే. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న మోహన్ యాదవ్ను మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమించారు. ఇక రాజస్థాన్పరంగాచూస్తే కొత్తగా సీఎం పోస్టుకు ఎంపికచేసి భజన్లాల్శర్మతోపాటు ఇద్దరు డిప్యూటి సిఎంలు కూడా ఉంటారు. ప్రజల రాకుమారి దియాకుమారి, సీనియర్ నాయకుడు ప్రేమ్చంద్ బైర్వాలు డిప్యూటిసిఎంలుగా అధిష్టానం ఎంపికచేసింది. రాజస్థాన్లో సుదీర్ఘకాలం సీఎంగా పనిచేసిన నాయకురాలిగా ఇప్పటివరకూ వసుంధరరాజే సింధియా ఉన్నారు. ఆమె వరుసగా మూడు సార్లు ముఖ్యమంత్రిగా కొనసాగారు. అలాగే భజన్లాల్శర్మ కూడాపార్టీనే అంటిపెట్టుకుని సుదీర్ఘకాలం పనిచేసారు. 56 ఏళ్ల శర్మ ముందు ఎబివిపితో ఉన్నారు. ఆం ్ఎస్ఎస్తో ఎక్కువ అనుబంధం ఉంది. నిరాడంబరంగా అంతగా బయటికి ప్రచారం లేని వ్యక్తిగా భజన్లాల్శర్మకు పేరుంది. రాష్ట్రప్రధాన కార్యదర్శినుంచి వచ్చిన ఆయనకు సంస్థాగత నిర్మాణంలో మంచి పట్టుఉంది. వసుంధరలా కాకుండా టాప్ నాయకత్వంతో నిత్యం టచ్లో ఉంటారు. రాజస్థాన్కు బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి ఎంపిక చేయడమే మంచిదని భావించిన హైకమాండ్ అటు రాజ్పుత్లను, జాట్లను కూడా గౌరవించినట్లవుతుందని భావించింది. ఈ రెండు వర్గాలనుంచి ఎవరిని ఎంపికచేసినా రానున్న ఎన్నికల్లో ప్రభావం పడుతుందనే తటస్థంగా ఉన్న బ్రాహ్మణ వర్గాన్ని ఎంపికచేసింది. అయితే వసుంధరరాజే ఈ రెండు వర్గాలకు ఆమోదనీయమే ఎందుకంటే ఆమె పాతరాజావారి సామ్రాజ్యం నుంచి వచ్చింది. ఒక రాజ్పుత్ జాట్ కుటుంబంలో వివాహం చేసు కోవడంతో ఆమెపట్ల రెండు వర్గాలు కూడా సుముఖంగానే ఉంటాయి. హిందీ హార్ట్ల్యాండ్ రాష్ట్రాల్లో బిజెపి ఇపుడు కులాల సమీకరణాలను బిజెపి పరిగణనలోనికి తీసుకుంటున్నది. వసుంధరరాజే స్వయంగా రాజస్థాన్ సీఎం అభ్యర్థి పేరును ప్రతిపాదించారు. ఆయన పేరును కిరోరి లాల్ మీనా, మదన్ దిలావర్, జావర్సింగ్లు సమర్థించారు.

## వారం - వర్జ్యం

తేది : 13-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
మార్గశిర శు॥ పాడ్యమి రా.3.09,
జ్యేష్ఠ ఉ.11.05, వర్జ్యం లేదు.
దు.ఉ.11.39-12.23
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. రాయబారాలనుసాగిస్తారు.

**వృషభం :** వివాదాస్పదమైన అంశాలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు.

**మిథునం :** సౌందర్య సాధక చిట్కాలను పాటిస్తారు. రహస్య వ్యూహాలను అమలు పరుస్తారు.

**కర్కాటకం :** మనో ప్రశాంతతను కలిగి ఉంటారు. మీ పైనున్న గుడ్విల్ను ఋజువు చేసుకోగలుగుతారు.

**సింహం :** ఉన్నత విద్యా అవకాశాలు కలిసి వస్తాయి. పంచాయితీలు లాభించవు.

**కన్య :** సంతానాన్ని క్రమశిక్షణా యుతమైన బాటలో నడిపించడానికి ప్రయత్నాలు సాగిస్తారు.

**తుల :** ప్రయోజనం ఆశించి మీరు చేసే అన్ని పనులలోను లబ్ది కులుగుతుంది. వాహన యోగం.

**వృశ్చికం :** కుటుంబంలో ఇతరుల మితిమీరిన జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు. వస్తులాభం.

**ధనుస్సు :** కఠినమైన పనులను కూడా నిర్వహించగలుగుతారు. సేవా కార్యక్రమాలలోపాల్గొంటారు.

**మకరం :** వాహనాలు నడిపేటప్పుడు మెలకువలు అవసరం. ఆరోగ్యం సాధారణం.

**కుంభం :** ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. చిన్నపాటి విందు కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం :** గృహం కొనుగోలు యత్నాలు ముమ్మరం చేయాలని భావిస్తారు. ఋణాలను చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పోలీసులపై అధికారపార్టీ నేతల దాడులు

## - కారకులపై చట్టపరమైన చర్యలు తీసుకోండి

## - డిజిపికి టిడిపి నేత వర్ల రామయ్య లేఖ



**అమరావతి, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపా నాయకులు పోలీసులపై దాడికి పాల్పడుతున్నారంటూ రాష్ట్ర టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన డిజిపికి లేఖ రాశారు. రాష్ట్రంలో అధికారపార్టీనేతలు పోలీసులపై దాడులకు పాల్పడుతున్నారనే సంఘటనలు ఒక మాజీ పోలీసు అధికారిగా తనకు బాధ కలుగుతోందన్నారు. పోలీసులపై దాడులు జరగటం రాష్ట్రంలో శాంతిభద్రతలు నశించాయనటానికి నిదర్శనమన్నారు. కడపలో అనిల్‌కుమార్ అనే పోలీసు అధికారిపై స్థానిక వైకాపా నాయకులు విచక్షణారహితంగా దాడికి పాల్పడటం దుర్మార్గం అన్నారు. అనిల్‌కుమార్ భార్య న్యాయం చేయాలంటూ పబ్లిక్‌గా రోదిస్తూ 100కు డయల్‌చేయటం హృదయవిదారకమన్నారు. వైకాపా పాలనలో జరుగుతున్న ఇలాంటి ఘటనలు గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. గతంలో ఇదే కడపలో హైమావతి అనే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇసుక మాఫియాను ప్రశ్నిస్తే ఆమెపై దాడికిపాల్పడ్డారని వర్ల రామయ్య తనలేఖలో పేర్కొన్నారు. బలవంతంగా ఆమె ఫిర్యాదును వెనక్కుతీసుకునేలా చేశారన్నారు. విశాఖపట్నం జిల్లా మూకవరపాడులో వైకాపా ఎంపి బంధువులు హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డారన్నారు. సత్యసాయిజిల్లా మోటుకుపల్లిలో వైకాపా ఎంపిపి భర్త, వేణుగోపాల్‌రెడ్డిఅనే కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డారన్నారు. ధర్మవరం వైకాపా నాయకులు హిందూపురం పోలీసుస్టేషన్‌లో ఒక మహిళా కానిస్టేబుల్‌పై దాడిచేశారన్నారు.

ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో పోలీసులపై అధికారపార్టీ నాయకులు అనేకదాడులకు పాల్పడ్డారన్నారు. అధికారపార్టీకి కొమ్ముకాస్తూ, వైకాపా నేతలను వెనకేసుకొచ్చే పోలీసు సంఘాలు...పోలీసులకు అన్యాయం జరిగినపుడు మాత్రం మాట్లాడటం లేదన్నారు. ఇలాంటి పరిస్థితి దాపురించటానికి కారణం అధికార పార్టీ నాయకులను వెనకేసుకొస్తూ, ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్న కొంతమంది పోలీసు అధికారులే అన్నారు. ఇప్పటికైనా పోలీసు శాఖకు చెందిన ఉన్నతాధికారులు వీటిపై స్పందించి ఇలాంటి దుర్మార్గాలను అరికట్టకపోతే రాష్ట్రంలో శాంతిభద్రతలకు పూర్తిగా విఘాతం కలుగుతుందని, పోలీసు అధికారులపై దాడులకు పాల్పడిన అధికార పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య తన లేఖలో పేర్కొన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆయాల ఆందోళన

## - కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని డిమాండ్

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి** ప్రభుత్వం గతంలో చేసిన వాగ్దానానికి అనుగుణంగా తమ వేతనాలు పెంచాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెను మంగళవారం నుంచి చేపట్టారు..తమకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని,గ్రాట్యూటీతో పాట తమ డిమాండలన్నింటిని పరిష్కరించాలని వారు కోరుతున్నారు.తమపై గతంలో కన్నా ఎక్కువ పనిభారం పెంచినప్పటికి,అందుకు తగిన వేతనం ఇవ్వడం లేదని వారు వ్యాఖ్యానించారు.అంగన్‌వాడీ ఉద్యోగిణీల సంఘం, సీఐటీయు ఏఐటీయూసి, ఐఎఫ్‌టీయు, టీఎన్‌టీయుల సంఘీభావంతో సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త సమ్మెకు పిలుపును ఇచ్చింది.ఈ క్రమంలో వారితో ఉన్నత అధికారయంత్రాంగం చర్చలు జరిపింది.ఇవి విఫలం కావడంతో ముందుగా ప్రకటించినట్లుగానే అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళనకు ఉపక్రమించారు. దాంతో రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యాలయాలు మూతపడ్డాయి.రాష్ట్రవ్యాప్తంగా సీడీపీవో, మండల రెవెన్యూ కార్యాలయాల సమీపంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరహరదీక్షలు చేపట్టారు.విజయవాడ నగరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన ప్రదర్శన జరిపారు.పలు మండల కేంద్రాల్లోను అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన ర్యాలీలు నిర్వహించారు.తమకు ఇచ్చిన ఫోన్లు పనితీరు సరిగ్గాలేదని,

వాటిలో జగనన్న ఇచ్చిన యాప్ మాత్రమే ఉంటుందని,అది సరిగ్గా పనిచేయడం లేదని వారు ఆరోపిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 55,607 అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన దాదాపు లక్షమంది అంగన్‌వాడీ, కార్యకర్తలు ఆందోళనలో పాల్గొంటున్నారని సీఐటీయు నాయకురాలు సుప్రజ తెలిపారు.



# రైల్వే కార్మిక సంఘాల ఎన్నికలే లక్ష్యం

## - కొత్త నీరును నింపిన రైల్వే మజ్దూర్ యూనియన్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 12 ప్రభాతవార్త** లోక్‌నాయక్ జయప్రకాష్‌నారాయణ్ స్థాపించిన హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) రైల్వే అనుబంధ కార్మిక సమాఖ్యలైన అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య/దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్లు జాతీయ స్థాయిలో రైల్వే యాజమాన్యం త్వరలో నిర్వహించనున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో వివిధ కారణాలతో ఏర్పడిన సెంట్రల్, డివిజనల్ ఆఫీస్ బేరర్‌లతోపాటు జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుల పదవులను కోఆప్షన సభ్యులుగా నియమించి, ఆయా డివిజన్లలో ఖాళీగా ఉన్న పదవులను భర్తీ చేస్తూ పారిశ్రామిక సంబంధాల విభాగం సీనియర్ అధికార ఉత్తర్వులు జారీ చేశారు. సెంట్రల్ ఆఫీసులో ఖాళీగా ఉన్న రెండు ఎజిఎస్ పదవులకు శ్రీనివాసరెడ్డి, ఆర్‌జి బరాతేలతో భర్తీ చేశారు. సికింద్రాబాద్ డివిజన్‌లో ఖాళీగా ఉన్న డివిజనల్ కోశాధికారిగా నరసింహారెడ్డితోపాటు ఖాళీగా ఉన్న మరో మూడు డివిజనల్ సహాయ కార్యదర్శులుగా రమేష్‌కుమార్, పిఎన్ శ్రీనివాస్, ఎం.నాగలక్ష్మిలను నియమించారు. హైదరాబాద్ డివిజన్‌లో ఉపాధ్యక్షుడిగా వరప్రసాద్, డివిజనల్ కోశాధికారిగా ఎం ఎం బాషా, సహాయ కార్యదర్శిలుగా మజహర్ హుస్సేన్, లక్ష్మణ్‌రావు, శంకరయ్యలను నియమించారు. ఇడిబి డివిజనల్ కార్యదర్శిగా సంజీవయ్యను, జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా గుంతకల్లు డివిజన్ నుంచి మధుసూధనరావు, శ్రీనివాసులు, హైదరాబాద్ డివిజన్ సుధాకర్, లక్ష్మయ్య, సికింద్రాబాద్ నవనీత్‌సింగ్‌లను సర్దుబాటు చేశారు.

## నేడు తిరుపతికి సిఎం జగన్

### - నూతన వధూవరులకు ఆశీర్వాదం

**తిరుపతి,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ఓ హోటల్‌లో జరగనున్న శ్రీసిటీ ఎండి రవిసన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేటి సాయంత్రం తిరుపతికి విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు, సిఎం పర్యటన ఏర్పాట్లులో నిమగ్నమైంది. ముఖ్యమంత్రి నేటి సాయంత్రం 5.50గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుండి బయలుదేరి 5.30గంటలకు తిరుచానూరు బైపాస్‌లోని హోటల్‌తాజ్‌కు చేరుకుని వివాహ రిసెప్షన్‌కు హాజరవుతారు. తిరిగి సాయంత్రం 6.05గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని గన్నవరం తిరుగు ప్రయాణమవుతారు. ఇందుకోసం తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, డిఆర్‌ఒ పెంచలకిషోర్, అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు ఏర్పాట్లు, భద్రతపై మంగళవారం సాయంత్రం సమీక్షించారు. రేణిగుంట విమానాశ్రయం నుండి తాజ్ హోటల్ వరకు కాన్వాయ్‌ట్రయల్‌రన్ చేపట్టారు.

## తెలంగాణరాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి వెంకన్న శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలి

### - టిఎస్ ఉపముఖ్యమంత్రి భట్టికి శుభాకాంక్షలు



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా,ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన భట్టి విక్రమార్కకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులుకలగాలని పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడపేరు చిట్టిబాబు వేడుకున్నారు. తెలంగాణారాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి కృషి చేసే శక్తిసామర్థ్యాలను భట్టివిక్రమార్కకు అనుగ్రహించాలని ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం తిరుమలేశుని దర్శించుకున్న భట్టిని గౌడపేర చిట్టిబాబు మర్యాదపూర్వకంగా తిరుమలలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువ కప్పి స్వామివారి చిత్రపటం బహుకరించారు.

## అంతర్జాతీయ తెలుగు మహాసభలకు నాగాలాండ్ గవర్నర్ గణేశన్

### - ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ , చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అంధ్రమేవ జయతే ! అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా జనవరి 5, 6, 7 శ్రీ రాజరాజ నరేంద్రుల పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం



గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహాసభలకు నాగాలాండ్ గవర్నర్ లా గణేషన్ విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు శ్రీ చైతన్య రాజులు తెలిపారు. జనవరి 7వ తేదీ మద్యాహ్నం 2గంటలకు జరిగే "ఆంధ్రమేవ జయతే" సభలో ముఖ్య అతిథిగా పాల్గొంటారని, అంధ్ర వాఙ్మయ వైజయంతి ప్రత్యేక సంచికను ఆవిష్కరించి, సౌజన్యం అందించిన వదాన్యులను సత్కరిస్తారని డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు.



జ్యాబ్ క్యాలెండర్‌కు సమాధి కట్టిన తెలుగుయువత నాయకులు నాగ శ్రావణ్ తదితరులు

# విజయవాడలో జ్యాబ్ క్యాలెండరుకు సమాధి కట్టిన తెలుగుయువత

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో తెలుగుయువత ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వినూత్నంగా నిరసన తెలిపింది.జ్యాబ్ క్యాలెండరు విజయవావడ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించింది.సమాధిని కట్టింది.తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలారు నాగ శ్రావణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి జనవరిలో జ్యాబ్ క్యాలెండరు ప్రకటిస్తామని సీఎం జగన్ మాట తప్పారన్నారు.నాలుగన్నరేళ్ళలో ఒక్కసారి ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదన్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారి ఆశలు సమాధి చేసారన్నారు.రాష్ట్రంలో గత ఏడాది 8వేల మంది ఆత్మహత్య చేసుకున్నారన్నారు.అందులో 364 మంది ఉద్యోగాల రాక,సరైన ఉపాధిలేక చనిపోయిన యువత 364 మంది నిరుద్యోగులున్నారన్నారు.రాష్ట్రంలో సగటున రోజుకో నిరుద్యోగి నిరాశ,నిస్పృహలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు.ఇందుకు ప్రభుత్వానిదే బాధ్యతన్నారు.ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలపై తెలుగుయువత నిరసన తెలుపుతుందన్నారు.నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమవుతున్న సీఎం జగన్‌కు వ్యతిరేకంగా యువత వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే నిరుద్యోగులకు మంచి జరుగుతుందన్నారు.

# కేంద్ర సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలన్నదే వికసిత్ సంకల్ప్ లక్ష్యం

## - గాలాయగూడెంలో జరిగిన యాత్రలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్



ఏలూరు జిల్లా దెందులూరు మండలం గాలాయగూడెంలో మంగళవారం జరిగిన వికసిత్ సంకల్పయాత్రలో గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను సత్కరిస్తున్న జడ్పీ చైర్మన్ పద్మశ్రీ, ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి, కలెక్టర్ వెంకటేష్‌లు

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** భారత ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులందరికీ అందజేయడంతో పాటు ఆయా పథకాల అమల్లో సంతృప్తి స్థాయిని సాధించడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం మంగళవారం ఏలూరు జిల్లాలోని దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలో గల శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో జిల్లా అధికార యంత్రాంగం ఎంతో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో గవర్నర్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్ర సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర డిజిటల్ ప్రచార వాహనాన్ని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి మహ్మద్ దివాన్ మైదీన్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, పిఎం అవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, సామాజిక భద్రత పథకం, హర్ ఘర్ జల్- జలజీవనన్ మిషన్, ప్రధాన మంత్రి ఆరోగ్య యోజన, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, కిసాన్ డ్రోన్, పిఎం భారతీయ జన ఔషధ కేంద్రం, సర్వే అండ్ ల్యాండ్ సెటిల్‌మెంట్ స్టాల్, వ్యవసాయ శాఖ, మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ, పోషణ అభియాన్ తదితర స్టాల్స్‌ను రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డ్రోన్ ఫ్లయ్ ద్వారా నానో ఎరువులు, పురుగులు మందులు పంటలపై పిచికారి చేసే విధానాన్ని గవర్నర్‌కు వివరించారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రికార్డెడ్ వీడియో సందేశాన్ని ఎల్‌ఇడి స్క్రీన్ ద్వారా ప్రదర్శించగా అందరూ వీక్షించారు. అనంతరం జరిగిన సభలో గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లు పౌరుల అవసరాన్ని గుర్తించి ప్రభుత్వం వారికి హక్కులను ఇవ్వాలని, ఇది సహజ, సామాజిక న్యాయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన చివరి లబ్ధిదారుడికి కూడా అందించాలన్నదే సంకల్ప యాత్ర లక్ష్యమన్నారు. వివిధ రకాల పథకాల క్రింద అర్హులైన ప్రయోజనం పొందని బలహీన వర్గాలను చేరుకోవడానికి సమాచార వ్యాప్తి పథకాల గురించి అవగాహన కల్పించడం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో వారి వ్యక్తిగత అభిప్రాయాలు, అనుభవాలు, భాగస్వామ్యం ద్వారా ఇతరులకు అవగాహన కల్పించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా సంతృప్తి ప్రాతిపదికన భారత ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని ఔట్‌రీచ్ కార్యక్రమాలను గవర్నర్ వివరించారు. ఆయుష్మాన్ భారత్ యోజన, ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.5 లక్షలు ఆరోగ్య సంరక్షణ అందించడం, పిఎం ఆవాస్ యోజన, పేదలకు గృహ నిర్మాణ పథకం, జలజీవన్ మిషన్, ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీరు అందించడం, పిఎం కిసాన్ సమ్మాన్ ద్వారా రైతులకు స్వల్పకాలిక రుణాలు అందించడం, పిఎం పోషన్ అభియాన్ ద్వారా పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం, దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ క్రింద పేదరిక నిర్మూలన కార్యక్రమం, పిఎం ఉజ్వల యోజన-పేద కుటుంబాలకు చెందిన మహిళలకు ఉచిత ఎల్‌పిజి కనెక్షన్లు ఇవ్వడం, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన-లబ్ధిదారులకు నెలకు 5 కిలోల ఉచిత ఆహార ధాన్యాలు అందించడం, పిఎం భారతీయ జన ఔషధి పరియోజన-జనరిక్ మందులను చాలా తక్కువ ధరలకు అందించడం, పిఎం స్వామిత్వ-గ్రామాల సర్వే, గ్రామీణ ప్రాంతాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మ్యాపింగ్ తదితర వాటి గురించి వివరించారు. దేశ పౌరుల ప్రయోజనం కోసం, వికసిత్ భారత్ ధార్మికతను సాకారం చేయడానికి, భాగస్వాములు అందరి విస్తృత భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి భారత ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు క్రియాశీల భాగస్వామ్యంతో ప్రభఉత్వ విధానాన్ని అవలంభించడం ద్వారా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచారాన్ని ప్రారంభించారన్నారు. భారత స్వాతంత్ర్య శతాబ్దిని పురస్కరించుకుని 2047 వరకు కొనసాగుతూ రాబోయే 25 సంవత్సరాలను అమృత్‌కాలమని పిలుస్తామని, అమృత్‌కాల్ సమయంలో తీసుకున్న నిర్ణయాలు మరియు చర్యలు భవిష్యత్ సహస్రాబ్ధిపై లోతైన శాశ్వత ప్రభావాన్ని చూపుతాయని పిఎం మోదీ తరచుగా చెప్పారన్నారు.

అమృత్‌కాల్ లక్ష్యం భారతదేశం మరియు భారత పౌరుల శ్రేయస్సు యొక్క కొత్త శిఖరాలను అధిరోహించడమే అన్నారు. అమృత్ కాల్ భారతీయుల జీవితాలను మెరుగుపరచడం మరియు గ్రామాలు, నగరాల మధ్య అభివృద్ధి అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మహిళల నేతృత్వంలో జరగాలన్నది పిఎం మోదీ నిరంతర కృషి అని ఈ దిశలో మరో అడుగు ముందుకు వేసి ప్రధాన మంత్రి మహిళా, కిసాన్ డ్రోన్ కేంద్రాన్ని ప్రారంభించారన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జి) జీవనోపాధి సహాయం కోసం ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునేలా డ్రోన్లను అందిస్తుందన్నారు.

# రాజకీయంగానూ దళితుల అణచివేత

## - టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్రఅధ్యక్షుడు నరసింహ ప్రసాద్ ధ్వజం

**అమరావతి,డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో దళితులపై జగన్‌రెడ్డి కపటప్రేమ చూపిస్తున్నారని, నా ఎస్సీలు ..అని రాగాలుతీయటం తప్ప జగన్‌రెడ్డి దళితులకు చేసింది శూన్యమేనని టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్రఅధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ దుయ్యబట్టారు. నాలుగున్నరేళ్ల జగన్‌పాలనలో దళితులపై జరిగిన దారుణాలే అందుకు నిదర్శనమన్నారు. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం వైకాపా పాలనలో 188 మంది దళితులు ప్రాణాలు కోల్పోయారన్నారు. 637 మంది దళిత మహిళలు అత్యాచారానికి గురైతే, వేల సంఖ్యలో దాడులు జరిగాయన్నారు. దాదాపు రూ.28 వేల కోట్ల ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించిన దళిత ద్రోహి సిఎం అన్నారు. సామాజికంగా, ఆర్థికంగానే కాకుండా రాజకీయంగా కూడ దళితుల్ని జగన్ అణచివేశారన్నారు. నియోజకవర్గాలు మార్చిన 11 మంది ఎమ్మెల్యేల్లో దళితులే ఎక్కువ మంది ఉన్నారన్నారు. ఇతరుల్ని మార్చే ధైర్యం జగన్‌రెడ్డికి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం దళితులకు అమలు చేస్తున్న పథకాలను ఎక్కడా అమలు కాకుండా చేసిన సిఎం జగన్‌రెడ్డి అన్నారు. గతంలో చంద్రబాబు దళితులకోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన విదేశీవిద్య, పెళ్లికానుక, క్రిస్మస్ కాను, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, భూమి కొనుగోలు వంటి పథకాలను రద్దుచేసిన దళిత వ్యతిరేకి జగన్ అనిఅన్నారు. జగన్‌రెడ్డి దళితులపై జరిగే దారుణాల్ని సమర్థిస్తున్నారన్నారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ విద్యుత్ బకాయిల కేసు

## ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలంగాణ చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలకు సంబంధించిన కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని, కోర్టు తీర్పు ఆధారంగా చర్యలు తీసుకుంటామని కేంద్ర విద్యుత్, పునరుత్పాదక శక్తి శాఖ మంత్రి ఆర్.కె.సింగ్ వెల్లడించారు.రాజ్యసభ సభ్యుడ వి.విజయసాయి రెడ్డి చెప్పారు. రాజ్యసభలో మంగళవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జవాబిచ్చారు. విద్యుత్తు బకాయిలు చెల్లింపుపై తెలంగాణకు ఆ రాష్ట్ర హైకోర్టులో అనుకూలంగా వెలువడిన తీర్పును సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్‌పిటిషన్‌ను దాఖలు చేసిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 జూన్ 2నుంచి 2017 జూన్ 10 వరకు ఆంధ్ర ప్రదేశ్ జెన్‌కో ద్వారా తెలంగాణ డిస్కంలకు విద్యుత్ సరఫరా చేసింది. ఈ మేరకు తెలంగాణ చెల్లించాల్సిన 6756.92 కోట్ల రూపాయల బకాయిలను 30 రోజుల్లోగా చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 సెక్షన్ 92లోబడి కేంద్ర ప్రభుత్వం విద్యుత్ మంత్రిత్వ శాఖ 2022 ఆగస్టు 29న ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. ఏపీకి తెలంగాణ చెల్లించాల్సిన 3441.78 కోట్ల రూపాయల అసుల తోపాటు 3315.14 కోట్లు లేట్ పేమంట్ సర్‌ఛార్జీలు రూపంలో చెల్లించాలని కేంద్ర విద్యుత్ శాఖ ఆదేశించామని చెప్పారు. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ 2022 ఆగస్టు 29న ఏపీకి తెలంగాణ చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలపై జారీ చేసిన ఆదేశాలను కొట్టేస్తూ హైకోర్టు 2023 అక్టోబర్ 19న తీర్పు వెలువరించిందని తెలియజేశారు. ఎంబీబీఎస్ విద్యార్ధుల కోసం జాతీయ మెడికల్ కమిషన్ కొత్త బోధన ప్రణాళికకు సంబంధించిన మార్గదర్శకాలను ఈ ఏడాది ఆగస్టు 1న జారీ చేసినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ తెలిపారు. రాజ్యసభలో మంగళవారం ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.


భారత్ డైనమిక్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ)
గచ్చిబౌలి, హైదరాబాద్-500032


రిఫ : BDL/CC/OT/GT/005/2023-24 తేది: 13.12.2023

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
పోటీగా బిడ్డింగ్‌ను ఆహ్వానిస్తూ

| క్ర.సం. | టెండర్ ID | వివరణ | అంచనా రూ.లలో. |
| --- | --- | --- | --- |
| 1. | 65590 | EPC పద్ధతి ద్వారా నాలుగు యూజర్ స్థానాలలో భౌతిక సదుపాయాలు ఏర్పాటు చేయుట | 647.39 కోట్లు |

తదుపరి వివరాల కొరకు https://bdltenders.abcprocure.com, వెబ్‌సైట్ దయచేసి దర్శించండి. డ్యాష్ బోర్డ్‌పై ఆఫ్ లైన్ టెండర్లు ఎంపిక చేసుకోండి. బిడ్స్‌ను ఆన్‌లైన్‌లో మాత్రమే దాఖలు చేయాలి. "ఏ సవరణ అయినా మా ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది మరియు వార్తా పత్రికలలో కాదు."
* బిడ్డర్లు BDL వెబ్‌సైట్ http://172.25.1.64/bdldesign/login.php లో ఆన్‌లైన్ విక్రేత రిజిస్ట్రేషన్ కొరకు వ్యాపారాభివృద్ధికి దరఖాస్తు చేసుకోవలసినదిగా అర్థించడమైనది.
అడిషనల్ జనరల్ మేనేజర్ (Corp Comml)


# సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంపై సిఎస్ సమీక్ష



**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 12, ప్రభాతవార్త :** ఈనెల 29వతేదీ మహాబలిపురంలో జరుగనున్న 31 వ దక్షిణాదిరాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంపై రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి పలుశాఖల కార్యదర్శులు, ముఖ్యకార్య దర్శులు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విజయ వాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈకార్య క్రమంలో గత కౌన్సిల్ సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణ యాలు ఇంకా పరిష్కారం కావాల్సిన అంశాలపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక నడవా, రాష్ట్రరాజధాని ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు, ఆయుష్మాన్ భారత్, తెలంగాణా నుండి రాష్ట్రానికి రావాల్సిన విద్యుత్ బకాయిలు, పౌరసరఫరాల సంస్థకు రావాల్సిన బకాయిలు, కేంద్రం నుండిరావాల్సిన పన్నుల రాయితీలు, పరిశ్రమలకు రావాల్సిన రాయితీలు, డిల్లీలోని ఏపిభవన్ విభజన అంశాలతో పాటు రాష్ట్ర విభజన పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.


NIVARA HOME FINANCE LIMITED nivara
కార్పొరేట్ కార్యాలయం: నం.22, 23, 24, 25/101/3, 3వ అంతస్తు, BNR కాంప్లెక్స్, శ్రీ రామా లేఅవుట్, J P నగర్, 7వ ఫేజ్, RBI లేఅవుట్ ఎదుట, బెంగళూరు, కర్నాటక-560078.

స్వాధీనతా ప్రకటన అనుబంధం IV (నిబంధన 8(1) చూడండి) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారులైన నివారా హోం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అక్టోబరు 3, 2023 తేదీన ఈ క్రింది వారికి డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. రుణగ్రహీత శ్రీ బషీర్ షేక్ మరియు సహరుణగ్రహీతలు నాగుల్ మీరా షేక్, దరియాబీ షేక్, అన్వర్ భాషా షేక్‌లకు నోటీస్‌లో పేర్కొన్న రుణమొత్తాన్ని రూ.5,46,662/- (రూపాయలు ఐదు లక్షల నలభై ఆరు వేల ఆరువందల అరవై రెండు మాత్రమే) 28.09.2023 నాటికి, 29.09.2023 నుండి సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో పూర్తి చెల్లింపు వరకు సదరు నోటీస్ యొక్క తేదీ నుండి 60 రోజులు (అరవై రోజులు)లోపుగా చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసినారు.
ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత మరియు సహరుణగ్రహీతలు విఫలమైనందున, రుణగ్రహీత మరియు సహరుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీస్‌లో ప్రకటించునది ఏమనగా దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 సెక్షన్ 13(4) 2023 డిసెంబర్ 7వ తేదీన పేర్కొన్న నిబంధన 9తో చదువబడే అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని 7వ రోజు డిసెంబరు యొక్క సంవత్సరం 2023న స్వాధీనం చేసుకొన్నారని తెలియచేయుడమైనది.
రుణగ్రహీత మరియు సహరుణగ్రహీతలకు ప్రత్యేకంగాను మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఇట్టి ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. మరియు అట్లు చేసినచో నివారా హోం ఫైనాన్స్ లిమిటెడ్‌కు రుణమొత్తం రూ.5,46,662/- (రూపాయలు ఐదు లక్షల నలభై ఆరు వేల ఆరువందల అరవై రెండు మాత్రమే) 28.09.2023 నాటికి, మొత్తానికి 29.09.2023 నుండి సంవత్సరానికి 18% తదుపరి వడ్డీ చార్జీకిలోబడి అన్ని ధరలు, చార్జీలు మరియు ఖర్చులు పూర్తి చెల్లింపు వరకు చెల్లించవలసి వుంటుంది.
స్థిరాస్తి యొక్క వివరణ : గుంటూరు జిల్లా, పెదకాకాని గ్రామ పంచాయతీ ఏరియా పెదకాకాని గ్రామం ఇం.నం.832/2 మరియు 9-04cts యొక్క విస్తీర్ణం ఇం.నం.11-7 అతి దగ్గర, 66 చ.గజాల యొక్క విస్తీర్ణం ఏదైతే దక్షిణం వైపు 39 చ.గజాలు వున్నది ఆ ఆస్తి యొక్క అది మొత్తం అంతా. సరిహద్దులు : తూర్పుచే : పంచాయతీ బజార్ 19'-00, పడమరచే : షేక్ ఖాజాబిలున్ యొక్క ఆస్తి మరియు ఇతరుడు 19'-00, ఉత్తరంచే : షేక్ గోసీ యొక్క పేరిట దాతచే కానుక ఇవ్వబడిన స్థలం 18'-06" దక్షిణం : జాయింట్ బజార్ 18'-06".
ప్రదేశం : గుంటూరు, తేది: 13.12.2023 సం/- అధీకృత అధికారి-నివారా హోం ఫైనాన్స్ లిమిటెడ్

# ఆలయాల్లో కార్తీక వెలుగులు

వినుకొండ, డిసెంబర్12, ప్రభాతవార్త: పట్టణంలోని ఆగాబావి బజారులోని శ్రీ రామాలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. 4 వేల ఒత్తులతో శివలింగార్చన



దీపార్చన చేశారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిత్రకారుడు ప్రసాద్ రూపకల్పనలో శివలింగాకారాన్ని తయారు చేయడం జరిగింది.

## వైకాపా నేతల మూకుమ్మడి రాజీనామా

రేపల్లె, డిసెంబర్ 12, ప్రభాతవార్త : రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కర్తగా డాక్టర్ ఈవూరి గణేష్‌ని నియమించినట్లుగా ప్రకటనలు రావటంతో రేపల్లె నియోజకవర్గంలోని వైయస్ఆర్‌సిపి నాయకులంతా మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నామని రేపల్లె పట్టణ వైసిపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, నగరం ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్యలు తెలియచేశారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో రేపల్లె, రేపల్లెరూరల్, నగరం, నిజాపట్నం, చెరుకుపల్లి మండలాలకు చెందిన 150




మంది, వివిధ స్థాయిలలో ఉన్న నాయకులు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. పార్టీ సభ్యత్వానికి, తమ పదవులకు రాజీనామా చేసినట్లు వారు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 14 సంవత్సరాలుగా మోపిదేవి వెంకటరమణారావు సారథ్యంలో వైయస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీకి పనిచేస్తున్నామని, ఈ నెల 11వ తేదీ రేపల్లె నియోజకవర్గ సమన్వయ కర్తను మారిచినట్లు అధిష్టానం ప్రకటించటంతో వైసిపి నాయకులు మనస్తాపానికి గురయ్యారన్నారు. మోపిదేవి వెంకటరమణారావుకు సంఘీభావంగా రేపల్లె నియోజకవ్గ సభ్యులను నాలుగు మండలాల మండల పరిషత్ అధ్యక్షులు, జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులు, రేపల్లె మున్సిప్ చైర్మన్, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పార్టీలలో ఉన్న అన్ని పదవులకు రాజీనామా చేసినట్లు వారు తెలియచేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమన్వయకర్తగా మోపిదేవి వెంకటరమణారావును నియమించాలని లేనిపక్షంలో పార్టీలో మేము ఎవరం పనిచేయమని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమలో మాజీ జెడ్పిటిసి ప్రసాదం వాసుదేవ, నాయకులు పికెవి గుప్తా, జి.ప్రశాంత్‌కుమార్, కట్టా మంగా, సుబ్బయ్య, మట్టిదివాకరరత్న ప్రసాద్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## వేడుకగా కార్తీక వన సమారాధన

గుంటూరు విద్య, డిసెంబర్ 11, ప్రభాతవార్త : యూనివర్సిటీ ఎదురుగా ఉన్న మామిడితోటలో ఎల్ఐసి ఏజెంట్స్(706 బ్రాంచ్)కార్తీక వనసమారాధనలో భాగంగా వనభోజనాల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఆటల పోటీలు, లేడిస్ మ్యూజికల్ చైర్, పిల్లల మ్యూజికల్ చైర్, తంబోలా గేమ్, అంతాక్షరి, సరదా సరదా గేమ్‌లు నిర్వహించారు. విజేతలకు ప్రతి గేమ్‌లో మొదటి, రెండవ, మూడో బహుమతులను అందజేశారు. సంవత్సరానికి ఒకసారి జరిగే బ్రాంచ్ ఏజెంట్ల పండుగను ఏజెంట్స్ బందుమిత్రులు ఎంతో ఆనందోత్సహాల మధ్య జరుపుకున్నారు. లియాఫి టీమ్ సిఏబి గుంటూరు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వివిధ ఎల్ఐసీ బ్రాంచ్‌లకు చెందిన ఏజెంటుస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ శ్రీనివాస్, క్లియబ్రాంచ్ మేనేజర్ రఘురామ్, బ్రాంచ్ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, కార్యదర్శి షేక్ ఖాశింవలి, కోశాధికారి గోవిందు శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు పలనాటి భావన్నారాయణ, మాజీ కార్యదర్శి మాజీ అధ్యక్షులు గుంటూరు పరిశుద్దరావు, సిహెచ్ వెంకటేశ్వరరావు, జయప్రకాష్, చింపారెడ్డి, కెహెచ్‌వి సతీష్, యామిని, సుమతి, సాహిద్, ఎండి ఇలియాస్ అహ్మద్, పి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## లివర్ వ్యాధుల నిర్ధారణ ఉచిత పరీక్షలు

గుంటూరు విద్య, డిసెంబర్ 11, ప్రభాతవార్త : స్థానిక గుంటూరువారితోటలోని కేర్‌వెల్ హాస్పటల్ గుంటూరు పరిసర ప్రాంతాల్లో పేదలకు లివర్ సమస్యలపై ఉచితవైద్య శిబిరాలు ఏర్పాటు చేసి



సేవలు చేస్తున్నట్లు డయాబెటాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ ప్రముఖ డాక్టర్ నాగూర్ భాష హాస్పటల్ ఆవరణలో జరిగిన వైద్య శిబిరంలోపాల్గొని ప్రసంగించారు. వైద్య శిబిరం ఏర్పాటుచేసి పేదలకు సేవలు అందించిన కేర్‌వెల్ హాస్పటల్‌కు పేషంట్స్ కృతజ్ఞతలు తెలపగా దాదాపుగా ఒక్కో పేషంట్‌కు సుమారు రూ.10వేల విలువ చేసే ఫైబ్రో స్కాన్ ద్వారా వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు 70మంది వరకు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని పేదలు ఉపయోగించుకున్నందుకు సంతోషంగా ఉందని కేర్‌వెల్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక గౌస్ భాష తెలిపారు. కొద్దిరోజుల్లో మరో వైద్య శిబిరం ఏర్పాటుచేసేది ఎప్పుడో తెలియ చేస్తామని తెలిపారు.

## విద్యార్థులు విద్యాభివృద్ధి సాధించాలి

గుంటూరు విద్య, డిసెంబర్ 12, ప్రభాతవార్త : విద్యార్థులు ఒకరి అభిప్రాయాలను మరొకరు షేర్ చేసుకుంటూ, ఆయా సబ్జెక్టుల్లో బేసిక్స్ పట్ల అవగాహన కలిగి విద్యాభివృద్ధి సాధించాలని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏ.శ్రావణ్‌బాబు అన్నారు. హిందూ ఫార్మసీ కళాశాల్లో సోమవారం బి ఫార్మసీ తదితర కోర్సుల ప్రథమ సంవత్సర తరగతులు ప్రారంభం సందర్భంగా జరిగిన కార్యక్రమానికి శ్రావణ్‌బాబు ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్‌బాబు మాట్లాడుతూ హిందూ



ఫార్మసీ కళాశాల క్రమశిక్షణకు మారుపేరని ఇలాంటి కళాశాల్లో ఫార్మసి కోర్సులన అభ్యసించడానికి సీటు లభ్యం కావడం ఎంతో అదృష్టమన్నారు. జీవితానికి క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, పెద్దల పట్ల గౌరవభావాన్ని చూపుతూ క్రమశిక్షణతో గురువుల పట్ల విధేయత కలిగి విద్య నభ్యసించినప్పుడు అయా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రావణ బాబు పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాపరంగా కావలసిన మొత్తం మౌలిక వసతులు కళాశాల్లో ఉన్నాయన్నారు. కళాశాల కార్యదర్శి మధుసూదన్‌రావు, కళాశాల గౌరవాధ్యక్షులు డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు వైపు పయనించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి.నాగభూషణం, వైస్ ప్రినిస్పాల్ కె.రవికుమార్, ఫార్మా డి. డైరెక్టర్ వి.సీతారామయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జువాలజీలో పిహెచ్‌డి ప్రదానం



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 12, ప్రభాతవార్త : వర్సిటీలోని జువాలజి విభాగంలో పరిశోధన చేసినందుకు పులి రత్నశేఖర్‌కు పిహెచ్‌డి డిగ్రీని ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు. ప్రొఫెసర్ ఎం.జగదీష్ నాయక్ పరిశోధన పర్యవేక్షణలో రత్నశేఖర్ పిహెచ్‌డి పూర్తి చేశారని కిరణ్మయి తెలిపారు.

## ఘనంగా తొగట వీర క్షత్రియ సేవా సంఘం కార్తీక వన సమారాధన

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త : శ్రీచౌడేశ్వరీ మాత అనుగ్రహంతో తొగట వీర క్షత్రియులు విద్య, సామాజిక, రాజకీయ పరంగా అభివృద్ధి చెందుతూ సఖ్యతతో మెలగాలని కుల గురువులు శ్రీ దివ్యజ్ఞాన జ్ఞానానంద స్వామి అనుగ్రహ భాషణం చేశారు. మంగళవారం కార్తీక మాసం



ముగింపు సందర్భంగా శ్రీ చౌడేశ్వరీ తొగట వీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అగ్రహారం శ్రీరామనామ క్షేత్రంలో తొగట వీర క్షత్రియ కుటుంబాల వన సమారాధన, ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. శ్రీ జ్ఞానానంద గిరిస్వామి ఆధ్వర్యం లో శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి కలశపూజ వీర క్షత్రియ సమాజానికి గురు సందేశం అందజేశారు. ఆటల పోటీలు, యోగ, నృత్య ప్రదర్శనలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి కృష్ణమూర్తి, కోశాధికారి నరమాల శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు అనంత మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి పూజల అర్జున్, గౌరవాధ్యక్షులు డాక్టర్ నలమాల భాస్కరరావు, వెనిగళ్ళ కోటేశ్వరరావు, గౌరవ సలహాదారులు కలగిరి నాగేశ్వరరావు, కనిగిరి రామారావు, బత్తుల మోహన్‌రావు, మహిళా అధ్యక్షురాలు మాదాసు ఉషారాణి, గుండిగ అంథోనిబాబు, పట్టెం రమణయ్య, మడకా రంగయ్య, పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

## ర్యాగింగ్ నిషేధం కరపత్రాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు12, ప్రభాతవార్త: వర్సిటీలో ర్యాగింగ్ పూర్తిగా నిషేదించబడిందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. ర్యాగింగ్ లేని యూనివర్సిటీగా ఏఎన్‌యు నిలుస్తుందని పేర్కొన్నారు. వర్సిటీలోని యాంటీ ర్యాగింగ్ కమిటీ రూపొందించిన కరపత్రాలను మంగళవారం వీసి విడుదల చేశారు. ఈ సందర్భంగా



వీసి మాట్లాడుతూ బోదన, పరిశోధన రంగాలకు వర్సిటీ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ కె.సునీత, రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, నూటా అధ్యక్షుడు డాక్టర్ బట్టు నాగరాజు, బాలబాలికల వసతిగృహాల ఛీఫ్ వార్డెన్‌లు ఆచార్య నాగరాజు, ఆచార్య వెంకటరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు పట్టని మొద్దునిద్రలో జగన్ సర్కారు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్12, ప్రభాతవార్త: తుఫాను బాధిత రైతుల కష్టాలు పట్టని మొద్దునిద్రలో జగన్ సర్కార్ ఉందని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలో తుఫాను వల్ల నష్టపోయిన పంట పొలాలను టిడిపి రాష్ట్ర బృందం నాయకులు గుంటుపల్లి నాగేశ్వరరావు, దాసరి ఉషారాణి, చౌట శ్రీనివాసరావులతో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్ర నటిస్తున్న జగన్‌రెడ్డికి తుఫాను బాధితుల కష్టాలు తెలియచేయడానికే చంద్రబాబు ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర బృందంతో కలిసి పంట నష్టాలను అంచనా వేసేందుకు పర్యటిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రాథమిక అంచనాల ప్రకారం 22లక్షల ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని ప్రత్తిపాటి అన్నారు. రైతుకు భరోసా కల్పించి ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం ఇప్పించేందుకే వచ్చామని ప్రత్తిపాటి అన్నారు. అన్నదాత కష్టాలలో ఉంటే దెబ్బతిన్న పంటల పరిశీలనకు చంద్రబాబు షెడ్యూల్ ప్రకటించిన తరువాత కదిలిన జగన్‌రెడ్డికి అసలు మనస్సాక్షి ఉందా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. అప్పుడు కూడా ఎక్కడా కూడా పొలాల్లోకి దిగిన దాఖలాలు లేవన్నారు. కాలికి మట్టి అంటకుండా తిరిగితే రైతుల సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రత్తిపాటి మండిపడ్డారు. ఒకప్రక్క రైతులు తుఫాను వల్ల నష్టపోయి నిద్రలేని రాత్రులు గడుపుతుంటే జగన్‌కు మాత్రం ఎవరిని ఎక్కడికి మార్చాలి, ఏపార్టీ నుంచి ఎవరిని లాక్కోవాలన్న ధ్యాస తప్ప మరొకటి లేకపోవడం అత్యంత దుర్మార్గమని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. రైతులు సర్వం కోల్పోయి దిక్కులేని పరిస్థితులలో ఉంటే ఇప్పటివరకు ఏ పంటకు ఎంత నష్టపరిహారం ఇస్తారో ప్రకటనే చేయలేదని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్‌పుట్ సబ్సిడి, ఈ క్రాఫింగ్ ఎంత బుక్‌చేశారో కూడా చెప్పడం లేదన్నారు. పంట నష్టపరిహారాలను సంక్రాంతి లోపు చెల్లిస్తామని చెబుతున్నారని, ఈ లోపు జనవరి 20 తర్వాత ఎన్నికల షెడ్యూల్ వచ్చి జగన్‌రెడ్డి తప్పించుకునే అవకాశం ఉందన్నారు. కాబట్టి తక్షణమే రైతులకు నష్టపరిహారం ప్రకటించాలని, తడిచిన ధాన్యం, మిరప కొనుగోలు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. మానుకొండవారి పాలెంలో తడిచిన మిరప, శనగ, పొగాకు, వరి కల్లాలను పంటలను పరిశీలించి రైతలను అడిగి పంట నష్టం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



**వైకాపాలో అభ్యర్థుల మార్పుపై ప్రత్తిపాటి వ్యాఖ్యలు:** అభ్యర్దులను మార్చినంతమాత్రాన అభ్యర్దులు చేసిన అవినీతి, దుర్మార్గాలు ఎక్కడికిపోవని మాజీమంత్రి ప్రత్తిపాటి అన్నారు. నియోజకవర్గంలో వైకాపా మంత్రి విడదల రజిని చేసిన అవినీతి, దుర్మార్గాలను ప్రజలు ఎప్పటికి మర్చిపోరన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎడుగురు అభ్యర్దులను మార్చారని, వైకాపాని, సిఎం జగన్‌రెడ్డిని కాపాడలేమని అర్ధమైన తర్వాతే వారిని అధికారంలోకి తీసుకువచ్చిన పికే బృందం వెళ్లిపోయిందన్నారు. చివరకు వైకాపాలో ఉన్నవారిని కూడా కాపాడలేని పరిస్థితి వచ్చిందన్నారు. టిడిపిపై, చంద్రబాబుపై కేసులు పెట్టిన ఆళ్ల రామకృష్ణారెడ్డి కూడా బయటకు వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. చివరకు ఆ పార్టీ నాయకులు కూడా జగన్‌రెడ్డిని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలంతా తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఎప్పుడు ఎర్పడుతుందా అని, పోయిన రాష్ట్ర ప్రతిష్టను తిరిగి ఎలా పొందగలం అని ఎదురుచూస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపుతోనే ఈ ప్రభుత్వం అంతానికి కూడా కౌంట్‌డౌన్ కాబోతుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

## ఈజిప్ట్ యూనివర్సిటీతో అంబేద్కర్ చైర్ ఎంఓయు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు12, ప్రభాతవార్త: ఈజిప్ట్ రాజధాని కైరోలో ఉన్న హెల్వాన్ యూనివర్సిటీతో ఏఎన్‌యులోని డాక్టర్ అంబేద్కర్ చైర్ ఎంఓయు కుదుర్చుకుంది.



ఎంఓయు పత్రాలను హెల్వాన్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ సయీద్ కండిల్ నుంచి వర్సిటీకి అందాయి. వాటిని అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్‌లు వీసి ప్రొఫెసర్ రాజశేఖర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వీసి రాజశేఖర్ మాట్లాడుతూ ఈజిప్ట్ యూనివర్సిటీతో ఎంఓయు చేసుకోవడం వర్సిటీ ప్రతిష్టను ఇనుమడింపచేస్తుందన్నారు. ఎంఓయులో బోదన, పరిశోధన, సాంస్కృతిక రంగాలలో రెండు యూనివర్సిటీలు పరస్పరం సహాయ సహకారాలు అందించుకోనున్నాయని వివరించారు. అలాగే ఫ్యాకల్టీ ఎక్సేంజ్, సదస్సుల నిర్వహణ, పరిశోధన ప్రాజెక్టులు, పీహెచ్‌డిల పర్యవేక్షణ వంటి అంశాలు సహకారం అందించుకుంటూ ముందుకుసాగుతాయన్నారు. ఈ సందర్భంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి.అనిత తదితరులు పాల్గొన్నారు.

## డిప్లమో జర్నలిజం ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు12, ప్రభాతవార్త: ఏఎన్‌యు-ఏపి ప్రెస్ అకాడమీలు సంయుక్తంగా నిర్వహించిన డిప్లమో ఇన్ జర్నలిజం 6నెలల కోర్సు ఫలితాలను మంగళవారం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్, ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ వర్సిటీతో ఉన్న ఎంఓయులో భాగంగా జర్నలిజంలో డిప్లమో కోర్సులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కోర్సులను ప్రెస్ అకాడమీ నిర్వహించగా, పరీక్షలు, ఫలితాలు విడుదల వంటి వాటిని ఏఎన్‌యు సహకారంతో జరిగాయన్నారు. జర్నలిజంతో మెండుగా ఉపాది అవకాశాలు ఉన్నాయని, వేగంగా జర్నలిజం వృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ డిప్లమో కోర్సులో 302మంది ప్రవేశాలు పొందగా 228మంది పరీక్షలకు హాజరయ్యారని వారిలో 178మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ప్రెస్ అకాడమీ కార్యక్రమాలకు వీసి అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి.అనిత, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎల్ ఉదయకుమార్, జర్నలిజం అధ్యాపకులు డాక్టర్ మధుబాబు, డాక్టర్ మాణిక్యరావు, సిఇ నర్సారెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు, ప్రెస్ అకాడమీ అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారుల కేరింతలతో బాలోత్సవ్

పెదకాకాని, డిసెంబర్12ప్రభాతవార్త: వివిఐటి కళాశాల నందు చిన్నారుల కేరింతలతో రెండువరోజు కోలాహలంగాబాలోత్సవ్ సాగాయి. బాలోత్సవ్ నందు నూతనంగా ప్రవేశపెట్టిన శాస్త్రసాంకేతిక అంశాలలో భాగంగా డిపార్టెమెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ అఫ్ ఇండియావారి



సహకారంతో నిర్వహించిన సైన్స్‌ప్రయోగశాలపోటీలను ఆంధ్రప్రదేశ్ నాన్ తెలుగురెసిడెన్స్ సొసైటీ అధ్యక్షుడు మెడపాటి వెంకట్‌ప్రారంభించారు. ఈ పోటీలనందు 250మంది విద్యార్థులు సామాజిక ఆంశాల కలయికతో రూపొందించిన 60శాస్త్రసాంకేతిక ప్రయోగాలు అకట్టుకున్నాయి. రెండువ రోజు పెద్దమొత్తంలో సందర్శకులు హజరుకావడంతో బాలోత్సవ్ ప్రాంగణం సందడిగా మారింది. 280పాఠశాలలనుండి4000మంది విద్యార్థులుపోటీలలో పాల్గొన్నారు. పోటీలలో భాగంగా జానపద నృత్యాలు, నాటికలు, సంగీతం తదితరం అంశాలువీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 350జానపద నృత్యాలు వేదికల వద్ద సందడిగా సాగయి. విద్యార్థుల ప్రదర్శించిన నాటికలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు మంచిని అలవరుచుకోవాలనిచెడుకుదూరంగా ఉండాలంటూ బుద్ధికికాపలా అవసరం అంటూ రనఝరి మండలి పొన్నూరు వారిచే ప్రదర్శించిన కాసలానాటిక విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను విశేషంగా అకట్టుకున్నాయి.



## అలరించిన శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం నెలవారి కార్యక్రమాల్లో భాగంగా ప్రధాన కార్యదర్శి నేతి విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీత్యాగరాజస్వామి కళావేదికగా విద్వాన్ కృష్ణ రామ రత్తినం, ఆస్ట్రేలియా వారి శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి జరిగింది. కచేరిలో త్యాగరాజ, ముత్తుస్వామి దీక్షితార్ వంటి పలు వాగ్గేయకార కీర్తనలను




శ్రావ్యంగా ఆలాపించి సంగీతాభిమానులను అలరించారు. వయోలిన్‌పై ఆర్.దినకర్, మృదంగంపై పి.జయభాస్కర్, ఘటంపై లక్ష్మీ శంకర్ లు చక్కటి వాయిద్య సహకారం అందించారు. ఉపాధ్యక్షులు ఎస్.గిరిజాశంకర్, కార్యదర్శి వల్లూరి కిషోర్ కళాకారులను సత్కరించారు.

## 16న జిల్లా అథ్లెటిక్స్ పోటీలు

గుంటూరు స్పోర్ట్స్, డిసెంబర్ 12, ప్రభాతవార్త : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 16న స్థానిక బి.ఆర్.స్టేడియంలో అండర్-12,14,16బాలబాలికల జిల్లా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తునట్లు సంఘం కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఈనెల 16ఉదయం 9గంటలకు బి.ఆర్.స్టేడియంలో వయస్సు దృవీకరణ పత్రం, ఆధార్‌కార్డుతో రిపోర్టు చేయాలని కోరారు. ఈ పోటీల్లో 60,100,300మీటర్ల పరుగు, 400మీటర్ల రీలె, లాంగ్‌జంప్ పోటీలు నిర్వహిస్తారని తెలిపారు.

## వైభవంగా శ్రీరామలింగేశ్వరస్వామి కళ్యాణం



గుంటూరు కల్చరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త : స్థానిక మల్లారెడ్డి నగర్ అయ్యప్పస్వామి దేవాలయంలో కార్తీకమాస చివరి సోమవారం మరియు మాసశివరాత్రి సందర్భంగా ఎంకేఆర్ ఫౌండేషన్స్ చైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉదయం శ్రీ రామలింగేశ్వరస్వామికి, పర్వతవర్థిని అమ్మవారికి విశేషాభిషేకార్చనలు, సాయంత్రం పర్వతవర్థిని సమేత శ్రీరామలింగేశ్వరస్వామి వార్ల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. రుత్విక్కులు చంద్రశేఖర శర్మ వారి బృందం కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. మహాహారతి అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలను అందజేశారు. కార్తీకమాసం సందర్భంగా భక్తులతు కార్తీక దీపాలను వెలిగించి స్వామివారిని సేవించుకున్నారు.



**గుంటూరు విద్యానగర్‌లోని శ్రీసాయినాథ సన్నిధానంలో కార్తీకమాసం సహస్ర లింగార్చన, దీపోత్సవం**

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి



పెదకాకాని, డిసెంబర్12ప్రభాతవార్త: మండలకేంద్రమైన పెదకాకాని సెంటర్లో మంగళవారం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సమ్మెను నిర్వహించారు. ఎపి అంగన్వాడి మరియు హెల్పర్స్ యూనియన్ రాష్ట్రకమిటి ఆదేశాల మేరకు ఈసమ్మెను నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లాకార్యదర్శి నన్నపనేని శివాజీ తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడిలకు కనీసవేతన ఇవ్వాలని అన్నారు. అంగన్వాడిల సమ్మెకు తెలుగుదేశం మండలఅధ్యక్షుడు వలివేటిమురళికృష్ణ సంఘీభావం తెలిపి తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే అంగన్వాడిల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. తెలుగుదేశంగ్రామ అధ్యక్షుడు కె.మలిఖార్జునరావు, మధు, చిట్టిబాబు, విజయబాబు, యహోన్, బి.సాంబయ్య, కె.సత్యనారాయణ, వి.శివయ్య, ఎస్.నీలాంబరం పాల్గొన్నారు.

## షేక్ మహ్మద్ మీరాకు మర్రి రాజశేఖర్ నివాళి



చిలకలూరిపేట, డిసెంబర్12, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన వైసిపి నాయకుడు షేక్ అల్లీమియా సోదరుడు షేక్ మహ్మద్ మీరా మరణించారు. కాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మంగళవారం వారి నివాసానికి వెళ్లి మీరా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ అల్లీమియా, సోమేపల్లి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట వైకాపా ఇన్‌చార్జిగా మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, డిసెంబర్12, ప్రభాతవార్త: వైఎస్ఆర్‌సిపి చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా మల్లెల రాజేష్ నాయుడును నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆయనకు నియమక ఉత్తర్వులను అందచేశారు. మల్లెల రాజేష్ నాయుడు నియామకం పట్ల వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ నరసరావుపేట సెంటర్‌లో బాణాసంచా కాల్చి అభినందనలు తెలియచేశారు.

## కొనసాగుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటీన్ సేవలు

చిలకలూరిపేట, డిసెంబర్11, ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటిన్ ద్వారా ఎంతోమంది పేదలకు, యాచకులకు, కార్మికులకు ప్రతి రోజు పరిశుభ్రమైన,



రుచికరమైన భోజనం అందిస్తూ వారి కడుపు నింపుతున్నారు. మంగళవారం కళ్యాణి సెంటర్‌లో పేదలకు, కార్మికులకు, యాచకులకు మంచి రుచికరమైన భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో షేక్ కరిమ్, ఉమర్, ఖాజా, ఉదయ్‌శంకర్‌సింగ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు తదితర టిడిపి నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని తమ సేవలను అందించారు.

## వివిధ పార్టీల నేతలతో ఓటరు నమోదు అధికారి సమావేశం

చిలకలూరిపేట, డిసెంబర్12, ప్రభాతవార్త: స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నేతలతో ఓటరు నమోదు అధికారి జి వసంతబాబు



సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నవంబర్6వ తేదీనుండి డిసెంబర్11వతేది వరకు జరిగిన ఓటరు జాబితా ధరఖాస్తులు, మరియు అభ్యంతరములు, చేర్పులు, తొలగింపులు, సవరణల గురించి సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీ నేతలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు తహసిల్దార్‌లు, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, వివిధ రాజకీయపార్టీల తరుపున పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీల ప్రదర్శన

చిలకలూరిపేట, డిసెంబర్12, ప్రభాతవార్త: పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్స్, మరియు సహయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహిళలు పెద్దఎత్తున ర్యాలి నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్దనున్న అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్



విగ్రహలకు వినతిపత్రాలు అందించి తమ నిరసనలు తెలియచేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు సావిత్రమ్మ మాట్లాడుతూ తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్ల మరియు సహయకుల యూనియన్ కార్యదర్శి కె రమాదేవి, సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, సెక్టార్ రీడర్లు, అంగన్‌వాడీలు హెల్పర్లు, ఆయాలు, టి ప్రతాప్‌కుమార్ తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు



యడ్లపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త : కార్తీక అమావాస్య సందర్భంగా మంగళవారం మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని సొలస గ్రామంలోని బ్రహ్మంగారి అలయంలో శ్రీభూసమేత రంగనాయకస్వామి దేవస్థానంలో కార్తీక మాసం చివరిరోజు సందర్భంగా మహాశివునికి ప్రత్యేక అలంకరణ చేసి దీపార్చన చేశారు. అయా ప్రాంగణంలో రంగవల్లులు, రంగురంగుల పూలు వివిధ అకారాల్లో ఏర్పాటు చేసి వాటి మధ్య దీపాలను అలకంరించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు భారీగా పాల్గొన్నారు.

## 'పొరపాట్లు జరగకుండా పూర్తి జాబితా సిద్ధం చేయండి'


యడ్లపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త : ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలు సిద్దంచేసే సమయంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా పూర్తిస్థాయిలో తుదిజాబితాలను సిద్దంచేయాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి జి వసంతబాబు పేర్గొన్నారు. యడ్లపాడు గ్రామంలోని ఒకటో గ్రామ సచివాలయంలో ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై తహశీల్దార్ వైవిబి కుటుంబరావుతో కలిసి బీఎల్‌వోలకు



సమీక్షా సమావేశం నిర్వహించారు. బీఎల్‌వోలు అనుసరించాల్సిన మార్గదర్శకాలు, విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితా ప్రక్రియలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ప్రతి ఎన్నికల కమీషన్ పరిశీలిస్తుందని అందరూ జాగ్రత్త వహించాలన్నారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపులో పారదర్శకం విధానాలు పాటించాలని, ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చే ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారం చూపాలని అదేశించారు. పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఓటర్ల జాబితాలలో తప్పులు దొర్లితే విఆర్వోలే బాధ్యత తీసుకోవల్సి ఉంటుందని హెచ్చరించారు.

## కరీమ్ బాషాను అభినందించిన కన్నా

సత్తెనపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త : జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో సత్తెనపల్లికి చెందిన షేక్.కరీమ్‌బాషా రజిత పతకం సాధించారు. విజేతగా నిలిచిన కరీమ్‌బాషాను మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగుళూరులో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఏపి తరపున కరీమ్‌బాషా



పాల్గొన్నారని తెలిపారు. 66 కేజీల విభాగంలో 122.5 కేజీల బరువును ఆయన ఎత్తి రజిత పతకాన్ని కైవసం చేసుకున్నారని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ పసుపులేటి సురేష్, అధ్యక్షులు జిమ్ము రాజు, షేక్.వలి, ఎస్.మణిరత్నం పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఆడుదాం ఆంధ్రా పోటీల్లో యువత భాగస్వాములు కావాలి : కలెక్టర్



నరసరావుపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా పోటీలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. బుధవారంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని మరో రెండు మూడు రోజులు పొడిగిస్తామన్నారు. మంగళవారం ఆయన స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే క్రికెట్‌కు సంబంధించి 34 వేల మందికి పైగా, బ్యాడ్మింటన్‌లో 7400లకు పైగా, వాలీబాల్‌కు 12 వేల మందికి పైగా, కబడ్డీ, ఖోఖోలోనూ పురుషులు 71 శాతానికి పైగా, మహిళలు 21 శాతానికి పైగా రిజిస్ట్రర్ చేసుకోవడం జరిగిందన్నారు. ఆడుదాం ఆంధ్రా వివరాల కోసం 1902 నెంబర్‌ను సంప్రదించవచ్చున్నారు. తుఫాన్ కారణంతో కొంత ఆలస్యం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో పిఎస్‌లు, మండలస్థాయిలో ఎంపిడివోలు, జిల్లా స్థాయిలో జేసి నోడల్ ఆఫీసర్లుగా ఉంటారన్నారు. నియోజకవర్గ స్థాయిలో 35 వేల నుండి 10 వేల వరకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, రాష్ట్రస్థాయిలో రూ.5 లక్షల నుండి రూ.2 లక్షల వరకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. 15300 కిట్లు ఇప్పటికే జిల్లాకు చేరాయని, 538 సచివాలయాలు, 25 మండలాల్లో పోటీలు జరుగుతున్నట్లు తెలిపారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఆరోగ్యవంతమైన సమాజం కొరకు సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా భాగస్వాములు కావాలని కలెక్టర్ శివశంకర్ పిలుపునిచ్చారు.

## బాధితులకు ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆర్థికసాయం

నరసరావుపేట, డిసెంబర్ 12ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా నిత్యావసర సరుకులు, వంద కిలోలు బియ్యం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి



మాట్లాడుతూ ఈ నెల 11వతేదీన విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఫణికుమార్ అనే వారి ఇల్లు పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. సమాచారం తెలుసుకొని తహశీల్దార్, ఆర్.ఐ. తదితరులకు సంఘటనా స్థలాన్ని సందర్శించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రభుత్వం తరపున వారికి ఆర్థిక సహాయంతో పాటు అవకాశం ఉన్న మేరకు అండగా నిలుస్తామన్నారు. తక్షణ సహాయం కింద రూ.25 వేలు నగదు, సరుకులను అందజేశారు. అదే విధంగా వారికి ఇంటి పట్టాను అందించినట్లు తెలిపారు. జరిగిన సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, పార్టీ నాయకులు రామిశెట్టి కొండా తదితరులు పాల్గొన్నారు.

## విక్టరీ కళాశాల జట్టు ప్రథమం

నరసరావుపేట, డిసెంబర్ 12ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల ఖోఖో పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో విజేతగా ప్రథమస్థానంలో విక్టరీ డిగ్రీ



కళాశాల జట్టు నిలిచింది. యూనివర్శిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఒద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్లు మైనీడి శ్రీనివాసరావు, యేరువ కోటిరెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, పి.డి.కృష్ణంరాజు క్రీడాకారులను అభినందించారు. యూనివర్శిటీ జట్టులో కళాశాలకు చెందిన పి.సైదారావు, ఎం.అవినాష్, పి.అశోక్, ప్రతాప్, ఎం.రామకృష్ణ, కె.రమేష్ తదితరులు ఉన్నట్లు వారు తెలిపారు.

## ఘనంగా సినిమా పాటల పోటీలు

నరసరావుపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త : నరసరావుపేట కళావేదిక సుషీల్ మీడియా ఎంటర్‌టైన్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో పాటల పోటీలను నిర్వహించారు. మాస్టరీ మెలోడీస్ పేరుతో ఈ కార్యక్రమాన్ని స్థానిక టౌన్‌హాల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివరాలను గాయకులు డాక్టర్ బి.ఆర్. సుషీల్‌కుమార్ తెలియజేశారు. కళావేదిక అధ్యక్షులు అయ్యప్పరాజు, పొన్నపాటి ఈశ్వరరెడ్డి తదితరులు తమకు సహకారం అందించారని తెలిపారు. ఘంటసాల 101వ జయంతిని



పురస్కరించుకొని ఈ కార్యక్రమం జరిగినట్లు తెలియజేశారు. తమతో పాటు రసూల్, సుధాకర్, ఒగూరి నాగేశ్వరరావు, సత్యనారాయణ, శివలీలా, భారతీ, విష్ణుప్రియ, రంజిత్, వెంకటేశ్వర శాస్త్రీ, సాయికృష్ణ పాటలను ఆలపించినట్లు తెలియజేశారు. తొలుత ఘంటసాల విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన తెలుగు చలనచిత్ర రంగానికి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడంతో పాటు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా గాయనీ గాయకులకు ఈ సందర్భంగా షీల్డ్స్, ప్రశంసాపత్రాలను అందజేశారు.

## ఘనంగా శౌరయ్య జన్మదిన వేడుక


నరసరావుపేట, డిసెంబర్ 12ప్రభాతవార్త : పల్నాడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్యకు మంగళవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు జన్మదిన



శుభాకాంక్షలను తెలియజేశారు. ఆయన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. నియోజకవర్గంలోనూ, రాష్ట్రంలోనూ, పల్నాడు జిల్లాలోనూ తెలుగుదేశంపార్టీ ఎన్నికలకు సిద్ధమవుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఖచ్చితంగా విజయం సాధించేందుకు ముందుకు వెళ్ళాలన్నారు. ప్రస్తుత వైకాపా పాలనలో ఇబ్బందులు, సమస్యలు అధికంగా ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజలందరూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

నరసరావుపేట, డిసెంబర్ 12ప్రభాతవార్త : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం అంగన్‌వాడీలు తమ డిమాండ్లు పరిష్కరించాలని ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అరవింద్‌బాబు



మాట్లాడారు. అంగన్‌వాడీలు న్యాయమైన డిమాండ్లు చేస్తున్నారని తెలిపారు. కష్టానికి తగిన వేతనాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. నెలలు తరబడి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అంగన్‌వాడీ సిబ్బంది నెత్తిన చేయి పెట్టారన్నారు. తెలంగాణ కంటే రూ.1000లు అధిక జీతం ఇస్తానని చెప్పి ఎందుకు మాట తప్పారన్నారు. రాబోయే ఎన్నికల్లో అంగన్‌వాడీలు అధికారపార్టీకి తగిన బుద్ధి చెప్తారన్నారు.

## తపాలా సిబ్బంది సమ్మె

వినుకొండ, డిసెంబర్12, ప్రభాతవార్త: నర్సరావుపేట డివిజన్ పరిధిలోని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవాక్స్ యూనియన్ వినుకొండ పట్టణంలోని బోసుబొమ్మ వద్ద గల పెద్ద పోస్టాఫీసు ఆవరణలో నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. జిడిఎస్, పిజెసిఎ కేంద్ర సంఘాల పిలుపు మేరకు ఈ సమ్మె



నిర్వహిస్తున్నామన్నారు. సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలి, 8 గంగల పనిభారం కల్పించాలి, 12,24,36 అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి, కమలేస్ చంద్ర కమిటీ సిఫాస్సులు అమలు చేయాలనే తదితర డిమాండ్ల సాధనకై సమ్మె చేస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు వై. పాపిరెడ్డి, సెక్రటరీ పి. అజయ్‌కుమార్, వినుకొండ సెక్రటరీ గాలయ్య పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మె ప్రారంభం

వినుకొండ, డిసెంబర్12, ప్రభాతవార్త: వినుకొండ అంగన్‌వాడీ ప్రాజెక్టు ఆఫీసు వద్దఅ అంగన్‌వాడీ న్యాయమైన కోర్కెల సాధన కోసం సిఐటియు, ఏఐటియూసి, ఐఎఫ్‌టియు కలిసి సమ్మెను మంగళవారం ప్రారంభించారు. గ్రాడ్యుటి అమలు, కనీస వేతనం రూ. 26వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్



తదితర డిమాండ్లు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు హనుమంతరెడ్డి, బొంకూరి వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ సిఐటియుసి జిల్లా ట్రెజరర్ ఏఎల్ ప్రసన్నకుమారి, ఎం. సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్రాలు విఫలం'

వినుకొండ, డిసెంబర్12, ప్రభాతవార్త: పేద ప్రజలు, రైతులు, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక శివయ్య భవన్ నందు సిపిఐ నియోజకవర్గ సమితి



సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముప్పాళ్ళ నాగేశ్వరరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పలు విమర్శలు చేశారు. నిత్యవసర ధరలు, కరెంటు ఛార్జిలు, పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రించడంలో రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ సర్కార్లు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులను సాగనంపాలని పిలుపునిచ్చారు. సిపిఐ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు మాజీ ఎమ్మెల్యే జీ.వీ అభినందన

వినుకొండ, డిసెంబర్12, ప్రభాతవార్త: క్రీడలు వల్ల శారీరక ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో విజేతలుగా



నిలిచిన పట్టణ విద్యార్థులను ఆయన అభినందించారు. బాపట్ల జిల్లా మార్టూరు మండలం నెక్స్ట్ జెన్ స్కూల్ నందు 8,9,10 తేదిల్లో జరిగిన ఈ పోటీల్లో పాల్గొని 2,0 తేడాతో బాపట్ల, గుంటూరు జిల్లాలపై గెలిచి మొదటి స్థానం కైవసం చేసుకున్నట్లు క్రీడాకారులు తెలిపారు.

## కలెక్టర్‌కు అవగాహన సదస్సుల నివేదిక అందజేత

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 12ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం పల్నాడు జిల్లా కమిటీ నాయకులు అవగాహన సదస్సుల నివేదికను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు మంగళవారం అందజేశారు. ఏపి రాష్ట్ర సివిల్ సప్లయ్ కమిషనర్ జారీ చేసిన సర్క్యులర్ ఆధారంగా జిల్లా పరిధిలోని ముప్పాళ్ళ మండలం, నరసరావుపేట మండలాల్లోని వివిధ పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. ప్రాథమిక పాఠశాలలు, హైస్కూల్స్, కేంద్ర విద్యాలయాలు, వసతి గృహాలలో నవంబర్ 22 నుండి డిసెంబర్ 8 వరకు అవగాహన సదస్సులు జరిగినట్లు తెలిపారు. ఫోరం అధ్యక్షులు చేగు వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా అధ్యక్షులు పూనూరి కృష్ణకుమారి, సెక్రటరీ టి.లాజర్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్.మస్తాన్, పట్టణ అధ్యక్షులు పిడతల రమాదేవి పాల్గొన్నారు.

## నరసరావుపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 12ప్రభాతవార్త : నరసరావుపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక వన భోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులు రమణారెడ్డి, నాగరాజు, నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ



సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీలు సందడిగా జరిగాయి. అదే విధంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది సాంప్రదాయంగా జర్నలిస్టులు కార్తీక వన భోజనాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతను ఇటువంటి కార్యక్రమాలు చాటి చెప్తుంటాయన్నారు. ఇటువంటి వేదికల ద్వారా తమ సమస్యల పరిష్కారానికి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల ప్రభుత్వం జర్నలిస్ట్‌లకు 3 సెంట్లు ఇంటి నివేశన స్థలం ప్రకటించడం జరిగిందన్నారు. అదే విధంగా సుప్రీం కోర్టు జర్నలిస్టులపై దాడి కేసులో ఐదు సంవత్సరాలు కఠిన కారాగారశిక్షను విధిస్తూ తీర్పు చెప్పడం జరిగిందన్నారు. నకరికల్లు రిపోర్టర్ కేశవులు మృతిపట్ల అసోసియేషన్ సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

## ఆర్టీసీ డిఎంకు 8ఫిర్యాదులు

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 12ప్రభాతవార్త : నరసరావుపేట ఆర్టీసీ డిపోలో మంగళవారం డయల్‌యువర్ డిఎం కార్యక్రమాన్ని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. నరసరావుపేటకు చెందిన వీరాంజనేయులు మాట్లాడుతూ బస్టాండ్‌లో టాయిలెట్స్ వాడకానికి రూ.10ల నుండి రూ.15ల వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. గ్యారేజీ ఎదురుగా బస్సులను నిలుపుతున్నారని తెలిపారు. కార్గో పాయింట్ వద్ద బస్సులు నిలపడం వలన ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందన్నారు. ముప్పాళ్ళ నుండి ధర్మారావు మాట్లాడుతూ ఉదయాన్నే బస్ సర్వీసును ఏర్పాటు చేయాలన్నారు. గుంటూరు రోడ్డు నుండి ఎస్.కె.గాలీబ్ మాట్లాడుతూ బొమ్మరాజుపల్లి బస్సు రెండు సార్లు గ్రామానికి పంపాలన్నారు. రొంపిచర్ల నుండి ఉషారాణి, ప్రసాద్, శ్రీలక్ష్మిలు మాట్లాడుతూ ముప్పాళ్ళ బస్సు సర్వీసును క్రమం తప్పకుండా పంపాలన్నారు. ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలియజేశారు.

## నూరు శాతం ఓటు వినియోగం జరగాలి

పొన్నూరు, డిసెంబరు 12,ప్రభాతవార్త: నూరుశాతం ఓటు వినియోగం జరగాలన్నదే ఎన్నికల కమిషన్ ముఖ్య ఉద్దేశమని, అందుకోసమే ఓటర్లకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తుందని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఓటర్లకు ఈవిఎంలపై అవగాహన కల్పించేందుకు ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్రక్టానిక్ యంత్రాల వాడకాన్ని ఓటర్లకు తెలియజేసేందుకు,




ఈవిఎంలపై ఉన్న అపోహలను తొలగించేందుకు ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకొందన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో కూడా ఒక ఈవిఎం ఉంటుందన్నారు. ఓటర్లు తహశీల్దార్ కార్యాలయంకు వచ్చి ఈవిఎం మిషన్ ద్వారా ఓటు వేసే విధానాన్ని పరిశీలించవచ్చన్నారు. అంతేకాక మనం వేసిన ఓటు ఖచ్చితమైనదా..?కాదా? అనేది కూడా పరిశీలించుకోవచ్చన్నారు. మరొక ప్రచార రథం నియోజకవర్గంలో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం గ్రామ గ్రామాన తిప్పి ఓటర్లకు అవగాహన కల్పిస్తామన్నారు. రాజకీయ నాయకులు కూడా ఓటర్లను చైతన్య పరచి రానున్న 2024ఎన్నికల్లో ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు ఓటు వినియోగం చేసుకొనే విధంగా చూడాలన్నారు. ఓటర్లలో చైతన్యం తేవడం ద్వారా నూరుశాతం పోలింగ్ జరిగేవిధంగానూ, ఈవిఎంలపై ఉన్న అపోహలను తొలగించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, నాయకులు ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, గోపిశెట్టి వాసు, లక్ష్మీనారాయణచౌదరి, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, బొర్రు రామారావు తదితరులున్నారు.

## 2030 నాటికి ఈవీ ఇండస్ట్రీలో 50 మిలియన్ ఉద్యోగాలు

### -ఎన్ఐటీ ఏపీ ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టి.రమేష్

పొన్నూరు, డిసెంబరు 12,ప్రభాతవార్త: 2030 సంవత్సరం నాటికి ఈవీ(ఎల్రక్టిక్ వెహికల్) ఇండస్ట్రీలో 50మిలియన్ ఉద్యోగాలు క్రియేట్ చేయబడుతాయని ఎన్ఐటీ ఏపీ ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టి.రమేష్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలోని ఈఈఈ విభాగం వారు ఏఐసీటీఈ ఆర్థిక సహకారంతో సర్టెన్ ఆస్పెక్ట్స్ ఆఫ్ ఎల్రక్టిక్ వెహికల్స్ టు అచీవ్ సస్టైనబుల్ ఎనర్జీ అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహించనున్న అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



హాజరైన డాక్టర్ టి.రమేష్ మాట్లాడుతూ భవిష్యత్ అంతా ఎల్రక్టిక్ వెహికల్స్‌దేనని పేర్కొన్నారు. దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న జనాభా వల్ల ఎల్రక్టిక్ వెహికల్స్ వినియోగం పెరిగిందన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీలకు ఎలక్ట్రిక్ వెహికల్స్‌లలో వినియోగించే టెక్నాలజీలపైన అనుభవం కలిగిన వారు తక్కువగా ఉండటం ప్రధాన సమస్యగా మారిందన్నారు. కాబట్టి విద్యార్థులందరూ ఎల్రక్టిక్ వెహికల్స్‌లో వినియోగించే టెక్నాలజీల మీద పట్టు సాధించినట్లయితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. 2026 సంవత్సరం నాటికి ఇండియన్ ఆటోమొబైల్ రంగం బిజినెస్ 300యూఎస్ బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని తెలిపారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్టార్టప్స్‌ను మొదలుపెట్టి ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా కూడా ఎదగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్ ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు పెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

పొన్నూరు, డిసెంబరు 12,ప్రభాతవార్త: ఈ నెల 9వ తేదీన అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానకర సంఘటనకు స్పందించి దళిత యువత, కుల సంఘాల మీద పట్టణ పోలీసుల చర్యను ఖండిస్తున్నట్లు ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. అందుకు సంబంధించిన కొన్ని డిమాండ్లపై తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. దళిత యువతపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల అధికారులతో దళిత, ప్రజా



సంఘాలు, ముస్లీం సంఘాలతో చర్చల వాతావరణాన్ని తహశీల్దార్ సమక్షంలో జరపాల న్నారు. సంఘటన జరిగినప్పుడు పోలీ సులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించడానికి, దానికి బాధ్యులైన పోలీసుల వారిపై తగు చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, పోలీసు, సంఘాల నాయకులతో శాంతి కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. దళిత యువకులను విచారణ పేరుతో పోలీసు స్టేషన్‌కు పిలిపించుకోవడం మానివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం నాయకుడు డాక్టర్ తుమాటి రాజారావు, మానవ హక్కుల వేదిక నాయకుడు జియస్ రాయెల్, బొనిగల రాజారావు, షేక్ బాజిసాహెబ్, తోడేటి శ్రీనివాస్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు రత్నరాజు, బొలగాని వెంకటేశ్వర్లు, వందనం తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం జగన్‌తోనే సాధ్యం

పొన్నూరు, డిసెంబరు 12,ప్రభాతవార్త: రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలన్నా, ప్రజలకు సంక్షేమం అందాలన్నా, గత ప్రభుత్వం ప్రజలకు చేసిన అన్యాయాన్ని తెలుసుకొని వారికి న్యాయం చేయాలన్నా మళ్ళీ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఎంపిపి భవనం పద్మలీల అన్నారు.



మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే... కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చంటి పిల్లలతో మొదలుకొని మహిళలు, వికలాంగులు, వృద్ధులు వరకు అందరికీ ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చిన జగనన్న వల్ల మన రాష్ట్రం మెరుగైన బాటలో నడుస్తుందన్నారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా జగన్మోహనరెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. తాను చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి, ప్రజలకు న్యాయం జరిగిందంటేనే ఓటెయ్యండని అడిగే ధైర్యం ఒక్క జగన్ సొంతమన్నారు. గత ప్రభుత్వాలు ఏవైనా తాము చూసిన అభివృద్ధిని ఓటెయ్యండని అడిగే దమ్ము, ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహనరెడ్డిని ఓడించేందుకు రాష్ట్రంలో ఉన్న పార్టీలన్నీ ఏకం అవుతున్నాయని, ప్రజలను నమ్ముకొన్న నాయకుడు జగన్ మాత్రమేనని, అలాంటి నాయకుడికి మళ్ళీ అధికారం అప్పగించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు, జడ్పీటీసి కర్లపూడి రమేష్, ఇరిగేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు, పెరికల కృష్ణమోహన్, ఏనుగుల నాగశ్రీనివాస్, గుర్రం వీరరాఘవయ్య, గుర్రం నాగేశ్వరరావు, పసుపులేటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లు సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

పొన్నూరు, డిసెంబరు 12,ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నప్పుడు ప్రభుత్వాల పక్షాన సేవలందించిన ప్రభుత్వోద్యోగులు రిటైరయ్యాక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు సూరా రామారావు అన్నారు. స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో



కార్తీక మాసం చివరి రోజును పురస్కరించుకొని జరిగిన సేవాకార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకొన్నాయి. పెన్షన్లు సమాజానికి దిక్సూచిలా ఉపయోగపడుతున్నారన్నారు. వారి అనుభవాలు, ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శనీయం, అనుసరణీయం, ఆచరణీయ మన్నారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఒక్కరూ కలుసుకొని గత స్మృతులను నెమరు వేసుకొన్నారు. మరికొంత మంది మాట్లాడుతూ ప్రభుతా ్వనికి, ప్రజలకు మధ్య ఉండి అనేక కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. విశ్రాంతి తీసుకొన్న తర్వాత కూడా తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మానసిన ప్రశాంతతను పొందుతున్నట్లు చెప్పారు.

# బాపట్ల జిల్లా వార్త



## 154 మంది బాపట్ల మహిళా ఇంజనీరింగ్ విద్యార్థినుల ఎంపిక

బాపట్ల,డిసెంబర్12,ప్రభాతవార్త : బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఎంపికలో తమ కళాశాలకు చెందిన 154 మంది ఉదో ్యగాలు సాధించారని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు తెలిపారు.స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ఎంపికలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు మంగళవారంఅభినందన సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపస్ ఎంపికలో టి మిషన్,అకడమర్, కొరిజో,



అవాఇన్‌టర్న్-3జన్,య.డజీటా కంపెలు క్యాంపస్ ఎంపికలు నిర్వహించటం జరిగిందన్నారు.ఈ ప్రాంగణ ఎంపికలో ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినం దించారు.అభినందించిన వారిలో సెక్రటరీ మానం నాగేశ్వరరావు,వైస్ ప్రసిడెంట్ డి.రామ్మోహన్‌రావు,జి.దీలిప్ కుమార్,జాయింట్ సె ం క్రటరీ కె.హరి పద్మ ప్రసాద్,ట్రెజరర్ టి.రామకృష్ణ,కళాశాల ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు, జి.దివర్య,శశికళ,,సాయిలక్ష్మి, చైతన్యకుమారి,వైస్ ప్రిన్సిపల్ ఐ.హరిత ,వివిధ విబాగాల అధిపతులు,విద్యార్థ్దనీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## 18లోగా పంట నష్టం నమోదు

కొల్లిపర,డిసెంబరు 12 ప్రభాతవార్త: తుఫాన్‌కు నష్టపోయిన పంటల నమోదు ప్రక్రియ ఈ నెల 18 వ తేదీకి పూర్తి చేయనున్నట్లు మండల వ్యవసా యాధికారి వెంకట్రావు తెలిపారు. మండల పరిధిలోని అత్తోటల,కొల్లిపర, చివలూరు, దంతలూరు, తూము లూరు, చక్రాయపాలెం, మున్నంగి, వల్లభాపురం పంట పొలాల్లో పంట నష్టం నమోదును ఆయన తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా



వెంకట్రావు మాట్లాడుతూ ఒక్కొక్క రైతుకు 2 హెక్టార్ల వరకు పంట నష్టం నమోదు చేయనున్నట్లు చెప్పారు.పంట నష్ట ం నమోదుకు రైతులు సహకరించాలన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు,రైతు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : ఎంపీడీఓ విజయలక్ష్మీ

కొల్లిపర,డిసెంబరు 12 ప్రభాతవార్త: ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ విజయలక్ష్మీ అన్నారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర పోటీలపై మండల స్థాయి అధికారులు,సచివాలయ సిబ్బందితో ఆమె సమీక్షా దసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ ఈ నెల 15



వ తేదీ ను ండి సచివాలయాల స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలను జయప్రదం చేయాలన్నారు.సచివాలయాల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించిన తరువాత మండల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.సమావేశంలో తహశీల్దార్ నాంచారయ్య,పరిపాలనాధికారి చంద్రమోహన్,ఎంఈఓలు సాల్మన్‌రాజు,ఝాన్సి లత,సీనియర్ అసిస్టెంటు భీమవరపు మధుసూధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

కొల్లిపర,డిసెంబరు 12 ప్రభాతవార్త: అంగన్‌వాడీ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపరలో అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యలు సాధన కొరకు సమ్మెను



ప్రారంభించారు.అంగన్‌వాడీ కార్యకర్తలు,హెల్పర్లు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీలందరికీ సుప్రీంకోర్టు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలన్నారు.రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు.తెలంగాణ కన్నా అదనంగా అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలన్నారు.వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్‌చేసారు.కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కోటా చంద్రశేఖర్,ఏఐటీయూసి జిల్లా నాయకులు ఆరేటి రామారావు,భూషణకుమారి,జ్యోతి,అంగన్‌వాడీ మండల స్థాయి నాయకులు డి. శివపార్వతీ,ఆదిలక్ష్మి,గుంటూరు స్వర్ణలత,దీప్తి,శ్రీలక్ష్మి,సువర్ణలత,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీల సమ్మెబాట

అమర్తలూరు, డిసెంబర్ 12, ప్రభాత వార్త : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అమర్తలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)పిలుపు మేరకు మంగళవారం నుండి సమ్మెబాట పట్టారు.



సమ్మెలో పాల్గొన్న యూనియన్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు బి.అగస్టీన్ మాట్లాడుతూ ఎన్నికల ముందు సిఎం జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీలు ఏమీ అమలు చేయకపోవడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెకు దిగారని తెలిపారు. తొలుత అమర్తలూరు సెంటర్ నుండి సిడిపిఓ ఆఫీసు వరకు అంగన్‌వాడీలు ప్రదర్శన నిర్వహించారు. సమ్మెలో యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రత్నకుమారి, కామేశ్వరి, నాగేంద్రమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.మనోజ్, బి.సుబ్బారావులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

రేపల్లె, డిసెంబర్ 12, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప ్తంగా గత ఐదు సంవత్సరాలుగా కార్మికులకు బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని మజ్దూర్‌యూనియన్ నాయకులు



భోజన విరామ సమయంలో గేటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత ్వం ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత నుంచి అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆర్టీసి మజ్దూర్‌యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రెండ్రోజులు ధర్నా నిర్వహిస్తున్నామని తెలియచేశారు. తక్షణమే బకాయిపడ్డ కార్మికుల వేతనాలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి

రేపల్లె, డిసెంబర్ 12, ప్రభాతవార్త :రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడి కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎఐటియుసి రాష్ట్ర కమిటి సభ్యులు పి.నాగాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాలుకా కార్యాలయం ఎదుట అంగన్‌వాడి కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఉద్యోగభద్రత కల్పించాలని, పెరుగుతున్న



నిత ్యవసర ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మార్చి 20వ తేదీ వరకు నిర్వహించిన ఆందోళన ఫలితంగా శాసనమండలిలో ఐసిడియస్ మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయటంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికి సుప్రింకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలు చేయాలని, రిటైర్డు బెనిఫిట్‌మెంట్ రూ.5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జి.నాగేశ్వరమ్మ, అరుణశ్రీ, నాగలక్ష్మి, అనూష, కనకదుర్గ, సునిత, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

## భజరంగ్ ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పొన్నూరు, డిసెంబరు 12,ప్రభాతవార్త: బజరంగ్ ఫౌండేషన్ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అంబటి మురళీకృష్ణ కోరారు. మండల పరిధిలోని పెదపాలెం గ్రామంలో గ్రామంలో బుధవారం నేత్రజ్యోతి పేరుతో అంధత్వ సమస్య నివారణకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ సారథి, పేదల పక్షపాతి, రైతు పక్షపాతి అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్ఫూర్తితో బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 14,024మందికి నేత్ర



వైద్య పరీక్షలు నిర్వహించి 12,005కళ్ళజోళ్ళను అందించినట్లు చెప్పారు. పెదపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించే వైద్య శిబిరానికి సంబంధించిన సమాచారాన్ని బజరంగ్ ఫౌండేషన్ వాలంటీర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని, ఉచితంగా మందులు, కళ్ళజోళ్ళు, శస్త్రచికిత్సలు బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని వాలంటీర్లు చెప్తూ ఇంటింటికి తిరుగుతున్నారు. ఈ విధానం పట్ల ప్రజలందరూ అంబటి మురళీకృష్ణ చేస్తున్న సేవలను కొనియాడుతున్నారు.

## వైకాపా ప్రభుత్వం వల్ల రైతులకు ఒరిగిందేమీ లేదు

పొన్నూరు, డిసెంబరు 12,ప్రభాతవార్త: వైకాపా ప్రభుత్వం పేరుకే రైతు శ్రామిక కాంగ్రెస్ పార్టీ తప్ప, రైతులకు చేసిన ప్రయోజనం ఏమీ లేదని జిల్లా తెలుగు రైతు కమిటి విభాగం అధ్యక్షుడు కళ్ళం రాజశేఖరరెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పొన్నూరు, చేబ్రోలు మండ లాల్లో తుఫాన్‌కారణంగా దెబ్బతిన్న వరి, మిరప, ప్రత్తి, కూరగాయల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజశేఖ



రరెడ్డి మాట్లాడుతూ తుఫాన్ తీరం దాటినప్పటి నుండి నేటి వరకు కూడా పంట నష్టం అంచనాలు తయారు చేయకపోవడం ప్రభుత్వం యొక్క ఉదాసీన వైఖరికి నిదర్శనమన్నారు.పాలకులు, ప్రభుత్వాధికారులు రైతుల సమస్యలను పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వరికి ఎకరాకు రూ.50వేలుపైగా, ఇతర పంటలకు రూ.లక్షకు పైగా ఖర్చు చేశారన్నారు. అయితే ప్రభుత్వం రైతుల ఆవేదనను పట్టించుకోవడం లేదన్నారు. దీంతో రైతులు ఈ జగన్మోహనరెడ్డిని ఎందుకు ఎన్నుకున్నామా..? అని బాధపడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహనరెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు బొర్రు రామారావు, సుఖవాసి శ్రీనివాసరావు, భీమినేని వందనాదేవి, వడాలశెట్టి శ్రీనివాసరావు, అక్కినేని సుబ్రహ్మణ్యం, చలమశెట్టి సీతారామయ్య, వడ్రాణం రాంబాబు తదితరులున్నారు.

## వైకాపా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

పొన్నూరు, డిసెంబరు 12,ప్రభాతవార్త: వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, తద్వారా ప్రభుత్వం యొక్క ఆలోచన ప్రజలకు తెలుస్తుందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. హర్ దిల్ మే వైయస్సార్ హమ్ సబ్ జగన్‌కే సాథ్ కార్యక్రమంలో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో మసీదుల అభివృద్ధికి చేసిన ఘనతను ప్రచారం



చేసిన షేక్ నాజర్‌ను అభినందించారు. నియోజకవర్గంలో అన్ని మసీదులను సందర్శించి ముస్లీంల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించడం జరిగిందన్నారు. అందుకు గాను పట్టణానికి చెందిన షేక్ నాజర్‌ను సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నాజర్‌కు పార్టీ నాయకులు, అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులు దెబ్బతిన్న పంటలను నమోదు చేసుకోవాలి

అమర్తలూరు, డిసెంబర్ 12, ప్రభాత వార్త : రైతులు తుఫాన్‌కు దెబ్బతిన్న వరి పంటను నమోదు చేసుకోవాలని ఎఓ వి.లోకేశ్వరి తెలిపారు. మంగళవారం బాపట్ల డిఎఓ షేక్ అబ్దుల్ సత్తార్, ఎడిఎ ఎ.లక్ష్మి, ఎఓ వి.లోకేశ్వరి, ఇంటూరు, యలవర్రు, పాంచాళవరం గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో విఆర్ఓలు, విఎఎలు పంట నమోదు చేస్తున్నారని తెలిపారు. యలవర్రు రైతులు తాము



వర్షానికి హడావుడిగా కుప్పలు వేశామని, ధాన్యం రంగు మారుతుందని, సివిల్‌సప్లై ద్వారా రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయాలని వ్యవసాయాధికారులను కోరినట్లు తెలిపారు.

## రాహు,కేతు పూజల ద్వారా ఆదాయం



పెదకాకాని,డిసెంబర్12ప్రభాతవార్త: కార్తీకమాస అమావాస్య మంగళవారం రావటంతో ఆలయంలో రాహుకేతు పూజలకు భక్తులు అధికసంఖ్యలో పూజలు జరిపించుకున్నారు.677టికెట్లు భక్తులకు విక్రయించి నట్లు మరియు రాహుకేతు పూజల ద్వారా రూ.3, 38,500లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ంనవ ంయ ంకా వీ ంషనర్ యన్.శ్రీనివాసరెడ్డి, పాలకమండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు.భక్తులకు ఏవిధమైన అసౌకర్యం లేకుండా దేవస్థాన అధికారులు పాలకమండలివారు ప్రత్యేక ఏర్పాట్లు చేసినారు.

## కాపు వన సమారాధన

సత్తెనపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త : కాపు వన సమారాధనను వైకాపా కార్యక్రమంగా మార్చారని తెలుగుదేశం నాయకులు కంభాల వెంకటేశ్వరరావు, తోట అంబిక, బత్తుల ఆదినారాయణ, నరసింహారావు, కొండలరావు, శ్రీనివాసరావులు విమర్శించారు. విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా వైకాపాకు బుద్ధి చెప్తామన్నారు. కాపు కార్పోరేషన్‌ను నిర్వీర్యం చేశారన్నారు. రిజర్వేషన్ సక్రమంగా అమలు కాకపోవడానికి ప్రభుత్వ తీరే కారణమన్నారు. రాజకీయ లబ్ది కోసం మంత్రి అంబటి రాంబాబు కులాన్ని వాడుకుంటున్నారని ఈ సందర్భంగా వారు ఆరోపించారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

సత్తెనపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా సత్తెనపల్లిలో ర్యాలీ



నిర్వహించారు. నాయకులు గుజ్జర్లపూడి సుజాత, అహల్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలన్నారు. హామీ అమలు చేసేవరకు పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం మొండివైఖరిని విడనాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్‌కు నిధులు తగ్గించిందన్నారు. అంగన్‌వాడీల సేవలు ప్రజలకు అందకుండా చేస్తున్నారన్నారు. పని ఒత్తిడికి గురి చేసి బిల్లుల మంజూరులో జాప్యం చేస్తున్నారన్నారు. గౌరవ వేతనాలతో అధిక చాకిరి చేయిస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## పంట పొలాలను పరిశీలించిన తెలుగుదేశం నాయకులు

క్రోసూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త : తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను మంగళవారం తెలుగుదేశంపార్టీ నాయకులు పరిశీలించారు. వసంత సత్యనారాయణ, ఎస్.రాజశేఖర్‌బాబు, రావిపాటి నానయ్య, తోక వెంకట్రావు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, భీమవరపు సుబ్బారావులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. పంట నష్టాలను వారు అంచనా వేయడం జరిగింది. నియోజవర్గంలో 3500 ఎకరాలకు పైగా వరి, 2200 ఎకరాల శనగ పంట, 350 ఎకరాల కంది, 300 ఎకరాల మినుము, 1200 ఎకరాల మిర్చి, 100 ఎకరాల మొక్కజొన్న, 1500 ఎకరాల పత్తి దెబ్బతిన్నట్లు ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు.

## అంగన్‌వాడీలకు కనీస వేతనం అందించాలి : మద్దిరాల

పెదకూరపాడు, డిసెంబర్ 12 ప్రభాతవార్త : తెలుగు నాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో 75 తాళ్ళూరులో నిరసన కార్యక్రమం చేస్తున్న అంగన్‌వాడీలకు తెలుగుదేశంపార్టీ బిసి



విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్‌వాడీలకు మన పక్కనే ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రం కన్నా ఒక వెయ్యి రూపాయలు అదనంగా పెంచుతానని చెప్పి అంగన్‌వాడీలను మోసం చేశారన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం అందించడంతో పాటు వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు పెంచాలన్నారు. అలాగే సర్వీస్‌లో ఉండి చనిపోయినటువంటి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. అలాగే రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ బీమాని అమలు చేయాలని గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి లక్ష్మినరసమ్మ, నాగజ్యోతి, సామ్రాజ్యం, రమాదేఇ, తులసి, రాధా, ఉమాదేవి, రజిని, స్వర్ణ, భవాని పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి : గంటా గోపి

పెదకూరపాడు, డిసెంబర్ 12 ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ఉంటేనే పునర్ విభజన చట్టం అమలు జరుగుతుందని పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంటా గోపి అన్నారు. పెదకూరపాడు మండలంలోని పరస గ్రామంలో యూత్ జోడో ...బూత్ జూడో కార్యక్రమాన్ని నిర్వహించారు. 2014 పునర్ విభజన చట్ట ప్రకారం రాష్ట్రానికి న్యాయపరంగా రావాల్సిన హక్కులను సాధించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో శివాజీ, జాన్‌పాల్, వినయ్, తిరుపతిరావు, దయాకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు తొలగింపుపై నిరసన



పెదకూరపాడు, డిసెంబర్ 12 ప్రభాతవార్త : అర్హత కలిగిన ఓట్లను ఏ విధంగా తొలగిస్తారని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యదర్శి ఆర్తిమళ్ళ రమేష్ ప్రశ్నించారు. ఆర్వో నాగజ్యోతి, తహశీల్దార్లు మంగళవారం అఖిలపక్షంతో ఓటర్ లిస్టుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఫామ్-7 ద్వారా 200 ఓట్లు పెదకూరపాడులో తొలగించారని తెలిపారు. ఇటువంటి సాంప్రదాయం గతంలో లేదన్నారు. ఎవరికైనా ఎక్కడైనా ఒక్క ఓటు మాత్రమే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## విద్యావనరులు, మౌలిక వసతులను మెరుగుపరుస్తాం: ఎంఇఓ

తెనాలి, డిసెంబర్ 12, ప్రభాత వార్త : పాఠశాల విద్యా వనరులు మౌలిక వసతులు క్రమం తప్పక మెరుగు పరుస్తూ పర్యవేక్షించడమే లక్ష్యంగా యుడైస్ ప్లస్ డేటా ఆన్‌లైన్ చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం బుర్రిపాలెం రోడ్డులోని



మాంటిస్సోరి స్కూల్‌లో నిర్వహించిన ఓరియంటేషన్ ఫోగ్రాంలో ప్రధానోపాధ్యా నుద్దేశించి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాఠశాల పనితీరుకు సంబంధించి మెరుగైన పర్యవేక్షణ ప్రభావితం చేసే అంశాలను వివరించారు. డేటాను విశ్లేషించారు. ఎంఈవో 2 విజయంత్ బాబు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో డేటా ఎంట్రీ బేస్ విధానం ఫార్మెట్‌ను ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డౌన్‌లోడ్ చేసుకుని సూచనలు అనుసరిస్తూ డేటా ఎంట్రీ చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంఈవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## శబరిమలైకు ప్రత్యేక బస్సు సర్వీసులు

దుర్గి, డిసెంబర్ 12, ప్రభాతవార్త : మాచర్ల ఆర్టీసీ డిపో నుంచి శబరిమలైకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ ఆర్.పిచ్చయ్య తెలిపారు. అద్దె ప్రాతిపదికన లగ్జరీ పుష్‌బ్యాక్, డివిడికోచ్, ఎక్స్‌ప్రెస్, అడియోకోచ్ బస్సులు యాత్రికులు కోరినన్ని రోజులు కోరినన్ని యాత్ర స్థలములకు అద్దె ప్రాతిపదికన సప్లైయ్ చేయబడును. బస్సులు చార్జీ లేకుండా వంటవారు మణికంఠ, అటెండర్, 7మందిని ఉచితంగా అనుమతించబడును వీరికి సీట్లు ఇవ్వబడవు. సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కోసం ఆర్టీసివారు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ అజరయ్య 7382801048, సూపర్‌వైజర్ లాలునాయక్ 7382895100, డియం 9959225432 సెల్ నెంబర్లలో సంప్రదించాలన్నారు. ఫొటో రైటప్: 1కెపిడి12.జేపీజీ : కోరం లేకుండా సమావేశంలో పాల్గొన్న సభ్యులు

## అజెండాలో పనుల వివరాలు తెలుపుతారు, పనులు చేయరేం?

### కోరం లేకుండానే సర్వసభ్య సమావేశం

కారంపూడి, డిసెంబరు 12 ప్రభాతవార్త: అజెండాలో పనుల వివరాలు చెబుతారు కానీ పనులు మాత్రం ఎందుకు చేయడం లేదని వార్డు సభ్యులు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక



గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ప్రమీలాబాయితేజానాయక్ అధ్యక్షతన మేజరు గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశం జరిగింది. వార్డు సభ్యులు రత్నకుమారి, సుబ్బమ్మలు మాట్లా డుతూ గ్రామ పంచాయతీలకు మంజూరవుతున్న నిధులు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. స్పందించిన సర్పంచ్ పట్టణంలో రోడ్ల నిర్మాణానికి నిధులు ఉండాలి కదా! వచ్చిన నిధులు కరెంటు బిల్లులకు మాయమవుతున్నాయన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పట్టణానికి రూ.40 లక్షలు మంజూరయ్యాయి కదా అని వార్డు సభ్యులు అడగ్గా, ఇందిరానగర్ కాలనీ, వడ్డెర కాలనీ, సుద్దగుంతల బజారుల్లో సీసీ రోడన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని సమాధానమిచ్చారు. సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా ముగ్గురితోనే కోరం లేకుండా జరిగింది. సమావేశంలో పల్నాటి వీరారాధనోత్సవాల్లో అభివృద్ధి పనులు, సౌకర్యాలపై చర్చించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ షేక్ షఫి, ఉపసర్పంచ్ అంకారావు, కార్యదర్శి కసిన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్షేమాన్ని పంచిన జగన్ ప్రభుత్వం: ఎమ్మెల్యే అన్నాబత్తుని

తెనాలి, డిసెంబర్ 12, ప్రభాత వార్త : అధికారం కోసం సంక్షేమ పథకాలు అనే విధానం నుండి ప్రజల అవసరాలను గుర్తించి ఎన్ని అవాంతరాలు వచ్చినా ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పదకాలను ప్రజలకు చేరువ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘ పరిధిలోని 40వ వార్డు



సచివాలయం వద్ద నుండి మంగళవారం 2వ రోజుగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శివకుమార్ నిర్వహించారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్ ఛైర్మన్ అత్తోట నాగవేణి, పలువురు వైసిపి నాయకులు వెంట రాగా వార్డులో ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు ఆయా కుటుంబాల వారికి లభించిన లబ్ధి సవివరంగా వివరించారు. వైఎస్‌ఆర్ పెన్షన్ పెంపుదల, వైఎస్‌ఆర్ ఆసరా, వైఎస్‌ఆర్ చేదోడు, అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజు రీయంబర్స్‌మెంట్, వైఎస్‌ఆర్ నేతన్న నేస్తం, సున్నా వడ్డీ రుణాలు, ఆరోగ్యశ్రీ సేవలు, ప్రతి పేదవానికి సొంత ఇంటి కల నిజం చేసిన తీరును ఎమ్మెల్యే శివకుమార్ వివరించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అవాంతరాలను అధిగమిస్తూ పేదల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. ప్రకృతి భీభత్సవాన్ని సైతం తట్టుకుని ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మంచి మనస్సు, దూరదృష్టి ప్రజలకు తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు స్థాయి నాయకులు, క్రీయాశీలక కార్యకర్తలు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో ఉమ్మడి ఎజెండా కార్యాచరణ ప్రచారం

తెనాలి, డిసెంబర్ 12, ప్రభాత వార్త : తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి ఏజెండా ప్రజలకు మెరుగైన ప్రయోజనాలు కల్పించే అజెండా అని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వార్డు



పర్యటనలో అన్నారు. పట్టణంలోని 5వ వార్డులో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సూపర్ 6మ్యానిపెస్టో , భవిష్యత్‌కు గ్యారెంటీ, చైతన్య యాత్ర కార్యక్రమాల్లో భాగంగా ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి అజెండా మ్యానిపెస్టో ప్రజలకు ప్రయోజనకరమైన అంశాలను వివరించారు. అనంతరం జరిగిన చర్చా వేదికలో పాల్గొని రాష్ట్రంలో ప్రస్తుతం పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రజల పక్షాన ప్రతిపక్షం చేస్తున్న పోరాటాలను పాలకులు అక్రమంగా అణిచివేసే తీరును ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం తథ్యమన్నారు. జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 38వ సచివాలయ పరిధిలో రూ.28.83కోట్ల సంక్షేమం పంపిణీ: ఛైర్‌పర్సన్ రాధిక

తెనాలి, డిసెంబర్ 12, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంక్షేమ పాలనకు వివిధ వార్డుల్లో లబ్దిదారులకు అందజేస్తున్న సంక్షేమ ఫలాలే నిదర్శమని 32వ వార్డు పరిధిలోని 38వ సచివాలయం ద్వారా రూ.28.83కోట్ల మేరా సంక్షేమం పంపిణీ జరిగిందని మున్సిపల్ ఛైర్‌పర్సన్




తాడిబోయిన రాధిక అన్నారు. మంగళవారం జీవోఎంఎస్ 07ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తున్న నగదు బదిలీకి సంబంధించి 25సంక్షేమ పథకాలు లబ్దిదారుల సంఖ్య లబ్దిపొందిన నగదు వివరాల బోర్డును సచివాయలంలో ఏర్పాటు చేసే కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సంక్షేమం వివరాలను అంశాల వారీగా వివరించారు. వార్డు కౌన్సిలర్ మొగల్ రహ్మత్‌బేగ్, 25వ వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య, పట్టణ 2వ క్లస్టర్ పార్టీ అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల డిమాండ్ల సాధనకు అండగా ఉంటాం: ఆలపాటి రాజా

తెనాలి, డిసెంబర్ 12, ప్రభాత వార్త : పసి పిల్లల సంరక్షణలో అంగన్‌వాడీ మహిళలు చేస్తున్న సేవలకు కొలమానం లేదని వారి న్యాయమైన కోర్కెలు సాధన కోసం చేసే పోరాటంలో తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు తమ న్యాయమైన కోర్కెలు సాధన కోసం సమ్మెబాట పట్టి నిరసన ధర్నా కార్యక్రమాన్ని మంగళవారం తెనాలి విజయవాడ రహదారిపై బారీ వినాయక విగ్రహం వద్ద నిర్వహించారు.



సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ మహిళలు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమంలో పాల్గొని తమ న్యాయమైన కోర్కెలను వివరిస్తూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అంగన్‌వాడీ మహిళల న్యాయపోరాటానికి మద్దతు పలుకుతూ శిబిరంలో బైఠాయించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గతంలో రూ.3వేలు, రూ.4,200లు గౌరవ వేతనానికి అంగన్‌వాడీ మహిళలు పని చేసేవారని, చంద్రబాబునాయుడు 2014లో ముఖ్యమంత్రిగా అధికారం బాధ్యతలు చేపట్టాక రూ.3వేల నుండి రూ.6వేల వరకు, 4,200నుండి రూ.10,500వరకు వేతనం పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. గత ఎన్నికల ముందు అంగన్‌వాడీ మహిళలకు జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా ఏ విధమైన ప్రయోజనం చేకూర్చలేదన్నారు. అంగన్‌వాడీలు చేస్తున్న న్యాయ పోరాటానికి తమ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో మద్దతు పలుకుతున్నామన్నారు. పలువురు సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, టిడిపి నియోజకవర్గ అంగన్‌వాడీ కార్యకర్తల అధ్యక్షురాలు కొండా రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రయోజనానికే 'వికసిత్ భారత్' సంకల్ప యాత్ర : ఎమ్డీవో ప్రతాప్‌రెడ్డి

తెనాలి, డిసెంబర్ 12, ప్రభాత వార్త : దేశ ప్రజలందరికి మెరుగైన ప్రయోజనాలను కల్పించే లక్ష్యంగా భారత ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పదకాల ద్వారా ఎంతో మంది ప్రయోజనాలు పొందుతున్నారని ఆ అంశాలను ప్రజలకు మరింత చేరువ చేసి మరింత ప్రయోజనం చేకూర్చడమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్డీవో ప్రతాప్‌రెడ్డి అన్నారు. తెనాలి మండలంలో ఈనెల 3వ తేదిన అంగలకుదురు గ్రామంలో ప్రారంభమైన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మండలంలోని 18గ్రామాల్లో కొనసాగించారు. ప్రతి గ్రామంలో



పంచాయితీ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర ముగింపు కార్యక్రమాలను మంగళవారం బుర్రిపాలెం గ్రామంలోను, సోమసుందరపాలెం గ్రామంలోను ఎమ్డీవో ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్డీవో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనం ప్రజలకు చేరవుతున్న వాస్తవ పరిస్దితులు అందుకు విరుద్దంగా ఉన్న నేపద్యంలో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్పయాత్రని ప్రారంభించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసి మరింత మేలు చేకూర్చాలనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు వివరించారు. ప్రజ్వల సంస్థ ద్వారా మహిళల రక్షణ కోసం చేస్తున్న సేవలను ఆ సంస్థ ఎన్జీవో కె.బలరామకృష్ణ వివరించారు. ప్రజ్వల సంస్థ చేస్తున్న సేవలను భారత్ ప్రభుత్వం గుర్తించి డాక్టర్ సునీతాకృష్ణన్‌కు పద్మశ్రీ అవార్డును అందజేసిన అంశాన్ని వివరించారు. సోమసుందరపాలెం గ్రామంలో నిర్వహించిన వికస్ భారత్ సంకల్పయాత్రతో మండలంలో కార్యక్రమాలు ముగిశాయి. జిల్లా నిర వ్యహణ ఇన్‌చార్జి జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ ప్రతాప్‌ప్రసాద్ గ్రామ సర్పంచ్ పరుచూరి విజయలక్ష్మీ,ఎంపిటిసి గోపిశెట్టి రమాదేవి,బిజెపి నాయకులు అడుసుమల్లి సుధాకర్, అడపాసంపత్‌రాయుడు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కఠారి వాసుదేవనాయుడు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు కన్నెగంటి ప్రశాంతి, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వానికి బిసీలు ఇప్పడు గుర్తొచ్చారా?

--జనసేన మంగళగిరి ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు

మంగళగిరి,డిసెంబర్ 12,ప్రభాతవార్త : జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో మంగళగిరి ఇన్‌చార్జ్ చల్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది.సమావేశంలో చల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖలో ట్రైకూన్ జంక్షన్ మూసివేతను నిరసిస్తూ శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్తున్న జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల



మనోహర్ విశాఖ నోవాటెల్ హోటల్ దగ్గర అడ్డుకొని పోలీసులు అరెస్టు చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.స్థానిక ఎంపి భవనానికి వాస్తు కోసం ప్రజలు నడిచే రోడ్డును ఎలా మూసివేస్తారని ప్రశ్నించడానికి వెళ్తే అడ్డుకోవడం పిరికిపంద చర్య అని తెలిపారు.వైసీపీ ప్రభుత్వంలో నిరసనలు తెలిపే అవకాశం లేదా..ఆంధ్రలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందా లేక భారత రాజ్యాంగం నడుస్తుందా అని మండిపడ్డారు.నాదెండ్ల మనోహర్ జనసేన నాయకులపై పోలీసులు వ్యవహరించిన తీరును తప్పు బట్టారు.మున్ముందు ప్రజా సమస్యలపై మరింత బలంగా పోరాటాలను ఈ ప్రభుత్వం ఎదుర్కొవాల్సి వస్తుందని తెలిపారు.మంగళగిరి వైసీపీ ఇన్‌చార్జ్ 3నెలల్లో కూల్చివేసిన ప్రజావేదిక కడతారా,వైసీపీ ప్రభుత్వానికి బిసీలు ఇప్పుడు గుర్తొచ్చారా అని ప్రశ్నించారు.మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే పదవికి,పార్టీకి రాజీనామా రాజకీయ ఎత్తుగడ అని ప్రజలందరూ గమనించాలన్నారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో కూడా జనసేన టిడిపి ఉమ్మడి బిసి వర్గానికి చెందిన అభ్యర్థికే ఎమ్మెల్యే సీటు ఇచ్చే విధంగా పార్టీ అధిష్టానాన్ని కోరుతామన్నారు.మీడియా సమావేశంలో ఎంటిఎంసి అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు,తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడి శివాలయంలో కార్తీక పూజలు

మంగళగిరి,డిసెంబర్ 12,ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి గ్రామ శివాలయంలో కార్తీకమాసం సందర్భంగా వన సమారాధన కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,మంగళగిరి ఇన్‌చార్జ్,ఆప్కో



ఛైర్మన్ గంజి చిరంజీవి పాల్గొన్నారు. ముందుగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అన్నా శేషారావు,జువ్వాది పూర్ణ చంద్రయ్య,పూర్ణ సీతారామయ్య పున్నయ్య,జవ్వాది శ్రీను, మందపాటి చక్రవర్తి,రాంబాబు,నూతనపాటి ఇజ్రాయేల్,నరేంద్ర,వైఎస్సార్ సిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందిస్తాం: సాయిమార్కొండారెడ్డి

మాచర్ల, డిసెంబర్ 12 ప్రభాతవార్తః ఇటీవల కురిసిన మిచౌంగ్ తుఫాన్ వర్షాలకు జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందిస్తామని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో ఆయన



విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు నష్టపోయిన రైతులకు సంబంధించి జాబితాను సిద్ధం చేస్తున్నారని, వారం రోజుల్లో పూర్తవుతుందని అన్నారు. ఆ తరువాత వెంటనే రైతులకు నష్టపరిహారం అందిస్తామని చెప్పారు. శెనగలు 10,427 హెక్టార్లలో పూర్తిగా, 1285 హెక్టార్లలో పాక్షికంగా, వరి 820 హెక్టార్లలో పూర్తిగా, 2871 హెక్టార్లలో పాక్షికంగా, పత్తి 853 హెక్టార్లలో, మినుములు 304 హెక్టార్లలో, కందులు 570 హెక్టార్లలో, పొగాకు 435 హెక్టార్లలో, మొక్కజొన్న 380 హెక్టార్లలో దెబ్బతిందన్నారు. రైతులు వ్యవసాయశాఖాధికారులను సంప్రదిస్తూ ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలు, ఎరువులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నడక బృందం ఆధ్వర్యంలో అన్నదానం



మాచర్ల, డిసెంబర్ 12 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలోని రామాలయంలో మంగళవారం నడక బృందం సభ్యులు అన్నదానం నిర్వహించారు. కార్తీకమాసం చివరిరోజును పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో భవనారి కోటేశ్వరరావు, గోనుగుంట్ల రామ్మూర్తి, పులుసు రామచంద్రారెడ్డి, తిరుపతయ్య, కాలంగి నాగేశ్వరరావు, కేలం శ్రీనివాసరావు, వెంగళరెడ్డి, మోరా వెంకటరెడ్డి, బ్రహ్మారావు, రామచంద్రారెడ్డి, జిల్లెల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీపీ ఫ్యాక్టరీలో ఉచిత మెగా వైద్య శిబిరం

మాచర్ల, డిసెంబర్ 12 ప్రభాతవార్తః విజయవాడ, మాచర్లకు చెందిన ఈఎస్ఐ హాస్పిటల్స్ ఆధ్వర్యాన మంగళవారం పట్టణంలోని కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం



నిర్వహించారు. ఊపిరితిత్తులు, ఎముకలు, చర్మ సంబంధిత వైద్య పరీక్షలు జరిపి మందులను అందజేశారు. సుమారు 350 మంది ఈ క్యాంపులో పాల్గొని వైద్య సేవలు పొందారు. ఈ శిబిరాన్ని కేసీపీ సీనియర్ మేనేజర్ వెంకటరమణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జ్యోతి, శరత్, విష్ణువర్ధన్, దశరథ్, రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్మైల్ ఫౌండేషన్ అన్నదానం

గురజాల, డిసెంబర్ 12 ప్రభాతవార్తః పట్టణంలోని శ్రీపాతపాటమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన పేదలు, వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. బడిదల క్రిష్ణయ్య, లక్ష్మమ్మ, మారాసు కోటేశ్వరరావు జ్ఞాపకార్థం బడిదల



శ్రీనివాసరావు, గాయత్రి చేతుల మీదుగా ఈ సేవా కార్యక్రమం ప్రారంభించారు. ఫౌండేషన్ స్థాపించిన నాటి నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షుడు బండి రవి, చింతపల్లి కొండలు, గుండా సాయి, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ధనికులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం: యరపతినేని

గురజాల, డిసెంబర్ 12 ప్రభాతవార్తః రాష్ట్రంలోని పేదలను ధనికులుగా తీర్చిదిద్దడమే టీడీపీ లక్ష్యమని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యాన బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి టీడీపీ మేనిఫేస్టోలో పేర్కొన్న పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చాక భవిష్యత్తు గ్యారంటీలోని అన్ని పథకాలను ఎటువంటి నిబంధనలు లేకుండా అమలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ భవిష్యత్తు గ్యారంటీలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగాకృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, కౌన్సిలర్ నేలవల్లి బొల్లయ్య, చాగంటి శ్రీనివాసరావు, కొట్టే శ్రీనివాసరావు, సీనియర్ నాయకుడు పులుకూరి కాంతారావు, శరమాళ్ల హనుమంతురావు, జనసేన నేతలు కటికం అంకారావు, బడిదెల శ్రీనివాసరావు, కౌన్సిలర్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయండి

### టిఎంసినేత మహువాకు నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 12:** లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొన్న టిఎంసి నేత మహువా మొయిత్రాపై బహిష్కరణ వేటు పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాలంటూ మహువాకు నోటీసులు అందాయని మీడియా కథనాలు పేర్కొన్నాయి. 30 రోజుల గడువులోగా ఆమె బంగ్లాను ఖాళీ చేయాల్సి ఉంటుందని తెలిపాయి. లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు పారిశ్రామికవేత్త హీరానందాని నుంచి మొయిత్రా డబ్బులు, ఖరీదైన కానుకలు తీసుకున్నారని, ఆమె పార్లమెంట్ లాగిన్ వివరాలు దుబాయ్ నుంచి యాక్సెస్ చేశారని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై దర్యాప్తు చేపట్టిన ఎథిక్ కమిటీ మహువా అనైతిక ప్రవర్తన, సభా ధిక్కరణకు పాల్పడ్డారని పేర్కొంది. నిబంధనలకు విరుద్ధంగా తన పార్లమెంట్ లాగిన్ వివరాలను బయటి వ్యక్తులకు ఇచ్చినట్లు నిర్ధారించింది. ఆ నివేదికను లోక్‌సభ ఆమోదం తెలిపింది. దాంతో ఆమె లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఆమెను సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు గత వారం స్పీకర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అధికారిక బంగ్లా ఖాళీ చేయాలని లోక్‌సభ హౌసింగ్ కమిటీ మహువాకు నోటీసులుఇచ్చినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే లోక్‌సభ తనపై వేసిన వేటును ఈ తృణమూల్ నేత సుప్రీంకోర్టులో సవాలు చేశారు.

# అమెరికా సరఫరా వ్యవస్థలపై చైనా సైబర్ దాడులు!

**వాషింగ్‌టన్,డిసెంబర్12:** అమెరికాలోని హవాయి రాష్ట్రంలో ఉన్న మౌలిక సదుపాయాల గొలుసు వ్యవస్థపై చైనా హ్యాకర్ల బృందం సైబర్ దాడికి పాల్పడింది. ఈమేరకు 'ది వాషింగ్టన్ పోస్ట్' వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది. అమెరికా ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు



ఉటంకిస్తూ ఈ కథనాలన్ని ప్రచురించింది. హవాయి ద్వీపంలోని విద్యుత్, నీరు,ఆయిల్, గ్యాస్ వంటి గొలుసు సరఫరా వ్యవస్థలో అంతరాయం కలిగించాలని చైనా ఈ దాడులకు పాల్పడినట్లు తెలిపింది. వీటితోపాటు టెక్సాస్ విద్యుత్ గొలుసు సరఫరా వ్యవస్థలోకి ప్రవేశం చేందుకు హ్యాకర్లు ప్రయత్నించారని వెల్లడించింది. చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి అనుబంధంగా ఉన్న హ్యాకర్ల బృందం ఈ దాడులకు పాల్పడినట్లు సమాచారం. గత రెండేళ్లలో అమెరికాలోని పలు మౌలిక సదుపాయల వ్యవస్థలపై ఈ బృందం దాడులకు పాల్పడిందని అధికారులు తెలిపారు. ఈ దాడులను అమెరికా ప్రభుత్వ సైబర్ భద్రతా బృందాలు దాడులకు పాల్పడిందని అధికారులు తెలిపారు. ఈ దాడులను అమెరికా ప్రభుత్వ సైబర్ భద్రతా బృందాలు అడ్డుకున్నాయని దీనివల్ల గొలుసు వ్యవస్థ ఎలాంటి అంతరాయం తలెత్తలేదని వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు మరిన్ని జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ,ఆర్థిక పరమైన గూఢచర్యంలో భాగంగా చైనా ఇలాంటి దాడులకు పాల్పడుతోందని అమెరికా సైబర్ సెక్యూరిటీ విభాగం ఆరోపించింది. 'వోల్ట్ టైఫూన్' పేరుతో చైనా చేస్తున్న ఈ సైబర్ దాడులను ఏడాది క్రితం అమెరికా ప్రభుత్వం గుర్తించింది. ఉద్యోగుల వివరాలు సేకరించడంతోపాటు, గొలుసు సరఫరా వ్యవస్థల్లో అంతరాయం కలిగించేందుకు చైనా ప్రయత్నిస్తోందని తెలిపింది. గతంలో కూడా చైనా పలుమార్లు అమెరికాలోని కీలక సమాచారం లక్ష్యంగా సైబర్ దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే.

### పాక్ సైనికస్థావరంపై ఆత్మాహుతి దాడి

# 23 మంది సైనికులు మృతి

**ఇస్లామాబాద్, డిసెంబరు 12:** అఫ్ఘానిస్తాన్ సరిహద్దుల్లోని పాక్ సైనిక స్థావరంపై మంగళవారం తెల్లవారుజామున ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో కనీసం 20 మందికిపైగా జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్సుల్లోని డేరా ఇస్మాయిల్‌ఖాన్ జిల్లాలో ఉన్న సైనిక స్థావరంపై దాడి జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ఆత్మాహుతి దాడికి బాధ్యత వహిస్తూ పాకిస్థానీ తాలిబన్లు ప్రకటన చేశారు. ఆత్మాహుతి దాడి జరిగిన సమయానికి సైనికులంతా గాఢనిద్రలో ఉన్నారని అధికారులు వెల్లడించారు సాధారణ దుస్తుల్లో ఉండటం వల్ల వీరంతా సైనికులేనా అనేది కచ్చితంగా గుర్తించలేకపోతున్నామని చెప్పారు. కాగా, ఈ ఆత్మాహుతి ఘటనలో మరో 27 మందికి గాయాలయ్యాయని, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. తాత్కాలిక సైనిక స్థావరంగా వినియోగిస్తున్న పాఠశాల భవనం వద్ద పేలుడు పదార్థాలతో కూడిన వాహనాన్ని నిలిపి ఉంచినట్లు గుర్తించారు. పేలుడు ధాటికి మూడు గదులు కుప్పకూలిపోగా.. శిథిలాల కింద చిక్కుకున్న మృతదేహాలను బయటకు తీయడానికి ప్రయత్నిస్తున్నారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగేఅవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పాకిస్థాన్ తాలిబన్లకు చెందిన తెహ్రీక్-ఇ-జిహాద్ పాకిస్థాన్ మంగళవారం తెల్లవారుజజామున 2.30 గంటలకు ఆత్మాహుతి దాడికి తామే పాల్పడినట్టు ప్రకటించింది. ఈ ఘటనపై పాకిస్తాన్ సైన్యం ఇప్పటి వరకూ స్పందించలేదు. పాక్‌లో ఇటీవల ఉగ్రవాద దాడుల ఘటనలు పెరుగుతూ ఉన్నాయి. ముఖ్యంగా అఫ్ఘానిస్తాన్ సరిహద్దుల్లో తాలిబన్లు రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి పెద్దసంఖ్యలో ఉగ్రదాడులు నమోదవుతున్నాయి. అఫ్ఘాన్ నుంచి 2021లో అమెరికా బలగాల ఉపసంహరణ తర్వాత పొరుగున్న వారి తిరుగుబాటు విజయంతో ఇస్లామిక్ యోధుల ధైర్యంగా ఉన్నారని విశ్లేషకులు అంటున్నారు.



గత యేడాది పోల్చితే ఈ యేడాది ప్రథమార్థంలోనే దాదాపు 80 శాతం దాడులు పెరిగినట్టు పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాన్‌ఫ్లిక్ట్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ నివేదించింది. సరిహద్దుల వెంబడి ఉగ్రవాద గ్రూపుల కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్న పాక్ ఆరోపణలను తాలిబన్లు తరచూ తోసిపుచ్చుతూనే ఉన్నారు. తాలిబన్ భావజాలాన్ని పంచుకునే తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్ (టిటిపి)తో పాక్ పెనుముప్పును ఎదుర్కొంటోంది. ఈ యేడాది జనవరిలో ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సుల రాజధాని పెషావర్ నగరంలో 80 మంది పోలీసుల చావుకు కారణమైన మసీదు బాంబు పేలుళ్ల వెనుక టిటిపి హస్తం ఉంది. సెప్టెంబరులో దేశీయ పర్యాటకులకు ప్రసిద్ధి చెందిన చిత్రాల్‌లో వందలాది టిటిపి ఉగ్రవాదుల దాడిలో నలుగురు సైనికులు మరణించారని ఇస్లామాబాద్ తెలిపింది.

# ఒమర్ అబ్దుల్లాకు షాక్

## విడాకుల పిటిషన్ కొట్టివేసిన ఢిల్లీ హైకోర్ట్



**శ్రీనగర్, డిసెంబర్ 12:** తనకు విడాకులు కావాలంటూ కోర్టుకెక్కిన నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు, జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన విజ్ఞప్తిని ఢిల్లీ హైకోర్టు కొట్టేసింది. ఈ కేసులో కింది ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఒమర్ అబ్దుల్లాపై ఆయన భార్య పాయల్ అబ్దుల్లా చూపిన క్రూరత్వం ఏమీ లేదని, దీంతో వారికి విడాకులు ఇవ్వడం కుదరదని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తున్నట్లు ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. ఒమర్ అబ్దుల్లా దాఖలు చేసిన పిటిషన్‌లో తన భార్య ఆయనపై క్రూరంగా ప్రవర్తించింది అనడానికి ఎలాంటి స్పష్టమైన ఆరోపణలు లేవని ఢిల్లీ హైకోర్టు అభిప్రాయపడింది. దీంతోపాటు కింది కోర్టు ఇచ్చిన తీర్పుపై వేసిన అప్పీల్ పిటిషన్‌లో కూడా ఎలాంటి మెరిట్స్ లేవని పేర్కొంది. దీంతో విడాకులు మంజూరు చేయాలంటూ ఒమర్ అబ్దుల్లా వేసిన అప్పీల్ పిటిషన్‌లో కూడా ఎలాంటి మెరిట్స్ లేవని పేర్కొంది. దీంతో విడాకులు మంజూరు చేయాలంటూ ఒమర్ అబ్దుల్లా వేసిన ఈ అప్పీల్‌ను డిస్మిస్ చేస్తున్నామని జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ, జస్టిస్ వికాస్ మహాజన్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు ద్వి సభ్య ధర్మాసనం తీర్పు వెలువరించింది. గత కొంతకాలంగా ఒమర్ అబ్దుల్లా, ఆయన భార్య పాయల్ అబ్దుల్లా మనస్పర్థలు చెలరేగడంతో వారు ప్రస్తుతం విడివిడిగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఒమర్ అబ్దుల్లా తమకు విడాకులు మంజూరు చేయాలని కోరుతూ కోర్టుకెక్కారు. అయితే పాయల్ అబ్దుల్లా రాజస్థాన్ కాంగ్రెస్ అగ్రనేత సచిన్ పైలట్ సోదరి కావడం గమనార్హం. మరో వైపు జమ్మూకాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లా కుమార్తె, ఒమర్ అబ్దుల్లా సోదరి అయిన సారా అబ్దుల్లాను సచిన్ పైలట్ ప్రేమ వివాహం చేసుకోవడం మరో విశేషం.

అయితే సచిన్ పైలట్, సారా అబ్దుల్లా కూడా విడాకులు తీసుకున్నట్లు ఇటీవలే తెలిసింది. రాజస్థాన్ ఎన్నికల సంద ర్భంగా సచిన్ పైలట్ దాఖలు చేసిన నామినేషన్ పత్రాల్లో ఈ విషయం వెల్లడైంది. ఎన్నికల అఫి డవిట్‌లో లైఫ్ పార్ట్‌నర్ గురించి వివరాలు అడిగిన స్థానంలో డైవర్స్‌డ్ అని సచిన్ పైలట్ పేర్కొన డంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే సచిన పైలట్, సారా అబ్దుల్లా ఎప్పుడు విడిపోయారు అనేది మాత్రం తెలియరాలేదు. 46 యేళ్ల సచిన్ పైలట్ తన భార్య నుంచి విడిపో యిన విషయాన్ని ఇప్పటివరకు బహిరంగంగా వెల్లడించలేదు.

# ప్రజలరాకుమారి..రాజస్థాన్ డిప్యూటీ సిఎంగా దియాకుమారి

**జైపూర్, డిసెంబరు 12:** రాజస్థాన్ సీఎం పదవికి పోటీపడిన ప్రజలయువరాణి దియాకుమారికి డిప్యూటి ముఖ్యమంత్రిపదవి లభించింది. అలాగే రాజస్థాన్‌లోనిఎస్సీ కులాల్లోబలమైన నేతగా ఉన్న ప్రేమ్‌చంద్ బైర్వాను కూడా రెండవ డిప్యూటి సిఎంగా బిజెపి హైకమాండ్ ఎంపికచేసింది. దియాకుమారి పాత జైపూర్ రాజకుటుంబానికి చెందినవారే. ఎంపిగా రాజ్‌సమంద్ నుంచి ఎన్నికయ్యారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో విద్యాధర్‌నగర్ నియోజకవర్గంనుంచి పోటీచేయాలని బిజెపి హైకమాండ్ ఆదేశించింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీతారామ్ అగర్వాల్ 71 వేల ఓట్ల మెజార్టీతో ఓడించారు. జైపూర్ సంస్థానంలో చివరి రాజుగా పాలించిన రెండవ మాన్‌సింగ్ మనుమరాలిగా దియాకుమారికి పేరుంది. దియాకుమారి కూడా ఓట్లను అభ్యర్థించే సమయంలో జైపూర్ కుమార్తెను గెలిపించండి అనే విజ్ఞప్తి చేసారు. రాజకుటుంబంనుంచి వచ్చిన ఆమెతన నియోజకవర్గ వీధులన్నీ కలియతిరిగి ఓటర్లను అభ్యర్థించడంతో ఆమె ఎక్కువగా ఓటర్లను ఆకర్షించారు. అదే ఆమె మెజార్టీకి కారణం అయింది. 2013లో బిజెపిలో చేరిన దియాకుమారి వరుసగా



మూడుసార్లు ఎన్నికయ్యారు. సవాయ్ మాధోపూర్ నియోజకవర్గం నుంచే 2013లో ఎన్నికయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కూడా గెలిచారు. రాజ్‌సమంద్‌నుంచి ఆమె ఇపుడు ఎంపి కూడా అయితే ఇపుడు రాజీనామా చేయాల్సి వస్తోంది. 52 ఏళ్ల దియాకుమారి తన ప్రచారంలో పర్యావరణం, విద్య, ఆరోగ్యం, మహిళాసాధికారత తను సాధిస్తానని హామీలిచ్చారు. 2019లో ఆమె ప్రభుత్వ పరిధిలోనినేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీకి కూడా సభ్యురాలిగా ఉన్నారుఏ. ఇక ఎస్సీ వర్గాల ఎమ్మెల్యేగా ఉన్న ప్రేమ్‌చంద్ బైర్వా దుదు అసెంబ్లీ స్థానంనుంచి ఎన్నికయానయరు. నవంబరులో జరిగిన ఎన్నికల్లో ఆయన 35 వేల ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్‌కు చెందిన బాబూలాల్ నాగర్‌పై గెలిచారు. కులాలను సమన్వయం చేసేందుకే బైర్వా పేరును బిజెపి హైకమాండ్ ఎంపికచేసిందని తెలుస్తోంది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా బ్రాహ్మణ వర్గంనుంచి రాజ్‌పుత్‌గా డిప్యూటి సిఎం, ఎస్సీలకు డిప్యూటిసిఎంను ఎంపిక చేయడం వెనుక కులాల సమీకరణాలేనని తెలుస్తోంది. బైర్వా కులస్తులు సహజంగానే కాంగ్రెస్ ఓటర్లు. ప్రేమ్‌చంద్ బైర్వా పేరును ఎంపిక చేయడం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు బ్యాంకు కూడగట్టడానికేనని తెలుస్తోంది.

# ఇది కాంగ్రెస్ మనీ హైస్ట్: 351 కోట్లపై మోడీ ఆగ్రహం



**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** జార్ఖండ్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపి ధీరజ్‌సాహుకు సంబంధించిన కార్యాలయాలపై ఆదాయపు పన్నుశాఖ అధికారులు జరిపిన దాడుల్లో ఇప్పటివరకూ 351కోట్ల విలువైన నగదు లభించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అలాగే సుమారు మూడు కిలోల బంగారు ఆభరణాలను కూడా అధికారులు స్వాధీనంచేసుకున్నట్లు తెలిసిందే. దీనితో తమకు సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ చెపుతున్నా ఆ పార్టీపై విమర్శలు ఎక్కడా తగ్గలేదు. తాజాగా ప్రధానిమోడీ హస్తం పార్టీపై ట్విట్టర్‌లో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఉండగా మనీహైస్ట్ (పాపుల ర్‌సిరీస్)అవసరం ఎంరికి ఉందన్నారు. 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ లూటీ కొనసాగుతుంటే భారత్‌లై మనీహైస్ట్ లాంటికల్పిత స్టోరీలు ఎవరికి కావాలి అని మోడీ ట్వీట్‌చేసారు. అలాగే కాంగ్రెస్ సమర్పిస్తున్న మనీ హైస్ట్‌పేరిట బిజెపి షేర్‌చేసిన విడియోను జతచేసారు. ఇదివరకూ కూడా సాహు వ్యవహారంపై మోడీ స్పందించారు. ప్రజలనుంచి దోచుకున్న సొమ్మును ప్రతిరూపాయినీ వెనక్కి రప్పిస్తామని ఇది మోడీ హామీ అని ట్వీట్‌చేసారు. కాగా మనీహైస్ట్ సిరీస్‌కు విపరీతమైన క్రేజ్ ఉంది. బ్యాంక్ దోపిడీల నేపథ్యంలో థ్రిల్లింగ్‌గా సాగే వెబ్‌సిరీస్ ఇది. సాహు కంపెనీలో భారీ నగదు లభ్యమైన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆయన నుంచి వివరణకోరింది. అది ఆయన ప్రైవేటు వ్యవహారమని, పార్టీతో సంబంధం లేదని తెలిపింది. అయితే ఆయన కాంగ్రెస్ ఎంపి అయినందున అంతమొత్తం ఎలా వచ్చిందో అధికారిక ప్రకటన చేయాల్సి ఉందని ఆదేశించింది.

# చరిత్ర తెలియక..దాన్ని తిరగరాస్తున్నారు: అమిత్‌షాకు రాహుల్ కౌంటర్



**న్యూఢిల్లీ,డిసెంబర్12:** దేశ తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూను ఉద్దేశించి కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు.జమ్మూకశ్మీర్‌కు సంబంధించి రెండు కీలక బిల్లులను రాజ్యసభ ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ బిల్లులపై చర్చ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్‌షా మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కేవలం ఒకే వ్యక్తి పొరపాటు వల్ల భారత్‌లో జమ్మూకశ్మీర్ భాగం కావడం ఆలస్యమైందంటూ పరోక్షంగా జవహర్‌లాల్ నెహ్రూను ఉద్దేశించి అన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ భగ్గుమంది. దీనిపై హస్తంపార్టీ నేత రాహుల్ గాంధీ స్పందించారు. మంగళవారం పార్లమెంట్ సమావేశాలకు హాజరైన అమిత్‌షా వ్యాఖ్యలపై మండిపడ్డారు. పండిత్ నెహ్రూజీ తన జీవితాన్ని ఈ దేశానికి అంకితమిచ్చారు. దేశ ప్రజలకోసం ఏళ్లతరబడి జైల్లో ఉన్నారు. అమిత్‌జీకి చరిత్ర తెలియదు. అందుకే పదే పదే దాన్ని తిరగరాస్తూనే ఉన్నారు' అని రాహుల్ దుయ్యబట్టారు. దేశంలో నెలకొన్న ప్రధాన సమస్యల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బీజేపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని ఆయన అన్నారు. కుల గణన, నిరుద్యోగం, దేశంలోని ధనమంతా ఎవరిచేతుల్లో ఉంది. ఇవన్నీ ప్రధాన అంశాలు. వీటిపై చర్చించేందుకు బీజేపీ భయపడుతోంది. అందుకే వీటి నుంచి పారిపోతోంద్ధి అని రాహుల్ ఎద్దేవా చేశారు. జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లును, జమ్మూకశ్మీర్ రిజర్వేషన్ బిల్లును రాజ్యసభ దాదాపు నాలుగు గంటల చర్చ తర్వాత ఆమోదించింది. ఈ రెండిటినీ లోక్‌సభ గతవారమే ఆమోదించింది. రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లులు చట్టంగా మారనున్నాయి. కశ్మీరీ శరణార్థుల నుంచి ఇద్దరిని, పాక్ ఆక్రమిత కశ్మీర్ నిర్వాసితుల నుంచి ఒకరిని శాసన సభకు నామి నేట్ చేసేందుకు కొన్ని వర్గాలకు రిజర్వేషన్ ఇచ్చేందుకు ఈ బిల్లులు వీలు కల్పిస్తాయి.



# శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠకు 60 గంటలపాటు పూజలు

**లక్నో, డిసెంబర్ 12:** అయోధ్యలో శ్రీరాముడు కొలువుదీరడానికి ఇక 40 రోజులు మాత్రమే ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ 2024 జనవరి 22న శ్రీరాముని విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేయనున్నారు. కాశీ పండితులు లక్ష్మీకాంత దీక్షిత్ నేతృత్వంలో 121 మందికిపైగా వేద పండితుల బృందం జనవరి 16 నుండి 22 వరకు రామాలయంలో పూజలు నిర్వహించనున్నారు. శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్టకు ముందు యాగంతో పాటు నాలుగు వేదాల పఠనం ఇలా మొత్తం 60 గంటలపాటు వివిధ పూజాది కార్యక్రమాలు జరగనున్నాయి. శ్రీరామునికి 56 రకాల ప్రసాదాలు సమర్పించిన తర్వాత ప్రధాని మోడీ శ్రీరామునికి ఘనమైన హారతినిస్తారు. జనవరి 17న ఉదయం ఎనిమిది గంటలకు ప్రాణ ప్రతిష్టా కార్యక్రమం ప్రారంభమై, మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగనుంది. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు వివిధ పూజలు తిరిగి ప్రారంభమై రాత్రి 9.30 గంటల వరకు కొనసాగనున్నాయి. అంటే జనవరి 16 నుండి 22 వరకు ప్రతిరోజు దాదాపు 10 నుండి 12 గంటలపాటు రామాల యంలో పూజలు జరగనున్నాయి. జనవరి 22న బాల శ్రీరాముడు గర్భగుడిలో కొలువుదీర నున్నాడు. ఈ పూజాదికాల కోసం ఆలయ ప్రాంగణంలో పలు మండపాలు, హోమగుం డాలు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ ఫోర్స్‌కు చెందిన సాయుధ బృందం అయోధ్యలో త్వరలో ప్రారం భం కానున్న అంతర్జాతీయ విమానాశ్ర యానికి భద్రతను అందించనుంది. డిసెంబర్ నెలాఖరు లోగా విమానాశ్రయం మొదటి దశ పూర్తవుతుంది. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు.

# వివేక్ రామస్వామిని చంపేస్తానని బెదిరింపులు



**వాషింగ్టన్, డిసెంబరు 12:**రిపబ్లికన్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న వివేక్ రామస్వామికి బెదిరింపులు వచ్చాయి. ఓటర్ నోటిఫికేషన్‌కు ప్రతిస్పందనగా ఓ వ్యక్తి వివేక్‌ను చంపేస్తానంటూ సందేశం పంపాడు. అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న వివేక్ ప్రచారంలో భాగంగా రాబోయే ఈవెంట్ల సమాచారం గురించి ఓటర్లకు నోటిఫికేషన్లను పంపించారు. దీనికి వచ్చిన స్పందనల్లో ఓ వ్యక్తి వివేక్‌ను చంపే స్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. రాబోయే ఈవెంట్లు తనకు మంచి అవకాశాన్ని కల్పించ బోతున్నాయని, ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరినీ చంపుతానంటూ సందేశం పంపాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు న్యూహాంప్‌షైర్‌లోని డోవర్ నుంచి ఈ సందేశాలు వచ్చినట్లు గుర్తించారు. టైలర్ ఆండర్సన్ అనే వ్యక్తి ఈ బెదిరింపు సందేశాలు పంపినట్లు గుర్తించి అరెస్టు చేసినట్లు ఎఫ్‌బిఐ అఫిడవిట్‌లో వెల్లడించింది. నిందితుడిపై నేరం రుజువైతే, ఐదేళ్ల జైలు శిక్షతో పాటు 2.50 లక్షల డాలర్ల జరి మానా పడే అవకాశం ఉంది. తనకు బెదిరింపులు రావ డంపై రామస్వామి స్పందించారు. 'బెదిరింపు సందేశాలకు వేగంగా స్పందించి నింది తుడిని అరెస్టు చేసినందుకు దర్యాప్తు సంస్థలకు నా కృతజ్ఞతలు. నా చుట్టూ ఉండి నన్ను రక్షించిన నా బృం దాలకు ధన్యవాదాలు' అని తెలిపారు. ఇదిలా ఉండగా, రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారతీయ అమెరికన్లు నిక్కీ హేలీ, వివేక్ రామస్వామితో పాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్, న్యూజెర్సీ మాజీ గవర్నర్ క్రిస్ క్రిస్టీలు పోటీ పడుతున్నారు. ఈ రేసులో 60శాతం రిపబ్లికన్ ఓటర్ల మద్దతుతో డొనాల్డ్ ట్రంప్ అగ్రగామిగా ఉన్నారు. రెండో స్థానంలో వివేక్ రామస్వామి కొనసాగుతున్నారు.

### ప్రైవేటు సంస్థల నుంచి అవార్డులు..

# ఉద్యోగులకు కేంద్రం కొత్త రూల్స్



**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** ప్రైవేట్ సంస్థల నుంచి అవార్డులు అందుకునే విషయంలో ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. వాటిని అంగీకరించే ముందు సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవలని స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని కేంద్ర ప్రభుత్వ విభాగాలకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. 'ప్రైవేట్ సంస్థలు ఇచ్చే అవార్డులు స్వీకరించే ముందు ప్రభుత్వ ఉద్యోగులు సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి తీసుకోవాలి. సదరు ఉద్యోగి పనిచేస్తున్న మంత్రిత్వ శాఖ లేదా విభాగం సెక్రటరీ నుంచి ఈ అనుమతులు పొందాలి. ఇక ప్రభుత్వ కార్యదర్శులు, సెక్రటరీ ర్యాంక్ అధికారులు ఈ అవార్డులు స్వీకరించాలంటే, కేబినెట్ సెక్రటరీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి'అని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేట్ సంస్థల నుంచి అవార్డులు స్వీకరిం చేందుకు అధికారులు అనుమతులివ్వాలని సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతేకాకుండా ఈ అవార్డులు నగదు లేదా ఇతర సదుపాయాల రూపంలో ఉండకూడదని స్పష్టం చేసింది. 1964 నాటి కేంద్ర సివిల్ సర్వీసెస్ నిబంధనల ప్రకారం, ఏ ప్రభుత్వ ఉద్యోగి ప్రైవేటు వ్యక్తుల నుంచి అవార్డులు తీసుకోకూడదు. ఆ ఉద్యోగి గౌరవార్థం జరిగే ప్రైవేటు కార్యక్రమాలకు హాజరుకాకూడదు. అయితే ఈ నిబంధనలను ఆ తర్వాత పలుమార్లు మార్చారు. చివరిసారిగా 2000 సంవత్సరంలో దీనిపై ఉత్తర్వులు జారీచేస్తూ, ప్రైవేట్ సంస్థలు, ట్రస్ట్‌లు ఇచ్చే ద్రవ్య ప్రయోజనాల అవార్డులను తీసుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు. అయితే ఈ నిబంధనలను ఉద్యోగులు సరిగా పాటించకపోవడంతో తాజాగా కేంద్రం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. వీటిని ఉద్యోగులంతా తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసింది.

# సిఇసి,ఇసిల హోదాలు యధాతథం

### వివాదస్పదమైన ఈ బిల్లులో కేంద్రం కీలకమార్పులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** కేంద్రప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి తీసుకొచ్చిన బిల్లులో కేంద్రం కీలకమార్పులుచేసినట్లు తెలుస్తోంది. గతంలో మాదిరిగానే సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా సిఇసి ఇతర ఎన్నికల కమిషనర్ల హోదాను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. విపక్షాలు, మాజీ సిఇసిలనుంచి వచ్చిన ఆందోళనల నేపథ్యంలో కేంద్రం ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇసిల నియామకాలకు సంబంధించి కేంద్రం ఇటీవలప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక షరతులు, పదవీకాలం బిల్లు 2023ను ఈ ఏడాది ఆగస్టులో రాజ్యసభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇందులో ఎన్నికల కమిషనర్ల హోదాలో మార్పులుచేసింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా సిఇసి, ఇసిల హోదా ఉండగా ప్రతిపాదిత బిల్లులో దాన్ని మార్చింది. వీరికి కేబినెట్ సెక్రటరీలతో సమాన హోదాను ఇస్తామని బిల్లులో వెల్లడించింది. దీనితో ఈమార్పును విపక్ష నాయకులు కొందరు మాజీ సిఇసిలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈనిర్ణయం ఎన్నికల కమిషన్ స్వతంత్రతను దెబ్బతీసినట్లేనని ఆరోపించారు. అందువల్లనే తాజాగా బిల్లులో కేంద్రం కొన్ని సవరణలు చేసింది. సిఇసి ఇతర కమిషనర్లకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా వేతనాలు చెల్లించాలి అని నిర్ణయించారు. ఈ సవరణతో సిఇసి, ఈసీలు పదవుల్లో ఉండగా వారిపై ఎలాంటి సివిల్,క్రిమినల్‌చర్యలు చేపట్టేందుకు వీలుండదు. ఈ బిల్లులోమరో కీలక అంశం కేంద్రప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ నియామకాలు ఎంపికకమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర మంత్రిని తీసుకురావడం ఎన్నికల కమిషనర్ల నియా మకాలపై పార్లమెంటులో చట్టం చేసేవరకూ ప్రధాన మంత్రి నేతృత్వంలో లోక్‌సభలో విపక్షనేత సిజైని





కలిసి ఈనియామకాలు చేయా లని సుప్రీంకోర్టు మార్చిలో తీర్పునిచ్చింది. అయితే తాజా బిల్లు ప్రకారం ఈ నియామకాల కోసం ప్రధాని నేతృత్వంలో త్రిసభ్య సంఘం ఏర్పాట వుతుంది. దీనిలో లోక్‌సభ విపక్ష నేత ప్రధానినియమించే ఒక కేబినెట్‌మంత్రి సభ్యులుగా ఉంటారు. ఈ ప్రతి పాదిత కమిటీపైనా విపక్షాలు తీవ్ర అభ్యంతరం చెప్పాయి.అయితే దీనిలో కేంద్రం ఎలాంటి మార్పులు తీసుకురాలేదు. ఈబిల్లును ఆగస్టులోనే రాజ్యసభలో ప్రవేశపెట్టగా అప్పుడు దీనిపై ఎలాంటి చర్చజరగలేదు. తర్వాత సెప్టెంబరులో జరిగిన ప్రత్యేక సమావేశాల్లో బిల్లును తీసుకు రావాలని భావించినా అదిసాధ్యపడలేదు.తాజాగా సవరణలతో కూడిన బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు.

# విద్యలో ఏపి దేశంలో మూడోస్థానం

## జగన్ పాలనలో చదువుల విప్లవం: మంత్రి కారుమూరి

## రాష్ట్ర అభివృద్ధి కోసం మళ్లీ జగన్ రావాలి: డిప్యూటీ సీఎం రాజన్నదొర

## చోడవరంలో సామాజిక సాధికార బస్సుయాత్ర

**చోడవరం, డిసెంబర్ 12, ప్రభాతవార్త** ఉత్తరాంధ్రలో 3వ విడత సామాజిక సాధికార బస్సు యాత్ర చోడవరం నియోజకవర్గంలో ఆశేష జనవాహిని మధ్య అపూర్వంగా సాగింది. వేలాది బైక్‌లు, వందలాది కార్లతో ర్యాలీ నిర్వహించి వైసీపీ ప్రజా ప్రతినిధులకు అఖండ స్వాగతం లభించింది. చోడవరం నియోజకవర్గ పరిధిలోని రోలుగుంటలో జై జగన్ అంటూ హర్షధ్వానాలతో ముందుకు




సాగింది. అనంతరం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. వడ్డాది జంక్షన్ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, పౌర సరఫరాల మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్, ఉత్తరాంధ్ర వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఎంపీలు నందిగాం సురేష్, భీశెట్టి సత్యవతి, ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, ఉమాశంకర్ గణేష్, అదీప్‌రాజుతో పాటుగా ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి హాజరయ్యారు.

**సంక్షేమం, అభివృద్ధి కోసం మరోసారి జగన్ సీఎం కావాల్సిన ఆవశ్యకత ఉంది : డిప్యూటీ సీఎం రాజన్న దొర**

వడ్డాది జంక్షన్‌లో జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమం కోసం మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు. మళ్లీ జగన్ రావాలి... సీఎం జగన్ కావాలి అంటూ సభలో ఆయన నినదించారు. సమరానికి సైనికుల్లా.... అన్నలారా... అమ్మలారా... ముందుకు రండి... వైఎస్సార్ జెండాను ఎగురవేయండి... అంటూ రాజన్న దొర సభా వేదికపై పాటను ఆలపించి ఉత్సాహపరిచారు.

**జగన్ పాలనలో రాష్ట్రంలో చదువుల విప్లవం, విద్యారంగంలో దేశంలోనే 3వ స్థానం : మంత్రి కారుమూరి**

పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలు, కులాలు, మతాలు, వర్గాలు చూడకుండా సంక్షేమ పథకాలను అందించాలని సీఎంగా జనగ్ బాధ్యతలు చేపట్టగానే కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారని,అదే బాబు సీఎం కాగానే జన్మభూమి కమిటీలు వేసి వారు చెప్పిన వారికి అందించాలని ఆదేశాలు ఇచ్చారని మండిపడ్డారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పుకునేలా చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చేది వెన్నుపోట్లు పథకమే,

**బాబు, పవన్ తెలంగాణ బర్రెల అక్కను చూసి బుద్ది తెచ్చుకోవాలి : ఎంపీ నందిగాం సురేష్**

ఎంపీ నందిగామ సురేష్ మాట్లాడుతూ 40 ఏళ్లకు పైబడి రాజకీయానుభవం, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు బీసీ, ఎస్సీ, ఎస్టీలను అనుమానపరచగా, జగన్ అధికారం చేపట్టిన తర్వాత బడుగు, బలహీన వర్గాల అభున్నతి కోసం సామాజిక సాధికారతను సాధించి చూపారని కొనియాడారు. రాష్ట్రంలో పేదరికం తగ్గిందంటే కారణం జగన్ తాను చేసిన పాదయాత్రలో ప్రజా సమస్యల పట్ల ఆవేదనతో తీసుకున్న చర్యలేనని గుర్తు చేశారు. తాత్కాలికంగా బెయిల్ వచ్చింది కానీ, చేసిన తప్పులకు ఏదోనాడు శిక్షలు తప్పవని న్యాయస్థానాలు పేర్కొంటున్నాయని వివరించారు. బాబు, లోకేష్ సైకోలు కాబట్టే వారిని ఎన్నికల్లో ఓడించారని పవన్ తన రాజకీయా పార్టీని పెట్టి చంద్రబాబుకు అద్దెకి ఇస్తున్నాడని మండిపడ్డారు. జగన్ సింగిల్ గా వస్తూ సవాల్ చేస్తున్నా సరే పొత్తులు లేకుండా రావడానికి బాబు, పవన్‌లకు దమ్ము లేదని ఎద్దేవా చేశారు.

**బాబు పాలనలో వ్యవసాయంలో మైనస్ గ్రోత్, జగన్ ఏలుబడిలో జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్ : మంత్రి ధర్మాన ప్రసాదరావు**

రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రం ఏ పరిస్థితుల్లో ఉందో, నాలుగున్నరేళ్ల కాలంలో సీఎం జగన్ పాలనలో ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బాబు హయాంలో వ్యవసాయం రంగం మైనస్ గ్రోత్‌లో పడిపోగా, ముఖ్యమంత్రి జగన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత 5.56 శాతంతో వ్యవసాయ రంగం పురోగమించిందని కేంద్ర ప్రభుత్వం విరించిందన్నారు.

బాబు హయాంలో వ్యవసాయ రంగం 16వ స్థానంలో ఉంటే వైసీపీ ప్రభుత్వ పాలనలో వ్యవసాయ రంగం 4వ ర్యాంక్‌ను జాతీయ స్థాయిలో కైవశం చేసుకుందని వెల్లడించారు. అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో చోడవరంలో వార్ వన్‌సైడ్ అని సామాజిక సాధికార బస్సు యాత్రకు హాజరైన జనసందోహాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు.



## సమనస గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థత

**- పరామర్శించిన జెసి, జక్కంపూడి, కుడిపూడి**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం సమనస వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం తల్లిదండ్రులు తెచ్చిన బిర్యాని దాచి సోమవారం కూడా వసతి గృహం ఆహారంతో కలిపి తినడంతో మంగళవారం మధ్యాహ్నం సుమారు 15 మంది విద్యార్థులకు కడుపునొప్పి వాంతులతో అనారోగ్యానికి గురయ్యారని హాస్టల్ సూపరింటెండెంట్ శంకర్రావు తెలిపారు. దీంతో సమీప భీమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రాథమిక కేంద్రం వైద్య సిబ్బంది వైద్య చికిత్సలు అందించడంతో 9 మంది విద్యార్థులు సాధారణ స్థితికి చేరుకున్నారు. వీరిలో 6గురు పరిస్థితిని మరింత అస్వస్థతకు లోనుకావడంతో భీమనపల్లి వైద్యులు సూచన మేరకు అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులు సాత్విక్, అభిషేక్‌పాల్, కృష్ణ, డేవిడ్‌రాజు, పి.గౌడ్, ఓ రవిచరణ్‌లకు ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రి నందు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, శాసనమండలి సభ్యులు కుడుపూడి సూర్య నారాయణ రావు, రాష్ట్ర ఆహారకమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్, జనసేన నేత కొప్పుల నాగమానస, టిడిపి నేత వలవల శివరావు, వైసిపి నేత కుడుపూడి త్రినాథ్ తదితరులు చిన్నారులను పరామర్శించారు. మంత్రి పినిపే విశ్వరూప్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంప్రదించారు.

# వైఎస్సార్సీదుకాణం ఖాళీ ఖాయం

**- 3నెలల ముందుగానే చేతులెత్తేసిన జగన్**

**- ఓటమి భయంతోనే వైఎస్సార్సీ రాజకీయ బదిలీలు**

**- మీడియా సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా**

**అమరావతి, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** తనకు ,తన పార్టీకి ఓటమి ఖాయమని గ్రహించే జగన్‌రెడ్డి మూడు నెలల ముందే పూర్తిగా చేతులెత్తేశారని,ఎన్నికల కోసం కొత్తజిమ్మిక్కులకు పాల్పడుతూ , రాజకీయ నాయకుల బదిలీలకు తెరతీశారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు.



నాలుగున్నరేళ్లుగా ఒక నియోజక వర్గాన్ని అంటి పెట్టుకుని ఉన్నవారు అక్కడే పనికి రాకపోతే మరో నియోజక వర్గంలో ఎలా పనికొస్తారో ఎలా గెలుస్తారో జగన్ రెడ్డిచెప్పాలనారు. మంగళవారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకచోట చెల్లని కాసులు మరోచోట ఎలా చలామణి అవుతాయో ఆయన చెప్పాలన్నారు. 151 మంది వైకాపా ఎమ్మెల్యేల్లో సగం మంది ఈసారి ఆపార్టీనుంచి పోటీకివిముఖత చూపుతున్నారన్నారు. జగన్‌రెడ్డి ముగ్గురు మంత్రుల్ని ,ఒక మాజీమంత్రిని ఇతర నియోజకవర్గాలకు పంపించారని అన్నారు. చిలకలూరిపేట ప్రజలకు నచ్చనివారు గుంటూరు పశ్చిమంలో ఎలా నెగ్గుకొస్తారన్నారు. పెడన నియోజకవర్గంలో జనం చీకొట్టిన వ్యక్తి, మరో నియోజకవర్గంలో ఎలా పనికొస్తారన్నారని వ్యాఖ్యానించారు. వీటన్నింటికీ జగన్‌సమాధానం చెప్పాలన్నారు. సాక్షాత్తూ మంగళగిరివైకాపా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మీరు వద్దు..మీ పార్టీవద్దు అని జగన్‌రెడ్డికి మొరపెట్టుకుని వైకాపాకు రాజీనామా చేశారంటే, మిగిలిన ఎమ్మెల్యేల పరిస్థితిఏంటో ముున్ముందు ఎలా ఉంటుందో వారే ఆలోచించుకోవాలన్నారు. నాలుగున్నరేళ్లుగా రాజధాని ప్రాంతంలో ఎమ్మెల్యేఆ ఉంటూ, చేయకూడని దారుణాలన్నీ చేసిన ఆళ్ల చివరకు ఓటమి భయంతోనే రాజీనామా చేసి నియోజకవర్గం వదిలి జంప్ అయ్యారన్నారు. అలాగే గాజువాక వైకాపా ఇన్‌చార్జి జంప్ , అలాగే టిడిపి నుంచి వైకాపాలోకి వెళ్లిన ముగ్గురు ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో అడుగుపెట్టి ఇప్పటికే నెలలుగడిచాయన్నారు. వైకాపాలోని 151 మంది ఎమ్మెల్యేల్లో సగం మందికిపైగాసభ్యులు అధికారపార్టీ నుంచి పోటీ చేయటానికి విముఖత చూపుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో ప్రజలే అర్థం చేసుకోవాలన్నారు. చంద్రబాబు కనుసైగ చేస్తే వైకాపాలో సగం మందిఎమ్మెల్యేలు టిడిపిలోకి రావటానికి సిద్ధంగా ఉన్నారని, జగన్‌రెడ్డిని నమ్మినందుకే అధికారపార్టీఎమ్మెల్యేలు ఇతర పార్టీలఅధ్యక్షుల చుట్టూ తిరిగే దుస్థితికి వచ్చారన్నారు. ఇతరపార్టీలు తలుపులు తెరిస్తే వైకాపా కుచెందిన 75మంది ఎమ్మెల్యేలు గోడ దూకటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. చాలామంది వైకాపా ఎమ్మెల్యేలు టిక్కెట్లు ఇవ్వకపోయినా పరవాలేదు. తమను టిడిపిలో చేర్చుకోండని చంద్రబాబును బతిమాలుతున్నారని అన్నారు. ఉత్తరాంధ్రలోని ఒక మంత్రి కుటుంబం కూడ టిడిపితో టచ్‌లో ఉందన్నారు. చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇస్తే వైకాపా దుకాణంపూర్తిగా మూతపడటం ఖాయంఅన్నారు. టిడిపితోపాటు జనసేనతో కూడ వైకాపా ఎమ్మెల్యేలు సంప్రదింపులు జరుపుతున్నారని అన్నారు. జగన్‌రెడ్డిని నమ్మినందుకే వైకాపా ఎమ్మెల్యేలకు నేడు ఇతరపార్టీల అధ్యక్షుల కాళ్లుపట్టుకునే పరిస్థితివచ్చిందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో చాలామంది తమకు పోటీచేసే ఆలోచనలేదని, టిక్కెట్లు కేటాయించవద్దని వైకాపా రీజనల్‌ఇన్‌చార్జిలకు బహిరంగంగానే చెబుతున్నారని అన్నారు. వైకాపా పని, జగన్‌రెడ్డి పనిఅయిపోయాయని, ఎన్నికలకు మూడు నెలల ముందే చేతులెత్తేసిన రాజకీయపార్టీగా వైకాపా రాష్ట్రచరిత్రలో కొత్తరికార్డు సృష్టించిందన్నారు.

జగన్‌రెడ్డి చేయించిన అన్ని సర్వేలు వైకాపాకు సింగిల్ డిజిట్‌కూడ రాదని తేల్చాయని, జగన్‌రెడ్డి విచ్చలవిడి అవినీతి, దోపిడీతో వైకాపా ఎమ్మెల్యేలు ప్రజలకు ముఖం చూపించలేని దుస్థితికి వచ్చారన్నారు.175 నియోజకవర్గాల్లో పోటీచేసే వైకాపా అభ్యర్థుల్ని ప్రకటించే ధైర్యం జగన్‌రెడ్డికి ఉందా?అని ప్రశ్నించారు. 90రోజులపుల్లో ఎన్నికలొస్తుంటే ఇంకా ఊకదంపుడు ఉపన్యాసాలు, ఉత్తుత్తి మాటలతో ప్రజల్ని నమ్మించాలని జగన్‌రెడ్డి చూస్తున్నారన్నారు.

జగన్‌రెడ్డిని నమ్మిన పాపానికి ప్రజలు రోడ్డునపడితే, ఉపాధ్యాయులు, ఉద్యోగులు విషం తాగుతున్నారన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది జీతాల కోసం ఆర్తనాదాలు చేస్తున్నారని అన్నారు.

రాష్ట్రమంతా తనకు, తనపార్టీకి ప్రజలు శాశ్వతంగా సమాధికట్టబోతున్నారని జగన్‌రెడ్డి తెలుసుకునేసరికి వైకాపా కథ ముగుస్తుందన్నారు. 2024 ఎన్నికల్లో సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-జనసేన అద్భుత విజయం సాధించబోతున్నాయని అన్నారు. ఆ కాంబినేషన్‌కు భయపడే జగన్‌రెడ్డి మూడు నెలల ముందే చేతులెత్తేశారన్నారు.

# జగ్గయ్యపేటలో దారుణం: ఐదేళ్ల చిన్నారిని చిత్రహింసలకు గురిచేసిన కసాయి తండ్రి, నాయనమ్మ



బాధిత బాలిక నుండి వివరాలు తెలుసుకుంటున్న ఎస్ఐ ఆనంద్ కుమార్.

**జగ్గయ్యపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో హృదయాలను గాయపర్చే దారుణ సంఘటన చోటుచేసుకుంది. కన్న కూతురిని తండ్రి, నాయనమ్మ చిత్రహింసలకు గురిచేశారు. నివాశిత ప్రాంతవాసులు గమనించి అధికారులకు తెలియజేయటంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. సేకరించిన సమాచారం ప్రకారం పట్టణంలోని నాగమయ్య బజార్‌లో నివాసం ఉంటున్న నక్కల ప్రవీణ్‌కు ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం కాగా భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావటంతో విడిపోయి విడాకులు తీసుకున్నారు. అనంతరం నందిగామకు చెందిన తిరుపతమ్మను రెండో పెళ్ళి చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె జన్మించింది. నాలుగేండ్ల క్రితం తిరుపతమ్మ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే ఐదేండ్ల వయసుగల కూతురుతో తండ్రి ప్రవీణ్, నాయనమ్మ గోవర్ధనమ్మ జీవిస్తున్నారు. వడ్రంగం పనిచేస్తున్న ప్రవీణ్ తన మూడో పెళ్ళికి కూతురు అడ్డు అవుతుందని, అడ్డుతొలగించుకోవాలని బాలికను ఇంటి నుండి బయటకు రానివ్వకుండా ఇంటిలోనే కిటికీలకు తాళ్ళతో కట్టివేస్తూ, ఆహారం సరిగా ఇవ్వకుండా నీరసించి అనారోగ్యానికి గురయ్యేట్లు చేస్తున్నాడు. తాను బయటకు వెళ్ళేప్పుడు కట్టివేసి బకెట్టులో కూర్చోబెట్టి వెళ్ళేవాడు. మంగళవారం చుట్టుప్రక్కల వారికి అనుమానం రాగా స్థానిక యువకులు వాలంటీర్లు, సచివాలయ మహిళా పోలీసు, ఐసిడిఎస్ అధికారులతో కలిసి ఇంటిలోకి వెళ్ళి పరిశీలించగా బాలికను బాత్‌రూమ్‌లో బకెట్టులో కూర్చోబెట్టిన వైనం కన్పించింది. దీంతో బాలిక తండ్రి, నాయనమ్మలను పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ ఆనంద్ కుమార్ విచారణ చేపట్టారు. బాలికను ప్రశ్నించి ఏవిధంగా వారు హింసలు పెట్టారో తెలుకున్నారు. కేవలం పెరుగన్నం పెడుతూ, చేతులు కాళ్ళుకట్టివేస్తూ తనను ఏవిధంగా హింసించారనేది ఎస్ఐ బాలిక నుండి తెలుసుకుని విస్తుబోయారు. కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### ఆర్టీసి బస్సులో లభించిన 870 గ్రాముల గంజాయి

ఏపిఎస్ఆర్‌టిసి బస్‌డిపోకు చెందిన బస్సులో గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా రావాణా చేస్తున్న 870 గ్రాముల గంజాయి పొట్లాలు లభించాయి. జగ్గయ్యపేట డిపో బస్సు సోమవారం తిరుపతి వెళ్తున్న సందర్భంగా కావలి పట్టణం వద్ద బస్సులో పోలీసులు తనిఖీ చేసిన సందర్భంలో అనుమానాస్పదంగా రెండు ప్రయాణ సంచులు కన్పించాయి. ఈ సంచులు ఎవరివని పోలీసులు ఆరా తీసినా ఫలితం లేకపోయింది. దీంతో అక్కడి పోలీసులు ఈగంజాయి సంచులను జగ్గయ్యపేట ఆర్టీసి డిపోకు అందజేయాలని సూచించారు. డిపో అధికారులు వాటి తాళాలను తొలగించి పరిశీలించగా మూడు ప్యాకెట్లలో దాదాపు 870 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే డ్రైవర్ల ద్వారా జగ్గయ్యపేట పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఎస్ఐ డి ఆనంద్ కుమార్ ఈసంఘటనపై కేసు నమోదుచేశారు. ఈ గంజాయి సంచులు ఎవరివి, ఎక్కడి నుండి వీటిని ఎక్కడకు తరలిస్తున్నారనే అంశాలపై విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ ఆనంద్‌కుమార్ తెలిపారు.



## రాయలసీమ బలిజలపై వైఎస్సార్సీ చిన్నచూపు

**-మాజీ టిటిడి బోర్డుసభ్యుడు రమణ**

**తిరుపతి,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమలో బలిజలను అధికార వైసిపి నేతలు చిన్నచూపు చూస్తూ రాజకీయంగా అణగదొక్కుతున్నారని టిటిడి బోర్డుమాజీ సభ్యుడు ఓవి రమణ ఆవేదన వ్యక్తం చేశాడు. టిడిపి అధికారంలోకి వస్తే రాయలసీమలోని అన్ని నియోజకవర్గాలలో బలిజలకు రాజకీయంగా సముచిత స్థానం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మంగళవారం తిరుపతిలోని ఓ హోటల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపిలో పనిచేశానని, అయితే ఒక సామాజిక వర్గ నేతలే ముఖ్యనేతలుగా చలామణి అవుతున్నారనాన్నరు. వైసిపిలో అణగదొక్కేధోరణి ఉండటంతోనే పార్టీ వీడానన్నారు.

# తిరుమల సమాచారం



## భారీ వర్షాలతో శేషాచలంపై కమ్ముకున్న మంచు

**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** గతవారం కురిసిన భారీ వర్షాలకు తోడు వాతావరణంలో మార్పురావడంతో కలియుగ వైకుంఠం తిరుమలలో చలితీవ్రత పెరిగింది. ఇటీవల వర్షాలు కురుస్తుండంతో చల్లటిగాలులు వీస్తున్నాయి. తిరుమలలో చలితీవ్రత పెరిగింది. భక్తులు చాలామంది సాయంత్రం 5గంటల తరువాత గదుల నుంచి బయటకు రావాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవడం కనిపిస్తోంది. వసతిగృహాల్లో వేడినీటిని అందించేలా చూస్తున్నారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు, ఫుడ్‌కోర్డుల్లో అన్నప్రసాదాలను వేడివేడిగా అందిస్తున్నారు. తెల్లవారుజాము కూడా మంచు దట్టంగా కమ్మేస్తుండటంతో ఆలయం పరిసరాలు చలివాతావరణం నెలకొంది.

## తెలంగాణ ఆర్థికంగా అభివృద్ధికి వనరులపై దృష్టి

**- రైతు భరోసా అమలుకు త్వరలోనే విధివిధానాలు**

**- శ్రీవారి సేవలో ఉపముఖ్యమంత్రి భట్టి**



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు,చల్లనిచూపులతో తెలంగాణారాష్ట్రంలో ప్రజాపాలనకు శ్రీకారం జరిగిందని తెలంగాణా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చేయడానికి, పేదప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వనరులు సమకూర్చుకునే దిశగా అడుగులేస్తామని,విద్యుత్‌శాఖ పనితీరు మెరుగు పరచుకునే రీతిలో పనితీరు సాగిస్తామన్నారు. దశాబ్ధకాలం తరూవాత తెలంగాణా ప్రజలు అభివృద్ధికి పట్టం గట్టారని, కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని కాపాడుకునేలా ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే తెలంగాణాప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించారన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించే శక్తిని ఇవ్వమని స్వామివారిని వేడుకున్నానన్నారు. తెలంగాణా,ఆంధ్రప్రదేశ్ తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈనెల 28వతేదీ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మరిన్ని సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని భట్టి తెలిపారు. రాష్ట్రంలో రైతు భరోసా అమలుచేయడానికి విధివిధానాలు త్వరలోనే ఖరారుచేస్తామని చెప్పారు. మంగళవారం ఉదయం అతిథిగృహం నుండి ఆలయం వద్దకు చేరుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కుటుంబసమేతంగా ఆలయంలోనికిచేరుకున్న ఆయన ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,2024 నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలను అందజేశారు.

## ఇంద్రకీలాద్రిలో భక్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లికార్జునరావుకు దుర్గమ్మ మెమొంటో అందిస్తున్న ఆలయ సిబ్బంది

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 12, ప్రభాతువార్త' :** విజయవాడ నగర శాస్త్రీయ సంగీత ప్రియులకు మల్లాది సోదరుల గానామృతం భక్తితన్మయత్వంలో ఓలలాడించింది. మినిస్ట్రీ ఆఫ్ టూరిజం భాగస్వామ్యంతో దుర్గమ్మ ఆలయ నేతృత్వంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా దుర్గాఘాట్లో మంగళవారం నిర్వహించిన సాంస్కృతికకార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా

**- దుర్గమ్మ సన్నిధిలో విఐపిలు:**

బెజవాడ దుర్గమ్మ ను మంగళవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లికార్జునరావు దర్శించుకున్నారు. వారికి ఆలయమర్యాదలతో స్వాగతం పలికిన తరువాత దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, తదుపరి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెుంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- సహస్ర లింగార్చనతో మల్లేశ్వరునికి అభిషేకం :**

దుర్గమ్మ ఆలయంలో దుర్గమ్మకు అర్చకస్వాములు నిత్యోత్సవాలైన ఖడ్గమాల పూజ, కుంకుమపూజ, సుప్రభాతం, చండీహోమం, శాంతికళ్యాణాలను వేదోక ్తంగా నిర్వహించారు. అదేవిధంగా పవిత్ర కార్తీకమాసంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్థిస్తూ వేదోక ంగా సహస్ర లింగార్చనను నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

## సామాజిక న్యాయంతోనే సాధికారత

**ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా**

**రాజంపేట అర్బన్, డిసెంబరు 12 ప్రభాతవార్త**



రాష్ట్రంలో బడుగు బలహీనవర్గాలకు సామాజిక న్యాయం చేసి సాధికారత చూపించామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం రాజంపేటలో జరిగిన సమాజిక సాధికార బస్సుయాత్ర ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన జరిగింది. రాజంపేట సాధికార యాత్రలో వేలాదిగా జనం పాల్గొన్నారు. బహిరంగసభలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. సభ అసాంతం ప్రజలు కదలకుండా ఉన్నారు. మధ్య మధ్యలో జై జగన్ నినాదాలతో సభాస్థలి దద్దరిల్లింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు అవుతుందన్నారు. కానీ సామాజిక సాధికారత అన్నది ఒక నినాదంగానే ఉండిపోయిందన్నారు. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో జగనన్న పాలనలో సామాజిక సాధికారత ఒక విధానంగా మారిందన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయంతో సామాజిక సాధికారత సాధించి చూపారన్నారు. తక్కువ కులాలుగా చూసి అవమానించిన దుర్మార్గుడు చంద్రబాబు అయితే, వారిని అక్కున చేర్చుకుని వారి జీవితాలు ఉన్నతంగా ఉండాలని అనుక్షణం తపించిపోతున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డి మాట్లాడుతూ మాటలతో సరిపెట్టకుండా ఆలోచనలతో ఆగిపోకుండా, ఆచరణలో అనేక పథకాలతో పేదల ఆర్థికస్థాయిని పెంచారన్నారు.




# జమ్మూకాశ్మీర్‌పై 370 ఆర్టికల్ తీర్పు దురదృష్టకరం

## - సిపిఐ జాతీయకార్యదర్శి డాక్టర్ నారాయణ

**తిరుపతి,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూకాశ్మీర్‌పై 370 ఆర్టికల్‌పై వచ్చిన తీర్పు దురదృష్టకరమని, న్యాయవ్యవస్థ ఒక పంజరంలో చిలుకలా మారిందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ వ్యాఖ్యానించారు. తెలంగాణా లో కెసిఆర్ వ్యవహరించిన తీరుతోనే ఎన్నికల్లో ఓటమికి కారణమని, ఆంధ్రప్రదేశ్‌లోనూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి, నియంతృత్వ ధోరణితో పరిపాలన సాగిస్తుండటం వల్ల ఓటమి తప్పదని ఆయన జోస్యం చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం తిరుపతిలోని పార్టీ కార్యాలయంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ మీడియాతో మాట్లాడారు. నియంతృత్వ ధోరణితో పరిపాలన సాగిస్తున్న జగన్‌కు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. పరిపాలన దక్షత లేకుండా, ప్రజాస్వామ్య హక్కులను ,బాధ్యతలను విస్మరించి రాక్షసపాలన సాగించాడని విమర్శించారు. ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చినంత మాత్రం జగన్‌కు ఏమీ ఒరగదని, తనపై ఉన్న వ్యతిరేకతను ఎమ్మెల్యేలపై చూపుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణా ఎన్నికల ఫలితాలు ఆంధ్రప్రదేశ్‌లో పునరావృతం కాబోతున్నాయన్నారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో 60వేల ఎకరాల్లో పంటనష్టం జరిగిందని, ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలనలు జరపకుండా గాల్లోనే తిరుగుతూ చూడటం ఈ రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. రాష్ట్రంలో వైసిపి, కేంద్రంలో బిజెపి పాలనపై ప్రజలు విసిగిపోయారని అన్నారు. బైజూస్ సంస్థ ద్వారా ఆన్‌లైన్ తరగతులు బోధిస్తామని బజాజ్‌సంస్థకు అప్పగించి వేలాదిమంది విద్యార్థుల తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. బైజూస్, బజాజ్ కార్యాలయాలపై దాడులకు పూనుకుని బాధితులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 55వేలమంది అంగన్‌వాడీ కార్మికులు పనిచేస్తుంటే వారికి ప్రభుత్వం తరపున కనీస వేతనం మంజూరుచేయలేదని విరుచుకుపడ్డారు. జీతాలు పెంచితే పథకాలు ఆగిపోతాయని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మీడియాతో వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. గ్రామసచివాలయాల ద్వారా సర్వేచేసి తుఫాన్‌కు నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వేలరూపాయలు తక్షణ సాయం అందించాలన్నారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు హరినాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శివారెడ్డి, తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణమ్మకు హారతులు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 12 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శతాబ్దాల క్రితం నిర్వహించిన 'గంగా హారతుల్ని' శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టి మూడేళ్ళ క్రితం పునరుద్ధరింపజేశారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,వారి సహచరులు,ఆలయ ఇఓ కె.యస్.రామారావు సారధ్యంలో గంగా హారతులను తప్పక నిర్వహించాలని ధృఢ సంకల్పంతో చేపట్టారు. అయితే ఓ వైపు తుఫాను ప్రకటనలు మరో వైపు మూడు రోజుల పాటు కుండపోత వర్షం కురిసినా ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని ఉత్సవం ఆయనే జరిపించుకుంటారని ధృఢ సంకల్పంతో గంగా హారతులను ఏర్పాటు చేసారు. సత్ సంకల్పంతో చేపట్టిన కార్యక్రమం మంగళవారం రాత్రి విజయవంతం అయ్యింది.శాసనసభ్యుని నిర్ణయం జనం మదిలో ప్రత్యేక స్థానం సాధించారు. మంగళవారం రాత్రి ఇక్కడి జీవనది స్వర్ణముః నదిలో గంగమ్మకు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. కాశి, విజయవాడ, కృష్ణానదిలో నిర్వహించే పవిత్ర హారతుల్ని ఇక్కడ ప్రారంభింపజేశారు. పూర్వం రాయలసీమను రతనాల సీమగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు తన విజయయాత్రలో భాగంగా శ్రీకాళహస్తికి వచ్చినపుడు కార్తీక మాసం. ఆ రోజుల్లో స్వర్ణముః నదిలో హారతులు నిర్వహించే వారని ఆ హారతుల్లో శ్రీకృష్ణదేవరాయాలు కుటుంబసమేతంగా పాల్గొన్నారని స్థానికులు చెబుతారు.అయితే తరువాత కాలంలో ఈ ఉత్సవం దేవస్థానం నిర్వహించేది లేదు.2019లో జరిగిన ఎన్నికల్లో వైకాపా నుంచి పోటీ చేసి గెలుపొందిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆలయంలో పురాతన కాలంలో నిర్వహించే పూజలు,సేవలకు సంబంధించి ఆరా తీశారు. క్షేత్ర పరిరక్షణ సమితిలోని వృద్ధులైన బ్రాహ్మణుల్ని విచారించారు.వారి సూచనలతో కార్తీక మాసం చివరి రోజు 'స్వర్ణమ్మ హారతులు' ఇవ్వటానికి నిర్ణయించారు.

ధర్మకర్తల మండలి సారధ్యంలో . . శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డు నుంచి స్వర్ణముః నది ప్రవహిస్తుంది.ఏడు కొండల్లో పుట్టి సముద్రంలో కలిసే జీవనది స్వర్ణముః శ్రీకాళహస్తి పట్టణాన్ని రెండుగా విభజిస్తుంది.ఈ నది ఒకప్పుడు బంగారు చాయ కల్గి ఉండేది. నేడు ఇసుకాసురులతో బక్క చిక్కింది. రాళ్ళు రప్పలతో నిండింది. ఇటు అటు ఆక్రమణలతో కుచించుకుపోయింది. మున్సిపల్ మురికి నీటితో నిండి' మురికి ముఃగా మారింది'ఈ దుస్థితిని గమనించి గత ప్రభుత్వాలు ఎన్నికల ముందు 'అమృతపథకంలో' రూ.26కోట్లు కేటాయించి టెండర్లు పిలిచి మురికి నీటిని తరలించుటకు ప్రణాళికలు రూపొందించారు. కానీ ప్రభుత్వం మారటంతో పనులు ఆగిపోయాయి.ఎన్నికల హామీల్లో స్థానిక శాసనసభ్యుడు స్వర్ణముః ప్రక్షాళణ చేస్తామంటూ ప్రకటించారు. వారం రోజుల నుంచి ప్రతి రోజూ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు దగ్గరుండి స్నాన ఘట్టాలు నదీ ఒడ్డును ఆకట్టుకునే రీతిలో లైటింగ్ వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా తాత్కాలిక షెడ్డులను నిర్మింపజేసారు. శ్రీకాళహస్తి ఏరియాలోని స్వర్ణముఃని చక్కగా శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదల్ని తొలగించారు. నదికి పూర్వ వైభవం కాకున్నా చక్కటి రూపం కల్పించారు. చూపరుల్ని ఇట్టే ఆకట్టుకునే విధంగా తీర్చి దిద్దటానికి అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతగా వ్యవహారించారు. శ్రీకాళహస్తి దేవస్థానం తరఫున కార్తీక మాసం అమావాస్య పవిత్ర దినమైన మంగళవారం 'స్వర్ణముః హారతులు' ఏర్పాటు చేశారు. గంగమ్మఅమ్మవారు, మరో వైపు సోమాస్కందమూర్తి అయిన శివయ్యలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేసి జలవినాయక ఆలయం వద్ద ఏర్పాటు చేశారు.నభూతో అన్నట్లు హారతుల్ని నిర్వహించారు.శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టి పునఃప్రారంభించిన ఉత్సవాలను మరింత పట్టుదలగా శ్రీనివాసులు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు.స్వర్ణముః అందాల్ని హరతుల్ని తిలకించటానికి స్థానికులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు, ప్రజలు తండోపతండాలుగా కదలి వచ్చారు.స్వర్ణముః తీరం భక్త జనులతో కిట కిట లాడింది.

స్వర్ణముః కరకట్ట వద్ద భక్తులు వీక్షించేలా బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో శివనామస్మరణతో దద్దరిల్లింది. హారతులతో పునీత మైంది.ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఓ కె.యస్.రామారావు, ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డిలు ఏర్పాట్లు పర్యవేక్షించగా అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



# టిడ్కో గృహాలు త్వరగా పూర్తి చేయండి

## - రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** టిడ్కో గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ క్యాంపు కార్యాలయంలో అమలాపురం మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న గృహ సముదాయాల నిర్మాణాలపై మున్సిపల్ కమీషనర్, ఇంజనీరింగ్ అధికారులతో సోమవారం మంత్రి సురేష్ సమీక్షించారు. పేదలందరికీ ఇళ్ళు విషయంలో రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్మాణాలు పూర్తి చేసు ్తందని అధికారులు ఆలసత్వం వీడాలని ఆయన అన్నారు. టిడ్కో గృహల నిర్మాణాలను త్వరగా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. అన్ని మౌళిక వసతులతో పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు తీరు గురించి మంత్రి సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి విశ్వరూప్, కమీషనర్ నాయుడు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## ఎపిలో నిరుద్యోగిత రేటు 24 శాతానికి పెరగటం దురదృష్టకరం: లోకేష్ ట్వీట్

**అమరావతి, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోని అన్ని రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా నిరుద్యోగిత రేటు నమోదైందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఆయన ట్వీట్‌లో పోస్ట్‌చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగిత రేటు 24 శాతానికి పెరగటం దురదృష్టకరమని, ఉద్యోగ-ఉపాధి అవకాశాలతో వర్ధిల్లిన రాష్ట్రాన్ని జగన్ నాశనం చేశారన్నారు. ఫలితంగా యువత నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. అన్ని అర్హతలు ఉన్న ఎపి యువత భవిత మెరుగుపడాలి ..అంటూ లోకేష్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

**అంగన్‌వాడీలను మోసం చేసిన సిఎం:** అందరినీ మోసం చేసినట్టే, అంగన్‌వాడీ వర్కర్లను జగన్‌మోసం చేశారన్నారు. పనికితగ్గ వేతనం మాట తప్పారని, పక్క రాష్ట్రాల కంటే ఎక్కువ జీతం హామీపైనా మడమ తిప్పారన్నారు. విపరీతమైన పనిఒత్తిడి పెంచేశారన్నారు. గత్యంతరం లేని స్థితిలో వేతనాల పెంపు , గ్రాట్యూటీ డిమాండ్ల సాధనకు నిరసన బాట పట్టిన అంగన్‌వాడీల ఉద్యమానికి టిడిపి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని లోకేష్ పేర్కొన్నారు.

# రైతులు ఆందోళన పడొద్దు: ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుంది

## - క్యాంప్ కార్యాలయంలో సిఎం జగన్మోహనరెడ్డి



సిఎం జగన్మోహనరెడ్డితో సిఎం క్యాంప్ కార్యాలయంలో తుపానుతో దెబ్బతిన్న పంటలు, రంగుమారిన వరి ధాన్యం కొనుగోలుపై జరిగిన సమీక్షలో పాల్గొన్న నేతలు

**జగ్గయ్యపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలకు సంబంధించిన రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా బాధిత రైతులను ఆదుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హామీ ఇచ్చారని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను వెల్లడించారు. సిఎం జగన్మోహనరెడ్డితో సిఎం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం తుపానుతో దెబ్బతిన్న పంటలు, రంగుమారిన వరి ధాన్యం కొనుగోలుపై జరిగిన సమీక్షలో తనతోపాటు మంత్రి జోగి రమేష్, ఎంఎల్‌ఏలు కొడాలి నాని, పేర్ని నాని, సింహాద్రి రమేష్, వి వంశీ తదితర అధికారులు వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ సి హరికిరణ్, పౌరసరఫరాల శాఖ ఎండి వీరపాండ్యన్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనుణ్‌కుమార్, సిఎంఓ అధికారులు పాల్గొని చర్చించినట్లు ఉదయభాను తెలిపారు. రంగుమారిన, తడిసిన ప్రతి గింజను కొనుగోలుచేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని, ఇదే విషయాన్ని రైతు సోదరులందరికీ తెలియజేసి వారిలో భరోసా నింపాలని సిఎం ఆదేశించినట్లు చెప్పారు. కొన్ని నిబంధనలను సడలించైనా రైతులకు న్యాయం చెయ్యాలని, ధాన్యాన్ని కొనుగోలుచేసి మిల్లులకు పంపే బాధ్యతను పౌరసరఫరాల శాఖ అధికారులు తీసుకుంటారని, ఆర్బీకేల వారిగా ఈ కొనుగోళ్ళు జరుగుతాయని సిఎం చెప్పారన్నారు. అంతే కాకుండా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేందుకు ఇప్పటికే అన్ని రకాల చర్యలను ప్రభుత్వం తీసుకుంటోందని, పంటనష్టపోయిన వారికి వైఎస్ఆర్ ఉచిత బీమాకింద పరిహారం అందించేందుకు అనుసరించాల్సిన ప్రక్రియను సమర ్ధవంతంగా చేపట్టి నష్టపోయిన ప్రతిరైతును ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు సిఎం ఆదేశించినట్లు వివరించారు.

కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తి

కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి తాను చేసిన కృషి ఫలించిందని, టెండర్ల ప్రక్రియ పూర్తికాగా త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వవిప్ ఉదయభాను మంగళవారం తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని ముక్త్యాల వద్ద కృష్ణానదిపై పల్నాడు జిల్లా మాదిపాడు వరకు రెండు జిల్లాలను కలుపుతూ దాదాపు రూ.60 కోట్ల నిధులతో నిర్మించే బ్రిడ్జి వలన రెండు జిల్లాల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, ఎంతో కాలంగా కలలు కంటున్న ఈప్రాంత వాసుల కలలు సాకారం అవుతున్నాయని ఆయన సంతోషం వ్యక్తంచేశారు. ఈబ్రిడ్జి నిర్మాణం వలన 80 కిలోమీటర్ల దూరం పల్నాడు, గుంటూరు జిల్లాలకు చేరేవారికి తగ్గుతుందన్నారు. హైదరాబాద్ నుండి చిత్తూరు వంటి రాయలసీమ జిల్లాలకు కూడా దూరం తగ్గుతుందన్నారు.

ముస్లింలను రెచ్చగొడుతున్న మాజీ ఎంఎల్‌ఏ రాజగోపాల్

జగ్గయ్యపేట టిడిపి మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ ముస్లింలను రెచ్చగొడుతూ కాలం వెల్లదీస్తున్నారని, పట్టణంలో షాదీఖానా నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు ఆరోపించారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ స్థలంలో రూ.2 కోట్లతో 76 సెంట్ల స్థలంలో షాదీఖానా నిర్మిస్తానని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్న మాట వాస్తవమేనని, కొన్ని దుష్టశక్తులు కరపత్రాలు పంచి అడ్డుపడటంతో మున్సిపల్ స్థలంలో కౌన్సిల్ ఆమోదంతో శాంతినగర్‌లో రూ.70 లక్షలతో 29 సెంట్ల స్థలంలో షాదీఖానా నిర్మించటం జరుగుతుందని వారు వివరించారు. మంచిపని జరుగుతుంటే చూసి ఓర్వలేక కువిమర్శలకు దిగుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. సమావేశంలో జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి షేక్ జుబేర్, షాదీఖానా ప్రెసిడెంట్ ఎకై స్ట్ బాషా, జామియ మజీద్ ప్రెసిడెంట్ షేక్ జలీల్, మైనార్టీ నాయకులు షేక్ సయ్యద్ అలీ, రహమతుల్లా, అల్లాభక్షు, షేక్ సైదా, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# భోళాశంకరునికి అష్టోత్తర కలశాభిషేకం

# లక్షబిల్వార్చన, కుంకుమార్చనలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో 12 సంవత్సరాల తరువాతనిర్వహించిన స్వామి వారికి కోటి బిల్వార్చన,అమ్మవారికి కుంకుమార్చనలు సోమవారంతో ముగిసాయి.ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆలయ సంప్రదాయం మేరకు అష్టోత్తర శత శంఖాభిషేకం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

పది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన' లక్ష బిల్వార్చన, కుంకుమార్చనలు' మంగళవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయంలో భారీ ఎత్తున పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు డాక్టర్ స్వామినాధన్ గురకుల్ సారధ్యంలో హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితుల వేద మంత్రాలతో ఆలయం దద్దరిల్లింది.ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు ఈ పూజలు నిర్వహించబడుతుందన్నారు. . భోళాశంకరునికి బిల్వాలంటే ఎంతో ఇష్టమని కాబట్టి దీర్ఘకాలం తరువాత సుమారు 120 మంది వేదపండితులతో 28రోజుల పాటు బిల్వార్చనలు, కుంకుమార్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు దేవాదాయశాఖ రూ.50లక్షలు బడ్జెట్ కేటాయించింది. స్థానికంగా వేదపండితులు లేనందువల్ల బయటి ప్రాంతాల్లోని వేదపాఠశాలల్లో వేదం నేర్చుకుంటున్న వారిని రప్పించారు. కాగా నెల రోజుల పాటు పూజలతీ పునీతమైన బిల్వాలు, కుంకుమ పది రోజుల పాటు ప్రతి ఏడాది నిర్వహించే లక్ష బిల్వార్చనలు, కుంకుమార్చనల కుంకుమ నిమజ్జనం జరిపారు. బిల్వాలు, కుంకుమలతో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు అభిషేకించేందుకు ఈ పూజలు రూపకల్పన చేసినట్లు ఆలయార్చకులు తెలిపారు.అలాగే అమ్మవారికి కుంకుమంటే ఎంతో ఇష్టమని కాబట్టి అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు నిర్వహించిన్నట్లు తెలిపారు. కాకినాడకు చెందిన కుంకుమ దాతలు జోగి పోలయ్య కుటుంబసభ్యులు కుంకుమార్చనకు వారు 400 కిలోల మేలైన నాణ్యమైన కుంకుమను బహూకరించారు.

**శాస్త్రోక్తంగా శతశంఖాభిషేకం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే లక్ష బిల్వార్చన, కుంకుమార్చనల్లో భాగంగా మంగళవారం ముగింపు సందర్భంగా స్వామి గర్భగుడి ఎదురుగా స్వామి అమ్మవార్ల క లశాలను ఏర్పాటు చేశారు. అష్టోత్తర శత కలశాభిషేకంకు 108 కలశాలను ఏర్పాటు చేశారు. పూజలు నిర్వహించారు.పూర్ణాహుతి గావించారు. అనంతరం ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ప్రధాన కలశాలను ప్రదక్షిణ జరిపారు. ఆ జలాలతో అభిషేకించారు.స్వామి అమ్మవార్ల గర్భగుడుల వద్ద కుంభం (తిరుప్పావడ) నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు ధూప దీప నైవేద్యం హారతులు, మంత్రపుష్పం నిర్వహించారు.

పది రోజుల పాటు నిర్వహించిన లక్ష బిల్వార్చన, కుంకుమార్చనల లో వాడిన పత్రి కుంకుమలను భక్తి శ్రద్ధలతో సన్నిధి వీది గుండా ఊరేగింపుగా తీసుకెళ్ళి పవిత్ర జీవనది స్వర్ణముః నదిలో నిమజ్జనం జరిపారు.

సాయంత్రం ప్రదోష కాలంలో ప్రకారం లోపల ఉత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఈఓ కె.యస్ రామారావు దంపతులు వారి కుటుంబసభ్యులు పాల్గొని సంకల్పం చేశారు. ఏర్పాట్లను ఆలయ డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య,, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదదర్శనం నాయుడు, హరియాదవ్, అనువంశిక ప్రధానార్చకులు డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్,అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, అచ్చితా గురుకకుల్, సురేష్ గురుకుల్, నిరంజన్ గురుకుల్ వేదపండితులు భక్తులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతలో వైఎస్సార్సీ ప్రభుత్వం విఫలం


## - టిడిపి మహిళా నేతల మండిపాటు

**అమరావతి, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో మహిళలకు భద్రత కల్పించటంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీమహిళా నేతలు విమర్శించారు. ఇటీవల వచ్చిన ఎన్సీ ఆర్బీ 2022కు సంబంధించిన వివరాలపై మంగళవారం మీడియాసమావేశంలో మాట్లాడారు. ఎపిలో మహిళలు ,పిల్లలపై నేరాలు పెరిగాయని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తాజాడేటాను సూచిస్తుందని తెలుగు మహిళలు పేర్కొన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ అసమర్ధత కారణంగా రాష్ట్రంలో ఎంతోమందిమహిళలు ప్రాణాలు కోల్పోయారని మండిపడ్డారు. మహిళా కమిషనర్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేనిరాజకుమారి, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మ, తెలుగు మహిళ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేఘాల దేవి, తెలుగు మహిళా నరసాపురం పార్లమెంట్‌అధ్యక్షురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి, తెలుగు మహిళా అనకాపల్లిఅధ్యక్షురాలూడారి మంజు, తెలుగు మహిల కాకినాడ పార్లమెంట్‌అధ్యక్షురాలు సుంకర పావని, తెలుగు మహిళ అమలాపురం పార్లమెంట్‌అధ్యక్షురాలు పచ్చెట్టివిజయలక్ష్మి, తెలుగు మహిళ విజయనగరం పార్లమెంట్ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, తెలుగు మహిళ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, తెలుగు మహిళ కడప పార్లమెంట్ అధ్యక్షురాలు సుధ, తెలుగు మహిళ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి మీడియా సమావేశాల్లో మాట్లాడారు. రాష్ట్రంలో మహిళల భద్రతపై తమ ఆందోళన వ్యక్తంచేశారు.రాష్ట్రంలో జగన్‌రెడ్డి అధికారంలోకివచ్చిన తర్వాతమహిళలపై దాడులు పెరిగిపోయాయని అన్నారు. ఎన్‌సిఆర్‌బి డేటా ప్రకారం లైంగికదాడి వ్యభిచారంకోసం మహిళల అక్రమ రవాణా అత్యధికంగాజరుగుతున్న రాష్ట్రాల జాబితాలో ఎపి మూడోస్థానంలో ఉందనిపేర్కొన్నారు. 2022లో మహిళలపై నేరాలకేసుల సంఖ్యలో 25,503కేసులను నమోదుతో దేశంలో ఆరవ స్థానంలో ఉందనిపేర్కొనాననరు. అంతేకాకుండా 2022లో 3,308 మంది పిల్లలపై నేరాలకేసులు నమోదయ్యాయని,

2021తో పోలిస్తే 24శాతంఎక్కువ పెరిగాయని నివేదికలు చెబుతున్నాయన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి ఎపి ఐదో స్థానానికి తీసుకొచ్చిన ఘనత వైకాపా ప్రభుత్వానిదే అని మండిపడ్డారు. టిడిపి అధికారంలో ఉన్నపుడు మహిళలభద్రతకు పెట్టపీట వేసిందని నన్నపనేని రాజకుమారి గుర్తుచేశారు. మహిళల భద్రతకు భరోసా ఇవ్వటంలో వైకాపా ప్రభుత్వంవిఫలమైందన్నారు. సైకో సిఎంగా ఉంటే రాష్ట్రంలో శాంతిభద్రతలుఎలా ఉంటాయని అనటానికి జగన్‌రెడ్డిప్రభుత్వం మచ్చుతునక అన్నారు. జగన్‌పాలనలో మహిళలకు కనీస భద్రత కరువైందన్నారు. రాష్ట్రంలోని ప్రతిమహిళ తమ ఓటు హక్కుద్వారా వచ్చే ఎన్నికల్లోజగన్‌రెడ్డిని తరిమి కొట్టాలని రాజకుమారి పిలుపునిచ్చారు.

# అసైన్డ్ భూములపై సర్వహక్కులు కల్పించాలి

## తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** 1977 పిఓటి చట్టాన్ని రద్దుచేసి అసైన్డ్ యజమానులకు భూములపై సర్వహక్కులు కల్పించాలని తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం సోమాజీ గూడ ప్రెస్‌క్లబ్‌లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల శివయ్య ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించగా దీనికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అసైన్డ్‌భూముల ఓనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శివయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ప్రభుత్వం దాదాపు 16లక్షల కుటుంబాలకు 24లక్షల అసైన్డ్ భూములను ఇవ్వడం జరిగిందన్నారు. ఈభూములపై యజమానులకు హక్కులు కల్పించాలని గత ప్రభుత్వానికి ఎన్నోసార్లు ఉద్యమాలు, వినతిపత్రాలు ద్వారా విన్నవించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గత ప్రభుత్వం లాండ్ పుల్లింగ్ పేరుతో అసైన్డ్ భూములను తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతోమంది పేదలకు భూదానోద్యమం ద్వారా భూములకు కేటాయించి ఆదుకుం దన్నారు. కావున ప్రస్తుత ప్రభుత్వం ఈవిషయాన్ని దృష్టిలో పెటున్టకుని ల్యాండ్‌పుల్లింగ్ పేరుతో లాక్కున్న భూములను తిరిగి ఇప్పించడంతో పాటు హక్కులు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అడ్వైజర్ సుదర్శన్ బాబు, వైస్ ప్రెసిడెంట్ రుద్రం శేఖర్, జనరల్ సెక్రటరీ బింగిరాములు, సర్దార్ శ్యాంపటేల్, మల్లారెడ్డి, నాగేశ్వర్‌రావు, మురళీధర్ దేశ్‌పాండే, స్కైలేష్‌బాబు, బి.క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లక్షమంది సంక్షేమం కోసం ఒకరిని తప్పిస్తే తప్పులేదు

## - తిరుమలలో మంత్రి అమర్‌నాథ్



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగన్నరేళ్ళలో ప్రజలకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని, అదే రీతిలో మరింతమందికి మంచిజరిగేలా వైసిపి చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా చూడాలనేది సిఎం ఆకాంక్ష అని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి అమరనాథ్ తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు కార్యక్రమంలో పనితీరు బాగోలేని నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పనితీరు సరిచేసుకోవాలని సిఎం జగన్ సూచించారన్నారు. అయినా వారిలో మార్పురాకపోవడంతోనే మార్చడం జరిగిందని సమర్ధించారు. రాష్ట్రానికి ఇదివరకు ఎన్నడూ చేపట్టని రీతిలో సంక్షేమపథకాలు అమలు చేయడం, అనేక కార్యక్రమాలు తీసుకురావడం ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంతో రాష్ట్రంలో క్రీడలను ప్రోత్స హించేలా ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందన్నారు. త్వరలోనే రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు రానున్నాయని ,ఆ దిశగా ప్రణాళికలు రూపొందించి అమలుచేస్తున్నామన్నారు. 2024 జనవరి నుండి ఫెన్షన్ 3వేలు రూపాయలు అందించనున్నామన్నారు. ఇదీ సామాన్యప్రజలకు సంతోషం కలిగిస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం మరింతమందిని మార్చకతప్పని పరిస్థితి అని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ ఇన్‌ఛార్జిల మార్పు కొందరిలో అసంతృప్తి ఉందని, ఇదీ టీ కప్పులో తుఫాన్ లాంటిదని ,సమయం రాగానే సర్దుకుంటుందన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిగా మళ్ళీ జగన్‌ను చేయాలనే కృషి చేస్తామన్నారు. 15వతేదీ జరగనున్న రాష్ట్రమంత్రి వర్గసమావేశంలో ప్రజల సంక్షేమానికి సంబంధించి మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటామన్నారు. మంగళవారం ఉదయం అతిధిగృహం నుండి ఆలయం వద్దకు చేరుకున్న మంత్రి అమరనాథ్ కుటుంబసభ్యులకు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కుటుంబసమేతంగా ఆలయంలోనికిచేరుకున్న ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14